ప్రతి అక్షరం ప్రజల కోసం
www.prajapaksham.in
ప్రజాపక్షం
PRAJAPAKSHAM ★★
8th ANNIVERSARY 22nd October, 2026
సంపుటి 09, సంచిక: 317 | శనివారం | 17-10-2026 | కరీంనగర్
Published from: Karimnagar, Hyderabad, Khammam, Mahabubnagar
పేజీలు: 12+8 | వెల రూ. 5.00

బిజెపితో పొత్తుపై పునరాలోచించాలి

ఎముకలు విరగ్గొట్టగలరు.. సత్యాగ్రహాన్ని కాదు

భర్తను హతమార్చి పాముకాటుగా చిత్రీకరించిన భార్య, ప్రియుడికి మరణశిక్ష!

07

'లెహ్ దో తిరంగా'

నిరసనలు ఉద్రిక్తం

- జాతీయ జెండాలు చేబూని ఆకస్మిక ఆందోళనలు
- జైహింద్ నినాదాలతో మార్మోగిన ఢిల్లీ వీధులు
- పోలీసు వలయాన్ని ఛేదించుకొని కన్నాట్ ప్లేస్‌కు జాతీయ జెండాలతో ప్రదర్శనగా వెళ్లిన ఎఐఎస్ఎఫ్, ఎఐవైఎఫ్, ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ కార్యకర్తలు, వామపక్ష ఎంపిలు
- కన్నాట్ ప్లేస్‌కు వెళ్తుండగా అభిజీత్ దీప్కే అరెస్ట్
- మండీ హౌస్ వద్ద నేహా బోరా దిగ్బంధనం
- పోలీసులు, నిరసనకారులకు మధ్య వాగ్వాదం, తోపులాట

న్యూఢిల్లీ : కాక్రోచ్ జనతా పార్టీ (సిజెపి) 'లెహ్ దో తిరంగా' నిరసనలకు పిలుపునిచ్చిన వేళ శుక్రవారం దేశ రాజధాని ఢిల్లీలో మరోసారి ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. నిరసనల్లో పాల్గొనేందుకు వెళ్తున్న సిజెపి వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే, ఐసా అధినేత్రి నేహా బోరాలను ఢిల్లీ పోలీసులు ముందుజాగ్రత్తగా అదుపులోకి తీసుకున్నారు. ఝుండేవలన్‌లోని ఆయన నివాసం నుంచి కన్నాట్ ప్లేస్‌కు వెళ్తుండగా దీప్కేను, మండి హౌస్‌కు వద్ద నేహా బోరాను అదుపులోకి తీసుకున్నారు. వీరితో పాటు మరో 150 మంది నిసనకారును ఢిలీ పోలీససులు అదుపులోకి తీసుకున్నారు. పోలీసుల వాహనాన్ని ముందుకు వెళ్లనివ్వకుండా నిరసనకారులు చుట్టుముట్టారు. కాగా, పోలీసుల వలయాన్ని ఛేధించుకొని కన్నాట్ ప్లేస్‌లోని సెంట్రల్ పార్క్ ఇన్నర్ సర్కిల్‌కుఎఐఎస్ఎఫ్, ఎఐవైఎఫ్, ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ కార్యకర్తలు, వామపక్ష తరువాయి 8లో

డీలిమిటేషన్, మహిళా కోటా బిల్లులపై

పార్లమెంట్ ప్రత్యేక భేటీ!

ఈ నెల చివరిలో నిర్వహించనున్నట్లు సమాచారం

న్యూఢిల్లీ : 'సర్', సిఇసి జ్ఞానేశ్ కుమార్‌లకు వ్యతిరేకంగా ప్రతిపక్షాలు తీవ్రస్థాయిలో నిరసనలు తెలుపుతుండగా, డీలిమిటేషన్, మహిళా రిజర్వేషన్లకు సంబంధించిన బిల్లులను మరోసారి ప్రవేశపెట్టేందుకు కేంద్రం ఈ నెల చివరలో పార్లమెంట్ ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసే అవకాశం ఉంది. సభలో తమకు తగినంత సంఖ్యాబలం ఉందని ప్రభుత్వం ధీమాగా ఉందని, అందుకే ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసే అవకాశం ఉందని వర్గాలు తెలిపాయి. ఏప్రిల్ 17న జరిగిన బడ్జెట్ సమావేశాల్లో, లోక్‌సభ, రాష్ట్ర శాసనసభలలో మహిళా రిజర్వేషన్ల అమలు కోసం ఉద్దేశించిన డీలిమిటేషన్‌కు సంబంధించిన రాజ్యాంగ సవరణ బిల్లు లోక్‌సభ సభలో ఓడిపోవడంతో మోదీ ప్రభుత్వానికి ఎదురుదెబ్బ తగిలింది. అయితే తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల తర్వాత కాంగ్రెస్‌తో విడిపోయిన ద్రవిడ పార్టీ అయిన డిఎంకె మద్దతును కూడ గట్టడానికి కేంద్ర ప్రభుత్వం ఆ పార్టీతో చర్చలు జరుపుతున్నట్లు సమాచారం. డీలిమిటేషన్‌ను తీవ్రంగా వ్యతిరేకించిన పార్టీలలో ఒకటైన టిఎంకె, ఆ తర్వాత ఇండియా కూటమి నుంచి బయటకు వచ్చింది. తమ సంఖ్యాబలాన్ని పెంచుకోవడానికి ప్రభుత్వం కొన్ని చిన్న పార్టీలతో కూడా సంప్రదింపులు జరుపుతోందని వర్గాలు తెలిపాయి. ఈనెల 26, 27 తేదీలలో 'సంవిధాన్ సదన్' (పార్లమెంట్ భవనం)లో జరగనున్న 12వ బ్రిక్స్ పార్లమెంటరీ ఫోరమ్‌ను దృష్టిలో ఉంచుకుని ప్రత్యేక సమావేశపు తేదీలను నిర్ణయించనున్నట్లు తెలిసింది. వర్గాల సమాచారం ప్రకారం, సమావేశాన్ని ఏర్పాటు చేయడానికి ఒక వారం ముందుగా నోటీసు ఇవ్వనున్నారు. నీట్ పేపర్ లీక్‌పై ప్రతిపక్షాల నిరసన, విద్యార్థుల ఆందోళనపై అణచివేత నేపథ్యంలో వర్షాకాల సమావేశాల్లో బిల్లులను తిరిగి తీసుకురావాలన్న కేంద్రం ప్రయత్నాలు నీరుగారిపోయాయి. ఆగస్టు 13న ముగిసిన పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు అధికారికంగా ఇంకా వాయిదా పడకపోవడం గమనార్హం.

మూడింట రెండు వంతుల మెజారిటీ అవసరం

రాజ్యాంగ సవరణకు పార్లమెంట్‌లో ప్రత్యేక మెజారిటీ అవసరం. ఉభయ సభలలో హాజరై ఓటు వేసే సభ్యులలో మూడింట రెండు వంతుల మెజారిటీ ఉండాలి. ప్రస్తుత సభలో ఎన్‌డిఎకు మెజారిటీ ఉన్నప్పటికీ, సుమారు 360 సీట్లకు తరువాయి 8లో

డీలిమిటేషన్ ప్రతిపాదనలపై అఖిలపక్షం ఏర్పాటు చేయాలి

- రాజ్యాంగ సవరణ బిల్లు బలవంతంగా ఆమోదింపజేసే ప్రయత్నాలకు పాల్పడవద్దు : మల్లికార్జున ఖర్గే

న్యూఢిల్లీ : వర్షాకాల సమావేశాలను ప్రొరోగ్ వేయడంలో అపూర్వమైన జాప్యం జరుగుతోందని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే అన్నారు. నియోజకవర్గాల పునర్విభజనపై ఏవైనా కొత్త ప్రతిపాదనలను చర్చించడానికి అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయాలని శుక్రవారం ప్రధానమంత్రి నరేంద్ర మోదీని కోరారు. అలాగే, 'సుదూర ప్రభావం చూపే' రాజ్యాంగ సవరణ బిల్లును బలవంతంగా ఆమోదింపజేసే ఎలాంటి ప్రయత్నాలకూ పాల్పడవద్దని ఆయన హెచ్చరించారు. ఈ మేరకు ఖర్గే మోదీకి తరువాయి 8లో

కార్ల తయారీకి అనువుగా

రాష్ట్రాన్ని తీర్చిదిద్దుతాం

- హైదరాబాద్‌లో హ్యుందాయ్ ప్లాంట్ ఏర్పాటు చేయండి
- సంస్థ యాజమాన్యానికి తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి పిలుపు
- జహీరాబాద్‌లో రూ.8,528 కోట్లతో గ్లోబల్ పరిశోధన, అభివృద్ధి కేంద్రం త్వరలోనే శంకుస్థాపన
- పెండింగ్ అనుమతులు త్వరగా పూర్తి చేయాలని అధికారులకు ఆదేశం

ప్రజాపక్షం/హైదరాబాద్

తెలంగాణను కార్ల తయారీకి అనువైన ప్రధాన కేంద్రంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. హైదరాబాద్‌లో హ్యుందాయ్ కార్ల తయారీ ప్లాంట్‌ను ఏర్పాటు చేయాలని ఆ సంస్థ యాజమాన్యాన్ని కోరారు. రాష్ట్రంలో తయారీ రంగాన్ని ప్రోత్సహించేందుకు అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. జహీరాబాద్‌లో ఏర్పాటు తరువాయి 8లో

మూడు నెలల్లో రోహిత్ వేముల

తెలంగాణ బిల్లు ముసాయిదా

- సిద్ధం చేయాలని అధికారులకు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆదేశాలు
- షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ నేతృత్వంలో కమిటీ ఏర్పాటు
- న్యాయ, విద్యా, హోంశాఖలు, యుజిసి భాగస్వామ్యంతో కసరత్తు
- సచివాలయంలో డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క అధ్యక్షతన కేబినెట్ సబ్ కమిటీ సమావేశం

ప్రజాపక్షం/హైదరాబాద్

విశ్వవిద్యాలయాలు, ఉన్నత విద్యా సంస్థల్లో విద్యార్థుల హక్కులను పరిరక్షిస్తూ, కులం, సామాజిక నేపథ్యం ఆధారంగా వివక్షకు తావు లేకుండా సమగ్ర చట్టాన్ని రూపొందించాలని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రతిపాదిత 'రోహిత్ వేముల తెలంగాణ బిల్లు'కు సంబంధించిన ప్రాథమిక ముసాయిదాను మూడు నెలల్లోగా సిద్ధం చేసి సీనియర్ సివిల్ సర్వెంట్ల కమిటీ (సిఎస్‌సి) కి సమర్పించాలని స్పష్టం చేశారు. కమిటీ ఏర్పాటు నుంచి వివిధ భాగస్వామ్య పక్షాలతో సంప్రదింపుల వరకు ప్రతి దశను నిర్దేశిత కాలపరిమితిలో పూర్తి చేయాలని, ఎలాంటి జాప్యానికి తావివ్వరాదని సూచించారు. తెలంగాణ సచివాలయంలో శుక్రవారం ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అధ్యక్షతన రోహిత్ వేముల తెలంగాణ బిల్లుపై మంత్రివర్గ ఉపసంఘం సమావేశమైంది. ప్రతిపాదిత బిల్లు రూపకల్పనకు అనుసరించాల్సిన విధానం, కమిటీ కూర్పు, న్యాయపరమైన అంశాలు, వివిధ తరువాయి 8లో

రిటైర్డ్ ఉద్యోగుల

బకాయిలు చెల్లిస్తాం

- అవసరమైతే ఆర్‌టిసి భూముల విక్రయానికి చర్యలు తీసుకుంటాం
- సంస్థ కార్మికుల సంక్షేమం, ప్రయాణికుల సౌకర్యాలే ప్రధాన లక్ష్యం
- మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడి
- గుర్తింపు సంఘం ఎన్నికల్లో విజయం సాధించిన జెఎసి కూటమికి అభినందనలు

ప్రజాపక్షం/హైదరాబాద్

ఆర్‌టిసి కార్మికుల సంక్షేమం, ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాల కల్పన, సంస్థ అభివృద్ధి ప్రభుత్వ ప్రధాన లక్ష్యాలని రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. రిటైర్డ్ ఉద్యోగుల బకాయిల చెల్లింపునకు అవసరమైతే సంస్థకు చెందిన విలువైన భూములను విక్రయించైనా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఇటీవల ఆర్‌టిసి కార్మిక సంఘాల గుర్తింపు ఎన్నికల్లో విజయం సాధించిన ఎంప్లాయిస్ యూనియన్(ఇయు) రాష్ట్ర అధ్యక్షుడు ఎస్.బాబు, కార్యదర్శి ఈదురు వెంకన్న, టిఎంయు రాష్ట్ర కార్యదర్శి ఎస్.థామస్‌రెడ్డి, ఎన్‌ఎంయు రాష్ట్ర కార్యదర్శి ఎండి.మౌలానాతో పాటు పలువురు జెఎసి కూటమి ప్రతినిధులు శుక్రవారం మినిస్టర్ క్వార్టర్స్‌లో మంత్రి పొన్నం ప్రభాకర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా విజయం సాధించిన నాయకులను మంత్రి అభినందించి సత్కరించారు. కార్మికుల సమస్యలను తొందరపాటు నిర్ణయాలతో కాకుండా నిర్మాణాత్మకంగా పరిష్కరిస్తామని మంత్రి స్పష్టం చేశారు. ఆర్‌టిసి విలీన ప్రక్రియకు సంబంధించి అధికారులు, తరువాయి 8లో

సాగుపై ఎల్ నినో

సమ్మెట పోటు

- సహకరించని ప్రకృతి – గిట్టుబాటు కాని ధరలు – పట్టించుకోని పాలకులు
- సంక్షోభంలో వ్యవసాయరంగం
- అప్పుల ఊబిలోకి రైతన్న
- యాసంగిలో వరి వద్దంటున్న ప్రభుత్వం





ప్రజాపక్షం/ ఖమ్మం :

వ్యవసాయ రంగం రోజు రోజుకు సంక్షోభంలోకి కూరుకుపోతుంది. గిట్టుబాటు కానీ ధరలు, సహకరించని ప్రకృతి, పట్టించుకోని పాలకుల మధ్య కునారిల్లుతున్న సాగుపై ఎల్‌నినో పేరుతో సమ్మెట పోటు పడింది. ఈ ఏడాది తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయి. ప్రాజెక్టులు వట్టిపోతుండగా భూగర్భ జల నీటి మట్టం రోజు రోజుకు అడుగంటిపోతున్నాయి. జూన్, జులై మాసాల్లో బోరులో ఉన్న నీటిని చూసుకుని సాగు చేసిన రైతులు బోర్ల లోని నీరు అడుగంటిపోవడంతో పైరుల్లో పశువులను మేపుతున్నారు. రాష్ట్ర సగటు వర్షపాతం 20 నుంచి 25 శాతానికి తగ్గగా కొన్ని జిల్లాల్లో ఈ పరిస్థితి మరింత దయనీయంగా ఉంది. జీవనదుల్లాంటి అనేక నదులు ఎడారులను తలపిస్తున్నాయి. కేవలం 25 నుంచి 30 శాతం కొన్ని జిల్లాల్లో 40 శాతం మాత్రమే వరి సాగు చేశారు. ఇప్పుడు అది కూడా చేతికొచ్చే పరిస్థితి లేదు. బోర్లలో నీరు ఇంకిపోయి ఒక ఇబ్బంది అయితే ఉన్న నీరు తోడుకునేందుకు విద్యుత్ సరఫరా లేక మరో పక్క ఇబ్బందులు పడుతున్నారు. ఇక ఎల్ నినో కారణంగా వాతావరణంలో వచ్చిన మార్పులు పంటలపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. అప్పుడప్పుడు కురిసిన వర్షాలతో తొలి దశలో పత్తి దిగుబడిపై రైతులు ఆశలు పెంచుకున్నారు. కానీ అధిక ఉష్ణోగ్రతలు, అననుకూల వాతావరణం నడుమ చూస్తుండగానే పత్తిచేలు ఎర్రబారి ఆకులు రాల్చేశాయి. గతేడాదితో పోల్చినప్పుడు ఈ ఏడాది సగం దిగుబడులు కూడా రాలేదని రైతులు తరువాయి 8లో

సింగరేణి కుంభకోణంపై

సిట్టింగ్ జడ్జితో విచారణ

బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ డిమాండ్

ప్రజాపక్షం/హైదరాబాద్

సింగరేణి కుంభకోణం , ప్రతిపాదిత విదేశీ బొగ్గు కొనుగోళ్ల అంశంపైన సిట్టింగ్ జడ్జి విచారణ చేపట్టాలని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటి.రామారావు అన్నారు. సిఎం బామ్మర్ది సింగరేణిలో కొల్లగొట్టిన 10వేల కోట్ల కుంభకోణం అంశంపైన కూడా విచారణ చేపట్టాలని సూచించారు. సింగరేణిలో జరిగిన సోలార్ పవర్ కుంభకోణాన్ని భయటపెడుతామన్నారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో శుక్రవారం బిఆర్ఎస్ నర్సంపేట నియోజర్గ సమావేశంలో కెటిఆర్ మాట్లాడుతూ సింగరేణి నిండా కుంభకోణాలు ఉన్నాయని, కాంగ్రెస్ చేసిన తరువాయి 8లో

పశ్చిమ బెంగాల్‌లో దుర్గా పూజ–రాజకీయాలు

పశ్చిమబెంగాల్ రాష్ట్రంలో దసరా సందర్భంగా దుర్గా పూజ అతిపెద్ద పండుగ. ఒకనాడు జమీందార్లు, పెద్దపెద్ద వ్యాపారుల ప్రాసాదాల్లో జరిగే ఉత్సవాలు కాలక్రమంలో రాజకీయాలకనుగుణంగా అధికారంలో ఉన్న పార్టీ అధిపత్యంలోకి వెళ్లిపోయాయి. మూడు దశాబ్దాల వామపక్ష సంఘటన పరిపాలన కాలంలో కూడా పాలక పార్టీ నేతలు ప్రత్యక్షంగా ఉత్సవాల నిర్వహణలో పాల్గొనకపోయినా, ఆ ప్రజా ఉత్సవంలో వారి అనుయాయులు నిర్వాహకులుగా దాన్ని విజయవంతం చేసేవారు. తృణమూల్ కాంగ్రెస్ 15 సంవత్సరాల పరిపాలనలో ఉత్సవాలను తన ఆధీనంలోకి తీసుకుంది. ఈ సంవత్సరం మే నెలలో రాష్ట్రంలో ప్రభుత్వం మారింది. నగరంలోని కొన్ని అతిపెద్ద సాముదాయక పూజ మండపాల పోషకులు మారిపోయారు. ప్రజలతో దగ్గరి సంబంధానికి ఇంతకుమించిన అవకాశం రాదు కదా! 2026 అసెంబ్లీ ఎన్నికల్లో తృణమూల్ కాంగ్రెస్ ఓటమి దరిమిలా పార్టీ చీలిపోయినందున రాష్ట్రమంతటా పూజా మంటపాల్లో గత తృణమూల్ అర్గనైజర్లను తొలగించి పాలక బిజెపి వారు వాటిని స్వాధీనం చేసుకున్నారు. బెంగాల్‌లో ఈ అతిపెద్ద హిందూ పండుగ నిర్వహణను తమ చేతిలోకి తీసుకోవటం తమ హక్కుగా బిజెపి భావించింది. ఏమాత్రం ప్రతిఘటన ఎదురుకాలేదు. మమతా బెనర్జీ తృణమూల్ కాంగ్రెస్ పెద్ద నాయకులు చాలా మంది రాష్ట్రం వదిలివెళ్లారు. ఇప్పుడు ఎటు చూసినా బిజెపియే.

భిన్న మతాలకు, సంస్కృతులు, ఆచార వ్యవహారాలకు నిలయమైన, భిన్నత్వంలో ఏకత్వంతో భాసిల్లుతున్న భారతదేశంలో ఒక్కొక్క ప్రాంతంలో ఒక్కో పండుగ పెద్ద ఎత్తున పాటిస్తుంటారు. ఉదాహరణకు మన తెలంగాణకు బతుకమ్మ ప్రత్యేకం. మరికొన్ని రాష్ట్రాలు కొన్నింటిలో దసరా, మరికొన్నింటిలో దీపావళి, హిందీ రాష్ట్రాల్లో ఈ పండుగలతోపాటు ఛాత్–ఇలా ఎవరి వేడుక వారిది. ముస్లింలు, క్రైస్తవులు, పార్శీలు, కొన్ని ఆదివాసీ జాతులు వారి పండుగలను వేడుకగా జరుపుకుంటారు. ఇక హిందువుల పెద్ద ఉత్సవాల్లో వినాయకచవితి దానికదే సాటి. తర్వాత అంతటి ప్రాముఖ్యతగలది దుర్గా పూజ– వీటన్నింటి సమాహారమే భారతీయ సంస్కృతీ విశిష్టత.

ప్రస్తుత దసరా ఉత్సవాలకు తలమానికమైన దుర్గాపూజను పశ్చిమ బెంగాల్‌లో ఊరురా వాడవాడలా పెద్ద పండుగగా విరివిగా జరుపుకుంటారు. ఒకనాడు, బ్రిటిష్‌వారి ఈస్ట్ ఇండియా కంపెనీ సేవలో తరించి లబ్ధి పొందిన జమిందార్లు, బడా వ్యాపారుల పూర్వీకుల లోగిళ్లలో పెద్ద ఎత్తున జరిపేవారు. తెల్లదొరల నుంచి లబ్ధి పొందడానికి ఈ ఉత్సవాన్ని ఉపయోగించుకునేవారు. కలకత్తా ఉత్తర, మధ్య ప్రాంతాల్లో నివసించే ధనికులు, ప్రముఖులు దుర్గా పూజను కడువేడుకగా జరపడంలో పోటీపడేవారట. పదవుల్లో ఉన్న ఇంగ్లీషు వారిని ఆహ్వానించడంలో కూడా పోటీ ఉండేదట. రాబర్ట్ క్లైవ్, వార్రెన్ హేస్టింగ్స్‌ను తమ సోమబజాబ్ ప్రాసాదానికి రప్పించిన ఘనత జమీందారు నాబకృష్ణదేవ్‌కు దక్కింది. ప్లాస్లీ యుద్ధంలో విజయం పొందటంలో బ్రిటిష్‌వారికి వెన్నుదన్నుగా నిలబడి ఆయన పేరు ప్రఖ్యాతి పొందారు. (నవాబు ఆఫ్ బెంగాల్ సిరాజ్–ఉద్–దౌలా, ఆయన ఫ్రెంచి మిత్రులతో ప్లాసీ వద్ద రాబర్ట్ క్లైవ్ నాయకత్వంలో జరిగిన యుద్ధంలో బ్రిటీష్ ఈస్ట్ ఇండియా కంపెనీ 1757 జూన్ 23న విజయం సాధించింది. తదుపరి 100 సంవత్సరాల్లో తెల్లదొరలు భారత ఉపఖండంలోని మిగతా ప్రాంతాలకు, బర్మాకు విస్తరించారు). నాబకృష్ణదేవ్ కుటుంబం పాలకులకు అణిగిమణిగే ఉండే సాంప్రదాయం–మరో వందేళ్లు తదుపరి కూడా కొనసాగింది. 1857లో తొలి స్వాతంత్ర్య పోరాటంలో భారత సైనికులను అణిచివేసి ఇంగ్లీషువారు విజయం సాధించిన ఉత్సవం కూడా ఆ ప్రాసాదంలో జరిపారు.

కాలం గడిచింది. స్వాతంత్ర్య పోరాటం ఉధృతం కావటంతో రాజకీయ నాయకులు ఈ ఉత్సవాల్లో ప్రవేశించారు. సుభాష్ చంద్రబోస్–నేతాజీ కాక పూర్వం సిమ్లా బాయం శానిటీస్ కమ్యూనిటీ దుర్గా పూజలో పాల్గొన్నారు. కాంగ్రెస్ నుంచి బయటకు వచ్చిన బోస్ ఫార్వర్డ్ బ్లాక్ ఏర్పాటు చేశారు. కాళీఘాట్ ఫైర్ స్టేషన్ సమీపంలో ఆ పార్టీ ఆధ్వర్యంలో ఇప్పటికీ పెద్ద ఎత్తున కమ్యూనిటీ పూజ జరుగుతుంది. 1972–77 మధ్య కాంగ్రెస్ ప్రభుత్వంలో యువ మంత్రి సుబ్రతా ముఖర్జీ గరియాహాట్ జంక్షన్ ఉత్సవం నిర్వహించారు. లెఫ్ట్ ఫ్రంట్, తృణమూల్ ప్రభుత్వాల కాలంలోనూ– ఆయన మరణం వరకు ఆ పూజకు ప్రేరణగా ఉన్నారు. లెఫ్ట్ ఫ్రంట్ ప్రభుత్వ భావజాలంతో ఈ పూజలు పొసగనివి అయినా శ్రీభూమి స్పోర్టింగ్ క్లబ్‌లో పూజలో పాల్గొనేందుకు క్రీడలు, యువజన వ్యవహారాల మంత్రి సుభాష్ చక్రవర్తిని సిపిఐ(ఎం) అనుమతించింది. నాస్తిక కామ్రేడ్స్ పూజలో పాల్గొనకపోయినా, పూజ పెండాల్స్ సమీపంలో స్టాల్స్ ఏర్పాటు చేసి పార్టీ సాహిత్యం, మున్షీ ప్రేమ్‌చంద్, లెనిన్ రచనలు అమ్మేవారు. ఈ సంవత్సరం సిపిఐ(ఎం) స్టాల్‌కు బిజెపి ప్రభుత్వం అనుమతి ఇవ్వకపోవడంతో వారు హైకోర్టుకు వెళ్లి అనుమతి పొందారు. పండుగలు, ప్రజా ఉత్సవాల్లో ప్రజలకు సేవా కార్యక్రమాలు నిర్వహించటం, సాహిత్యం విక్రయించడం కమ్యూనిస్టుల సాంప్రదాయం. ఇప్పుడు మరుగున పడిన ఈ సాంప్రదాయాన్ని పునరుద్ధరించడం అవసరం. కమ్యూనిస్టులు ఎప్పుడూ నీటిలో చేపలా ప్రజల మధ్య ఉండాలి. ఆధ్యాత్మికవాదం వేళ్లూని ఉన్న మనదేశంలో పండుగలు, మత ఉత్సవాలు పెద్ద ఎత్తున ప్రజలు సమీకరించబడే సందర్భాలు. ప్రజల్లో హేతువాదదృక్పథం పెంపొందించేందుకు సిద్ధాంతరీత్యా, ప్రచారం ద్వారా కృషి చేస్తూనే సామూహిక, సాముదాయక కార్యక్రమాల్లో ప్రజల మధ్య ఉండటం ప్రజాసంబంధాలను పెంపొందిస్తుంది. ●

బిజెపి ప్రభుత్వానికి వేరే మార్గం లేదు

అభిజీత్ దీప్కే , నేహా బోరా ఎక్కడ ఉన్నారు? వారిని ఎక్కడ ఉంచారో వెల్లడించకుండా నిర్బంధించడం పూర్తిగా చట్టవిరుద్ధం, అత్యంత అమానవీయం. కేంద్ర ప్రభుత్వం వారిని వెంటనే విడుదల చేయాలి, శాంతియుత నిరసనలను అణచివేయడం ఆపాలి. ఈ ఉద్యమాన్ని అణచివేయడానికి చేసే ప్రతి ప్రయత్నం, దానిని మరింత బలపడేలా మాత్రమే చేస్తుంది. జ్ఞానేశ్ కుమార్ దిగిపోవాల్సిందే. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వానికి వేరే మార్గం లేదు.

– ఎం.కె.స్టాలిన్, డిఎంకె అధినేత ●

ప్రమాదాల నివారణే ప్రాణ రక్షణకు మార్గం

ప్రాణం అమూల్యమైనది. ప్రతి మనిషి జీవితానికి, ప్రతి కుటుంబం భవిష్యత్తుకు ఎంతో విలువ ఉంది. కానీ రోడ్డు ప్రమాదాలు, పారిశ్రామిక దుర్ఘటనలు, గనుల్లో ప్రమాదాలు, అగ్నిప్రమాదాలు, ఇతర గాయాల కారణంగా అనేక మంది ప్రాణాలు కోల్పోతుండటం, మరికొందరు శాశ్వత వైకల్యానికి గురవుతుండటం ఆందోళన కలిగిస్తోంది. ప్రమాదాల నివారణ, క్షతగాత్రులకు సకాలంలో వైద్యసాయం, ప్రజల్లో భద్రతపై అవగాహన కల్పించాల్సిన అవసరాన్ని ప్రపంచ ట్రామా దినోత్సవం గుర్తుచేస్తుంది. ప్రతి సంవత్సరం అక్టోబర్ 17న ప్రపంచ ట్రామా దినోత్సవాన్ని నిర్వహిస్తారు. ట్రామా అంటే ప్రమాదాలు లేదా ఇతర కారణాల వల్ల శరీరానికి కలిగే తీవ్రమైన గాయాలు. వీటిని నివారించడం, ప్రమాద బాధితులకు తక్షణ వైద్యసాయం అందించడం, అత్యవసర చికిత్స వ్యవస్థలను బలోపేతం చేయడం ఈ దినోత్సవ ప్రధాన లక్ష్యాలు. కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల మంత్రిత్వ శాఖ ప్రచురించిన 2024 నివేదిక ప్రకారం, 2024 లో దేశవ్యాప్తంగా 4,87,707 రోడ్డు ప్రమాదాలు నమోదయ్యాయి. ఈ ప్రమాదాల్లో 1,77,175 మంది ప్రాణాలు కోల్పోగా, 4,71,441 మంది గాయపడ్డారు. అంటే రోజుకు సగటున సుమారు 1,336 ప్రమాదాలు, 485 మరణాలు సంభవించాయి. ప్రతి గంటకు సగటున 5ప్రమాదాలు, 20 మరణాలు జరిగాయి. ఇవి కేవలం రోడ్డు ప్రమాదాలకు సంబంధించిన గణాంకాలు మాత్రమే. జాతీయ రహదారులపై అధిక వేగంతో ప్రయాణించడం, నిర్లక్ష్యంగా ఓవర్టేక్ చేయడం, తప్పు దిశలో వాహనాలు నడపడం, డ్రైవింగ్ సమయంలో సెల్‌ఫోన్ వినియోగం, అలసటతో డ్రైవింగ్ చేయడం వంటి అంశాలు ప్రమాదాలకు దారితీస్తున్నాయి. ప్రమాదకర మలుపులు, రహదారులపై సరైన వెలుతురు లేకపోవడం, స్పష్టమైన హెచ్చరిక బోర్డులు లేకపోవడం, రోడ్డు పక్కన వాహనాలను నిలిపివేయడం కూడా ప్రమాద తీవ్రతను పెంచవచ్చు. అవసరమైన చోట్ల క్రాష్ బ్యారియర్లు, రహదారి గుర్తులు, హెచ్చరిక బోర్డులు, వీధి దీపాలు, సురక్షితమైన పాదచారుల మార్గాలు ఏర్పాటు చేయాలి. వేగ పరిమితులను కచ్చితంగా అమలు చేయడంతో పాటు, అత్యవసర అంబులెన్స్ సేవలు, ట్రామా కేర్ కేంద్రాలను అందుబాటులో ఉంచాలి. రోడ్డు ప్రమాదాలను నివారించడంలో ప్రభుత్వాల చర్యలతో పాటు ప్రజల బాధ్యతాయుత ప్రవర్తన కూడా కీలకం. ద్విచక్ర వాహనదారులు నాణ్యమైన హెల్మెట్ ధరించాలి. కార్లలో ముందు, వెనుక సీట్లలో ప్రయాణించేవారు సీట్‌బెల్ట్ పెట్టుకోవాలి. మద్యం సేవించి వాహనాలు నడపకూడదు. డ్రైవింగ్ సమయంలో సెల్‌ఫోన్ ఉపయోగించకూడదు. వేగ పరిమితులు, ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి. ముఖ్యంగా యువతలో రోడ్డు భద్రతపై అవగాహన పెంచాలి. వేగంగా వాహనం నడపడం గొప్పతనం కాదు; సురక్షితంగా గమ్యస్థానానికి చేరుకోవడమే నిజమైన బాధ్యత. ఫార్మా కంపెనీలలో పని చేసే కార్మికులకు ఎక్కువగా రియాక్టర్లు, బాయిలర్స్ పేలడం వలన, నిర్మాణ రంగాల్లో పనిచేసే కార్మికులకు రక్షణ సాధనాలు ఉపయోగించక పోవడం వలన ప్రమాదాలు పెరిగే అవకాశం ఉంది. బొగ్గు గనుల్లో పైకప్పు కూలడం, యంత్రాల వల్ల గాయాలు, విద్యుత్ ప్రమాదాలు, రవాణా సమయంలో జరిగే దుర్ఘటనలను నివారించేందుకు పటిష్ఠమైన భద్రతా చర్యలు అవసరం. కార్మికులకు నాణ్యమైన రక్షణ పరికరాలు అందించడం, భద్రతా నియమాలపై నిరంతర శిక్షణ ఇవ్వడం, యంత్రాలను క్రమం తప్పకుండా తనిఖీ చేయడం, ప్రమాదకర పరిస్థితులను ముందుగానే గుర్తించడం యాజమాన్యాల బాధ్యత. అత్యవసర పరిస్థితుల్లో స్పందించేందుకు ప్రథమ చికిత్స కేంద్రాలు, శిక్షణ పొందిన సిబ్బంది, అవసరమైన వైద్య పరికరాలు అందుబాటులో ఉండాలి.

(అక్టోబర్ 17న ప్రపంచ ట్రామా దినోత్సవం సందర్భంగా)

– ఆళవందార్ వేణు మాధవ్

8686051752

'దశ–హరా'కు వక్ర భాష్యాలు ఆపండి!

డాక్టర్ దేవరాజు మహారాజు

దశ – హరా = దశరా (దసరా) అంటే పది మంది ఓడిపోయారని అర్థం. హరించుకుపోయారని కూడా చెప్పకోవచ్చు. ఎవరు ఆ పది మందీ? అసలు విషయం చెప్పకుండా దశకంఠుడనే రావణుడు చనిపోయాడు గనుక, ఇది దశహరా అని చెప్తారు. రావణుడు రామాయణంలో ఓ కల్పిత పాత్ర. రాముడు ఎలాగైతే ఓ కల్పిత పాత్రో రావణుడు కూడా అలాగే ఓ కల్పిత పాత్ర. ఒక కావ్యంలో ఒక పాత్ర చనిపోతే పండగలేమిటి? అర్థం లేకుండా? దాని ఆధారంగా రావణుడి ప్రతిమను పెద్ద ఎత్తున తగలబెట్టడం కొందరు చేస్తే, దానికి విరుద్ధంగా రాముడి ప్రతిమను మరి కొందరు తగలబెడుతున్నారు. వీటికి పైగా, రావణలీలా/రామ్‌లీలా అని పేర్లు పెట్టుకోవడం అవసరమా? భ్రమల్లో బతికే వారికి బాగా ఉంటుందేమో గానీ, వాస్తవాలు తెలుసుకోదలుచుకుంటే అవి వేరే విధంగా ఉంటాయి.

ఈ దేశంలో మౌర్య సామ్రాజ్యాన్ని స్థాపించింది చంద్రగుప్త మౌర్యుడు. ఆయనే ఆ వంశంలో మొదటి రాజు. అలాగే చివరి రాజు బృహదత్తు మౌర్య. వీరి మధ్య మొత్తం పది మంది– మౌర్య సామ్రాజ్యాన్ని పరిపాలించారు. ఇక్కడ చివరి రాజు బృహదత్తుడి దగ్గర మోసపూరితంగా ఒక బ్రాహ్మణుడు సైన్యాధ్యక్షుడయ్యాడు. అతని పేరు పుష్యమిత్ర శృంగుడు. అదను చూసి, పుష్యమిత్రుడు రాజు బృహదత్తు మౌర్యను హత్య చేస్తాడు. దానితో పది తరాలుగా వస్తున్న మౌర్య వంశం– వారి సామ్రాజ్యం పతనమయ్యింది. అసలు దశహరా అంటే ఇది. దీన్ని కప్పిపుచ్చడానికి పదితలలున్న రాక్షస రాజును సృష్టించి కథలు అల్లారు. పది తరాలుగా వస్తున్న మౌర్యవంశం పతనమైందనీ, తమ శృంగుల రాజ్యం స్థాపించబడిందనీ పుష్యమిత్ర శృంగుడు తన బ్రాహ్మణ వర్గీయులతో చేసుకున్న విజయోత్సవమే దశహరా. మౌర్య చక్రవర్తులంతా బౌద్ధాన్ని అనుసరించిన వారు. మౌర్యుల కాలంలో బ్రాహ్మణుల్ని ఎవరూ పెద్దగా పట్టించుకోలేదు. శ్రార్థ కర్మలు ఉండేవి కావు. హింసాత్మకంగా బలులు ఇచ్చేవారు కాదు. విగ్రహారాధన, పూజలు, అర్చనలు ఉండేవి కావు. ఒళ్ళు వంచి కష్టపడి పనిచేయడం చేతకాని బ్రాహ్మణులకు గుడ్డుకాలం దాపురించింది. ఎలాగైనా బౌద్ధాన్ని నాశనం చేయాలి. మౌర్య సామ్రాజ్యాన్ని పడగొట్టాలి. తమ వైదిక ధర్మాన్ని పునరుద్ధరించుకోవాలి... కూర్చుని తింటూ ఉండాలి! అని కుట్రలకు, కుతంత్రాలకు పూనుకున్నారు. హింసకు కూడా వెనుకాడలేదు. రాజు పుష్యమిత్ర శృంగుడు– బౌద్ధ భిక్షువుల తలలు నరికి తెమ్మన్నాడు. ఒక్కొక్క తలకు వంద వరహాలిస్తానని కూడా ప్రకటించాడు. ఇకనేం? బౌద్ధ భిక్షువలు లెక్కలేనంత మంది నరికి చంపబడ్డారు. కొందరు ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని ఇతర ప్రాంతాలకు పారిపొయ్యారు.

జమ్మిచెట్టు ఆచారం

దసరా రోజు జమ్మి చెట్టును దర్శించి, దాని ఆకు తీసుకుని బంధుమిత్రుల్ని కలవడం ఆచారంగా వస్తోంది. దానికి చెప్పిన కథ ఏమిటీ? మహాభారతంలో పాండవులు తమ ఆయుధాలు జమ్మిచెట్టు మీద పెట్టారని. అవి ఇతరులకు శవంలాగా కనిపిస్తాయని చెపుతారు. అవి తీసుకుని, మహాభారత సంగ్రామానికి పాండవులు బయలుదేరి వెళ్ళారని చెపుతారు. అసలు చెట్టు మీద శవం కనబడితే ఎవడూ పైకెక్కి ఏమిటీ అని చూడడా? ఆనాటి ఆ ప్రజలు అంత పిరికి వారా? సరే, ఆ విషయం వదిలేద్దాం. దశహరా అని ఒకటి రామాయణం కథ చెప్పారు. మరొకటి భారతం లోది చెప్పారు. అంటే ముక్కలు ముక్కలుగా అతుకుల బొంతలాంటి కథలు చెప్పడమేనా మనువాదుల పనీ? సరే– దీని గూర్చిన వాస్తవాలే మిటీ? చరిత్ర ఏం చెపుతుందో చూద్దాం– మొదట క్రూరుడిగా ఉన్న అశోకుడు కళింగను ఆక్రమించుకోవడానికి అతి భీకరంగా యుద్ధం చేశాడు. ఆ యుద్ధం అతనిలో గొప్ప మార్పు తెచ్చింది. అంతర్మథనానికి లోనయ్యాడు. యుద్ధంతో మానవాళికి జరిగిన నష్టాన్ని బేరీజు వేసుకున్నాడు. బుద్ధుడి బోధనలకు ఆకర్షితుడయ్యాడు. ఫలితంగా యుద్ధం ముగిసిన పది రోజుల తర్వాత సరిగ్గా దశమి రోజున బౌద్ధ ధమ్మ దీక్ష స్వీకరించాడు. విజయం సాధించినందుకు ఆ దశమి విజయ దశమి అయ్యింది. ఆ రోజు తన రాజ్యమంతా విజయోత్సవాలు, వేడుకలు చేసుకోవాలి. కానీ, అందుకు భిన్నంగా అదే దశమి రోజున బుద్ధ విగ్రహం పాదాల దగ్గర తన ఆయుధాలు పెట్టి, అశోకుడు అహింస సిద్ధాంతాన్ని స్వీకరించాడు. బౌద్ధ గురువు మొగలి పుత్త తిస్స ఆధ్వర్యంలో ఆ కార్యక్రమం జరిగింది. ఆ తర్వాత ప్రపంచ వ్యాప్తంగా బౌద్ధం వ్యాపించడానికి అశోకుడు చేసిన విశేషమైన కృషి ఏమిటో మనకు తెలుసు. దేశ వ్యాప్తంగానూ. విదేశాల్లోనూ ఉన్న బౌద్ధ విగ్రహాలు, స్థూపాలు, ఆరామాలే ఆనాటి వాస్తవాల్ని ఈ నాటికీ వివరిస్తూనే ఉన్నాయి. అసలు విజయ దశమి రోజున జరిగింది ఇదయితే వైదిక సంప్రదాయ వాదులేం చేస్తున్నారూ? రక్తం తాగుతున్న దేవతా (స్త్రీ) మూర్తిని పెట్టుకుని, దానికి ఎదురుగా జంతువుల్ని బలి ఇస్తున్నారు. ఆ దేవతామూర్తి చేతిలో కూడా ఖడ్గం ఉంటుంది. అది రక్తసిక్తమైందన్నట్టుగా ఆ బొమ్మ ఖడ్గానికి ఎరుపు రంగు పూస్తారు. అంటే హింసను ప్రేరేపించడానికి అన్ని విధాలా ప్రయత్నిస్తున్నారన్నమాట! గొర్రెపిల్ల మెడను ఒకడు పంటితో కొరికి చంపడం, ఆ రక్తంతో దేవతా మూర్తులకు అభిషేకాలు చేయడం ఇప్పటికీ కొనసాగుతున్న ఆచారాలు. ఇలాంటివి ఇంకా అవసరమా? అని జనం ఆలోచించాలి కదా? మనం అర్థం చేసుకోవాల్సింది ఏమంటే 'శాంతిని బోధిస్తున్న బౌద్ధానికి వ్యతిరేకంగా బ్రాహ్మనిజం చేస్తున్నదే ఈ విజయదశమి' అని!



మనుస్మృతి రచన

బౌద్ధాన్ని నాశనం చేయడానికి చేసిన ఎన్నో కుతంత్రాలలో భాగమే మనుస్మృతి రచన! దాని ప్రకారమే రాజును, రాజ్యాన్ని తమ చెప్పు చేతలలో ఉంచుకుని తమ స్థానాన్ని రాజగురు స్థానంలో లేదా పండిత/పూజారి స్థానాల్లో మహోన్నతంగా స్థిరపరుచుకున్నారు– వైదిక మతాచార్యులు. మిగతావారి పట్ల కఠినంగా వ్యవహరిస్తూ, వారి రెక్కల కష్టాన్ని దోచుకుతింటూ శతాబ్దాలుగా కాలం గడుపుతూ వస్తున్నారు. ఈ విషయాలు పూర్తిగా అర్థం చేసుకున్న డా: బి.ఆర్.అంబేద్కర్ ఎవరూ ఊహించని నిర్ణయం తీసుకున్నారు. ఈ దేశాన్ని మౌర్యులు, నాగ వంశ పాలకులు పరిపాలించారు. ఈ నాగజాతి వారంతా బౌద్ధులే! వారే ప్రపంచవ్యాప్తంగా బౌద్ధాన్ని ప్రచారం చేశారు. నాగజాతి వారు ఎక్కువ సంఖ్యలో ఉన్న ప్రాంతం నాగపూర్. అక్కడ ప్రవహించే నది నాగానది. ఇలాంటి చారిత్రక అంశాలు క్షుణ్ణంగా పరిశీలించి, పరిశోధించిన తర్వాత డా.అంబేద్కర్ 1956లో అక్టోబరు 14న దీక్షభూమి, నాగపూర్‌లో విజయదశమి రోజు బౌద్ధం స్వీకరించారు. అంటరానితనం అంతరించాలనీ, మనుషులందరికీ సమాన స్థాయీ, హక్కులూ ఉండాలన్నది ప్రధానంగా ఆయన కోరుకున్నారు. ఆయన స్వీకరించడమే కాకుండా, ఆయన అనుయాయుల్ని ఆరులక్షల మందిని బౌద్ధంలోకి తీసుకుపోయారు. ఈ కార్యక్రమమంతా 'భదంత్ చంద్రమణి మహాథేరో, భంతే ప్రజ్ఞాతిస్స, యం.సంఘ రతన్ మహాథేరో' ఇంకా బౌద్ధ భిక్షుల ఆధ్వర్యంలో జరిగింది. అంబేద్కర్ మరణం తర్వాత కూడా అధిక సంఖ్యలో ఆయన అనుచరులు బౌద్ధం స్వీకరిస్తూ వచ్చారు. బౌద్ధానికి ఈ దేశంలో ఒకప్పుడు ఉన్న ఆదరణ ప్రస్తుతం లేకపోవచ్చు కానీ, ఆధునిక కాలంలో కూడా అంతరించిపోకుండా స్థిరంగా కొనసాగుతూ ఉంది. మతాల పేరుతో రాజకీయ నాయకులు చేస్తున్న దుశ్చర్యలకు విసిగిపోయి మానవవాదులంతా బ్రాహ్మనిజం సమాజంలో అసమానత్వాన్ని ప్రభోదిస్తే, బౌద్ధం సమానత్వం కోసం పాటుపడింది. అందువల్ల మానవీయ విలువలకు ప్రాధాన్యమిచ్చే వారంతా ఈ వైపుకురావడం తథ్యం!

మొఘలుల కాలం నుండి, బ్రిటీషు కాలం నుండి హిందూ మతస్తులు చాలా మంది ముస్లిం, క్రైస్తవ మతాల్లోకి ఎందుకు మారారు? హిందూ మతంలోని అమానవీయ అంశాలకు విసిగి, వేసారి మారారు అనేది నిజం!. ప్రపంచంలో ఎక్కడా లేని సతీసహగమనాన్ని ఎలా సమర్థించుకుంటారూ? స్త్రీలను నిమ్నవర్గాల్లో కలిపి, వారికి చదువు, స్వేచ్ఛా లేకుండా ఎందుకు చేశారు? వారి శ్రమను ఎందుకు దోపిడి చేశారు? జంతువులకన్నా హీనంగా అంటరానితనాన్ని ఎందుకు పాటించారు? ఇలాంటి అతి నీచమైన పద్ధతులు ఉండడం వల్లనే, వాటిని తప్పించుకోవడానికి కొందరు ఇతర మతాల్లోకి పారిపోయారు. 'ధర్మం' పేరుతో ఆలయాలు కట్టేవాళ్లు, పునరుద్ధరించేవాళ్లు పునరాలోచించుకోవాలి. వాళ్లు పెంచేది బిచ్చగాళ్ల సంఖ్యే తప్ప మరేమీ కాదు. జీవితకాలమంతా అట్టడుగు వర్గాల ప్రయోజనం కోసం నిలబడ్డ వాళ్లు సైతం, ఈ రోజు ప్లేటు ఫిరాయించి మనువాద స్వాముల కాళ్లమీద పడి భజనలు చేస్తూ దిగజారి పోతున్నారు.

బుద్ధుడి ప్రభావాన్ని కాదనలేకే కదా అతణ్ణి తమ కాల్పనిక దశవతరాల్లో చేర్చుకున్నారు. ఒక చారిత్రక పురుషుడైన బుద్ధుడి ఆహార్యం, జీవితాంశాలు తీసుకునే కదా పురాణ పురుషుడైన రాముడి పాత్రకు రూపకల్పన చేసుకున్నారు. సాధారణ శకానికి పూర్వం (బిసిఇ) ఆరవ శతాబ్దం నుండి సాధారణ శకం(సిఇ)లోని పదిహేనవ శతాబ్దం వరకు సుమారు రెండు వేల ఏళ్లు ఈ దేశంలో బౌద్ధం విలసిల్లింది. తర్వాత కాలంలో దాన్ని పూర్తిగా నాశనం చేయడానికి ఒకప్పటి శృంగులు, తర్వాత కాలాల్లో త్రిమతాచార్యులు అంటే శంకరాచార్యులు, రామానుజాచార్యులు, మధ్వాచార్యులు వారి వారి అనుయాయులు కొన్ని శతాబ్దాలుగా అహేతుకమైన, అసంబద్ధమైన దేవీదేవతల మహిమలు ప్రచారం చేసి సమాజాన్ని మూఢత్వంలోకి లాగారు. ఇప్పుడు అందులోంచి బయటపడడం జనానికి చాలా కష్టంగా ఉంది. నిజాలు తెలుసుకుని జనం ఎక్కడ వివేకవంతుల వుతారోనని ప్రస్తుతం అధికారంలో ఉన్న ప్రభుత్వాలు ప్రజల సొమ్మును ఆలయాలకు, విగ్రహాలకు ఖర్చుపెడుతున్నాయి. ఇది మనం చూస్తున్నదే! దీని వల్ల దేశం వెనకడుగులు వేయడమే తప్ప ముందడుగు వేసినట్టు ఎంత మాత్రమూ కాదు!

(కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు విజేత, విశ్రాంత బయాలజీ ప్రొఫెసర్)

పట్టభద్రులారా మేల్కోండి.. ఓటుహక్కు పొందండి!

కల్లూరు ధర్మేంద్ర
ఎఐవైఎఫ్ జాతీయ కార్యవర్గ సభ్యులు, 9705309583

విద్య మనిషికి జ్ఞానాన్ని ఇస్తుంది. ఆ జ్ఞానం సమాజంలోని సమస్యలను అర్థం చేసుకునే చైతన్యాన్ని కల్పించాలి. ఆ చైతన్యం ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణకు దారితీయాలి. డిగ్రీలు, పీజీలు సాధించిన పట్టభద్రులు తమ వ్యక్తిగత భవిష్యత్తు గురించే కాకుండా, నిరుద్యోగ యువత ఎదుర్కొంటున్న సమస్యలు, విద్యారంగంలో నెలకొన్న సవాళ్లు, ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ, ప్రైవేటు రంగంలో ఉద్యోగ భద్రత, నాణ్యమైన విద్య, సామాజిక న్యాయం వంటి అంశాలపై కూడా బాధ్యతతో స్పందించాలి. ప్రజాస్వామ్యంలో మన అభిప్రాయాన్ని వ్యక్తం చేయడానికి, ప్రజాప్రతినిధులను ప్రశ్నించడానికి, పాలనలో జవాబుదారీతనాన్ని కోరడానికి ఓటు ఒక ముఖ్యమైన సాధనం. అందుకే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదును సాధారణ ప్రక్రియగా కాకుండా, విద్యావంతుల ప్రజాస్వామ్య బాధ్యతగా ప్రతి ఒక్కరూ గుర్తించాలి.

పట్టా చేతిలో ఉంది.. మరి ఓటరు జాబితాలో మీ పేరు ఉందా?

తెలంగాణలో వేలాది మంది యువత ఉన్నత విద్యను పూర్తి చేసుకుని ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్నారు. కొందరు పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్నారు. మరికొందరు ప్రైవేటు ఉద్యోగాల్లో తక్కువ వేతనాలు, ఉద్యోగ భద్రత లేకపోవడం, పెరుగుతున్న జీవన వ్యయం వంటి సమస్యలను ఎదుర్కొంటున్నారు. గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణాలకు వలసలు, స్థానికంగా ఉపాధి అవకాశాల కొరత, ప్రభుత్వ విద్యాసంస్థల్లో వసతుల అవసరం వంటి సమస్యలు కూడా యువత భవిష్యత్తును ప్రభావితం చేస్తున్నాయి. ఈ సమస్యలు పరిష్కారం కావాలంటే ప్రభుత్వ విధానాలపై చర్చ జరగాలి. ప్రజాప్రతినిధులు యువత సమస్యలను శాసనమండలిలో ప్రస్తావించాలి. సంబంధిత శాఖల పనితీరుపై ప్రశ్నలు లేవనెత్తాలి. విద్యావంతుల ఆకాంక్షలకు ప్రతినిధిత్వం లభించాలి. ఇందుకు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు ఒక ప్రజాస్వామ్య వేదికగా ఉపయోగపడతాయి. అయితే ఎన్నికల సమయంలో మన అభిప్రాయాన్ని వ్యక్తం చేయాలంటే ముందుగా ఓటరు జాబితాలో మన పేరు ఉండాలి. అర్హత ఉన్న ప్రతి పట్టభద్రుడు ఈ విషయాన్ని గుర్తించి, తన ఓటరు నమోదును పూర్తి చేసుకోవాలి.

రెండు పట్టభద్రుల నియోజకవర్గాలు.. అనేక ప్రజా సమస్యలు

మహబూబ్‌నగర్–రంగారెడ్డి–హైదరాబాద్, వరంగల్–ఖమ్మం – నల్గొండ పట్టభద్రుల నియోజకవర్గాల్లోని విద్యావంతులు తమ ప్రాంతాల అవసరాలపై చైతన్యంతో వ్యవహరించాలి. హైదరాబాద్, రంగారెడ్డి ప్రాంతాల్లో ఉద్యోగ పోటీ, జీవన వ్యయం, నైపుణ్యాలకు తగిన ఉపాధి వంటి అంశాలు ప్రధానమైనవి. మహబూబ్‌నగర్ ప్రాంతంలో స్థానిక ఉపాధి అవకాశాల విస్తరణ, గ్రామీణ యువతకు విద్యా, ఉద్యోగ అవకాశాలు ప్రాధాన్యం కలిగిన అంశాలు.

వరంగల్ ప్రాంతంలో ఉన్నత విద్య, విశ్వవిద్యాలయాల బలోపేతం, పరిశోధన, ఉద్యోగ నియామకాలపై దృష్టి అవసరం. ఖమ్మం ప్రాంతం లో స్థానిక పరిశ్రమలు, వ్యవసాయ ఆధారిత జీవనోపా

అమెరికా చేతిలో మోదీ కీలుబొమ్మ

జెన్ జీ ఉద్యమాలంటే బిజెపికి వణుకు

రాజ్యాంగబద్ధ సంస్థలన్నీ రాజ్యాంగ పరిధిలోనే పనిచేయాలి

ఓట్ల తొలగింపునకు వ్యతిరేకంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తాం

ఇటి.నరసింహ

ప్రజాపక్షం/హైదరాబాద్ : ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అమెరికా చేతిలో కీలుబొమ్మగా మారారని సిపిఐ తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఇటి.నరసింహ విమర్శించారు. జెన్ జీ యువత ఉద్యమాలకు భయపడి బిజెపి దుష్ప్రచారానికి దిగుతోందని మండిపడ్డారు. రాజ్యాంగబద్ధ సంస్థలన్నీ రాజ్యాంగ పరిధిలోనే పనిచేయాలని స్పష్టం చేశారు. హిమాయత్‌నగర్‌లోని సత్యనారాయణరెడ్డి భవన్‌లో శుక్రవారం సిపిఐ హైదరాబాద్ జిల్లా సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఇటి.నరసింహతోపాటు రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు ఎస్.ఛాయాదేవి, సీనియర్ నాయకురాలు పి.ప్రేంపావని, హైదరాబాద్ జిల్లా కార్యదర్శి బి.స్టాలిన్, సహాయ కార్యదర్శి కె. యాదగిరి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇటి.నరసింహ మాట్లాడుతూ గత 12 ఏళ్లుగా మోదీ ప్రభుత్వం సరైన విదేశాంగ విధానాన్ని అనుసరించడంలేదని, అమెరికా ఒత్తిళ్లకు తలొగ్గుతూ దేశ ప్రయోజనాలను దెబ్బతీస్తోందని మండిపడ్డారు. రష్యా నుంచి చమురు కొనుగోళ్ల విషయంలోనూ అమెరికా ఆదేశాలకు అనుగుణంగా వ్యవహరించడం దేశ ప్రయోజనాలకు విరుద్ధమన్నారు. పాకిస్థాన్ ఉగ్రవాదుల దాడుల నేపథ్యంలో భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌ను తానే ఆపినట్లు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ పలుమార్లు ప్రకటించినా, ప్రధాని మోదీ వాటిని ఖండించకపోవడం ఆయన అసమర్థతకు నిదర్శనమని విమర్శించారు. అమెరికా అనుకూలంగా వ్యవహరిస్తున్న మేరీ మిల్బెన్ ద్వారా సిజెపికి విదేశీ నిధులు అందుతున్నాయంటూ ఆరోపణలు చేయించడం సిగ్గుచేటన్నారు. ఈ ఆరోపణలపై సంబంధిత ప్రభుత్వ సంస్థలు వాస్తవాలను వెల్లడించాలని డిమాండ్ చేశారు. మోదీ, ఆర్ఎస్ఎస్ చేస్తున్న దుష్ప్రచారాన్ని ఆధారాలతో తిప్పికొడుతున్న జెన్ జీ యువత ప్రభుత్వానికి కంటగింపుగా మారిందని నరసింహ అన్నారు.

బలహీనపడుతున్న రాజ్యాంగబద్ధ సంస్థలు..

జంతర్ మంతర్ వద్ద ఎస్ఐఆర్ ప్రక్రియను నిలిపివేయాలని, కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌ను తొలగించాలని కోరుతూ ఆందోళన చేస్తున్న యువతపై పోలీసుల దాడులు చేయడం దారుణమన్నారు. ఉద్యమకారులపై దాడులకు పాల్పడినవారిని బిజెపి, ఆర్ఎస్ఎస్ నేతలు సన్మానించడం వారి ఫాసిస్టు వైఖరికి నిదర్శనమన్నారు. మోదీ పాలనలో రాజ్యాంగబద్ధ సంస్థలు బలహీనపడుతున్నాయని, ప్రతిపక్షాలపై కక్షసాధింపు చర్యలకు వాటిని ఉపయోగించుకుంటున్నారని విమర్శించారు. సుప్రీంకోర్టు, ఎన్నికల సంఘం సహా రాజ్యాంగబద్ధ సంస్థలు ప్రజాస్వామ్య విలువలకు కట్టుబడి పనిచేయాలని సూచించారు. వామపక్షాలు, ఇండియా కూటమి భాగస్వామ్య పక్షాలు, ఇతర ప్రజాస్వామిక శక్తులు ఏకమై ఓటు హక్కు పరిరక్షణ కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. తెలంగాణలోనూ ప్రజలను సమీకరించి ఓట్ల తొలగింపునకు వ్యతిరేకంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ఇటి. నరసింహా హెచ్చరించారు.

ఓటు హక్కును హరిస్తూ.. మహిళల గొంతు నొక్కుతున్న కేంద్రం: ప్రేమ్ పావని

దేశంలో ఓటర్ల జాబితా నుంచి అర్హులైన వారి పేర్ల తొలగింపు, యువత ఓటరు నమోదులో జాప్యం, మహిళల నిరసనలపై అణచివేత ప్రజాస్వామ్యానికే సవాల్ అని పి.ప్రేమ్‌పావని విమర్శించారు. ఓటు హక్కును కాపాడటంలో విఫలమవుతున్న కేంద్ర ప్రభుత్వం, తమ హక్కుల కోసం ప్రశ్నించే మహిళల గొంతును నొక్కేందుకు ప్రయత్నిస్తోందని ఆరోపించారు. ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణకు యువత, ప్రజలు ఐక్యంగా ముందుకు రావాలని ఆమె పిలుపునిచ్చారు.

బ్యాలెట్ పేపర్లతోనే ఎన్నికలు నిర్వహించాలి : స్టాలిన్

దేశంలో ఎన్నికల ప్రక్రియపై ప్రజలకు నమ్మకం కలిగించాలంటే ఇవిఎంల స్థానంలో బ్యాలెట్ పేపర్లతో ఎన్నికలు నిర్వహించాలని స్టాలిన్ డిమాండ్ చేశారు. ఇవిఎంల ట్యాంపరింగ్ పై దేశవ్యాప్తంగా అనుమానాలు వ్యక్తమవుతున్నాయని, ప్రజాభిప్రాయానికి భిన్నంగా ఎన్నికల ఫలితాలు వస్తుండటంపై సమగ్ర చర్చ జరగాలని అన్నారు. ప్రజాస్వామ్య హక్కులు, రాజ్యాంగ విలువల పరిరక్షణకు రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలు ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు.

తెలంగాణ రైతాంగాన్ని ఆదుకోవాలి

కరెంట్ కోతలు లేకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి

కరువు దృష్ట్యా కేంద్రం రూ.50వేల కోట్లు విడుదల చేయాలి

ఎఐకెఎస్ రాష్ట్రప్రధానకార్యదర్శి పశ్య పద్మ డిమాండ్

ప్రజాపక్షం/మహబూబాబాద్: రాష్ట్రంలో కరెంట్ కోతలు లేకుండా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుని తెలంగాణ రైతాంగాన్ని ఆదుకోవాలసి ఎఐకెఎస్ ప్రధాన కార్యదర్శి పశ్యపద్మ డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక సిపిఐ కార్యాలయం వీరభవన్‌లో తెలంగాణ రైతుసంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసి విలేకర్ల సమావేశంలో ఆమె మాట్లాడుతూ వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో తెలంగాణలో కరువు మండలాలను తక్షణమే గుర్తించాలని, మిగిలిన పంటలకు నాణ్యమైన కరెంట్ ఇచ్చేలా గోదావరి జలాలను వృధా కాకుండా వాడుకోవాలని ఆమె ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కరువు నష్ట పరిహారం కింద పత్తికి ఎకరాకు రూ.30వేలు, మిర్చికి రూ.50వేలు, కూరగాయలు, ఇతర పంటలకు ఎకరానికి రూ.20వేలు చొప్పున అందించి ప్రభుత్వం రైతులను ఆదుకోవాలని, అలాగే కేంద్రంలోని మోదీ సర్కార్ తెలంగాణ రాష్ట్రానికి కరువు కింద రూ.50వేల కోట్లు నిధులు విడుదల చేయాలని పశ్య పద్మ డిమాండ్ చేశారు. పశువుల మేతకు చర్యలు చేపట్టాలని, రాష్ట్ర ముఖ్యమంత్రి రైతుల వద్దకు వెళ్ళి సమస్యలు తెలుసుకుని పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు. ఢిల్లీ వదిలి తెలంగాణకు రాష్ట్ర మంత్రి వర్గం వచ్చి రైతుల గోడు పట్టించుకోవాలన్నారు. చనిపోయిన రైతులను ఆదుకోవాలని తెలిపారు. రైతు ఆత్మహత్యలు లేకుండా ప్రభుత్వం తక్షణమే రైతులకు న్యాయం చేసే విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

సిపిఐ జిల్లా కార్యదర్శి బి.విజయసారథి, రైతు సంఘం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు నెల్లూరు నాగేశ్వరావు, మేక వీరన్న, నాయకులు చొప్పరి శేఖర్, బానోత్ లింగ్యానాయక్, రామగాని రవి పాల్గొన్నారు.

కరువు వస్తుందని ముందే హెచ్చరించినప్పటికీ..

ముందస్తు చర్యలు చేపట్టడంలో సిఎం వైఫల్యం

కల్వకుంట్ల కవిత

ప్రజాపక్షం/హైదరాబాద్ : కరువు వస్తుందని ముందే హెచ్చరించినప్పటికీ ముందస్తు చర్యలు చేపట్టడంలో సిఎం రేవంత్‌రెడ్డి అట్టర్ ఫ్లాప్ అయ్యారని తెలంగాణ రక్షణ సేన (టిఆర్ఎస్) అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆరోపించారు. ఉద్యమకాలంలో బిఆర్ఎస్‌కు పూర్తి అండగా ఉన్న శ్రీనివాస్‌రావుపై కెటిఆర్ విచారణ కోరడమంటేనే నమ్మినోళ్లను నట్టేట ముంచడమని, సాయం చేసిన వాళ్లను, కుల బంధువులను ఇబ్బంది పెట్టడం, ఇంటి మనిషినైనా తనను కిరాయి మనుషులతో తిట్టించే నైజం కెటిఆర్‌ది అని మండిపడ్డారు. సింగరేణి కార్మికుల కష్టాలేవీ కూడా కెటిఆర్‌కు తెలియదని ఎద్దేవా చేశారు.

హైదరాబాద్‌లోని టిఆర్ఎస్ కార్యాలయంలో కవిత శుక్రవారం మీడియా సమావేశంలో మాట్లాడుతూ సొంత మనుషులపై ఉడుకు నీళ్లు పోసే వ్యక్తి కెటిఆర్ అని, తప్పు చేస్తే ఎవరినైనా శిక్షించాలని, కానీ సాయం చేసిన వాళ్లపైనే విచారణ కోరుతూ లేఖలు రాయడమే కెటిఆర్ వ్యక్తిత్వమన్నారు. ప్రతిమ శ్రీనివాస్‌ను సిఎం ఎందుకు కాపాడుతున్నారని ఆమె ప్రశ్నించారు. సింగరేణిలో బిఆర్ఎస్ సభ పెట్టి బల ప్రదర్శన చేయడానికి ప్రయత్నించారు తప్ప, కార్మికుల కష్టాలను కనీసం ప్రస్తావించలేదని మండిపడ్డారు. కరువు విషయంలో తాను ఏమీ చేయలేనని సిఎం రేవంత్ రెడ్డి నిస్సహాయతను వ్యక్తం చేస్తూ చేతులెత్తేశారన్నారు. ఆగస్టు నెలలో 28శాతం లోటు వర్షపాతం నమోదైనప్పుడే ప్రభుత్వం అప్రమత్తమై ఉంటే పరిస్థితి వేరేలా ఉండేదన్నారు. పక్క రాష్ట్రాలు కరువు మండలాలను ప్రకటించి ఇప్పటికే కేంద్రానికే నివేదిక పంపించాయని, తెలంగాణ సిఎం మాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ, ఇప్పుడు సమీక్షలంటూ కాలం వెళ్లదీసే ప్రయత్నాలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మేడిగడ్డ బ్యారేజ్ రిపేర్లు చేయడానికి ఇదే సరైన సమయమని, వచ్చే వర్షాకాలంలోపు ఆ పనులు పూర్తి చేసి గోదావరి నీళ్లను వినియోగంలోకి తీసుకురావాలని కవిత డిమాండ్ చేశారు. రైతు కూలీలకు ఏడాదికి రూ.12వేలు ఇవ్వడంతో పాటు వారి కుటుంబాలకు బీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ పథకంలో రైతు కూలీలకు పని కల్పిస్తామని చెబుతున్నారని, ఈ విషయమై ఇప్పటి వరకు కేంద్రంతో మాట్లాడకుండా ఎలా సాధ్యమని ప్రశ్నించారు.

బంగ్లాదేశ్ తరహా హింసతో 'పాలన మార్పు'కు కాంగ్రెస్ కుట్ర

బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు

ప్రజాపక్షం/హైదరాబాద్ : బంగ్లాదేశ్ తరహాలో దేశంలో హింస, అరాచకం సృష్టించి పాలన మార్పునకు కుట్రలు జరుగుతున్నాయని వస్తున్న వ్యాఖ్యలపై కాంగ్రెస్ పార్టీ తన వైఖరిని స్పష్టం చేయాలని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు అన్నారు. ఢిల్లీలో జరిగిన ఓ సమావేశంలో న్యాయవాది ప్రశాంత్ భూషణ్, ఎఐఎస్ఎ అధ్యక్షురాలు నేహా బోరా, సిజెపి నేత అభిజీత్ దీప్‌కే చేసిన వ్యాఖ్యలు దేశద్రోహపూరితమైనవని ఆయన ఆరోపించారు. హైదరాబాద్ బిజెపి రాష్ట్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ భారతదేశంలో ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికలు జరుగుతాయని, ప్రజాతీర్పుతో ప్రభుత్వాలు ఏర్పడతాయన్నారు. బంగ్లాదేశ్ పరిణామాలను ఆదర్శంగా తీసుకుని దేశంలో పాలన మార్పు తీసుకొస్తామని చెప్పడాన్ని కాంగ్రెస్ సమర్థిస్తుందా? అని ప్రశ్నించారు. రాహుల్ గాంధీ రాజ్యాంగ పరిరక్షణ గురించి మాట్లాడుతున్నప్పటికీ, రాజ్యాంగబద్ధ సంస్థలను బలహీనపరిచే ప్రయత్నాలపై స్పందించడం లేదన్నారు. ఎన్నికల సంఘం, న్యాయవ్యవస్థ వంటి ప్రజాస్వామ్య సంస్థలను లక్ష్యంగా చేసుకుని కొందరు పనిచేస్తున్నారని ఆరోపించారు. ప్రజాస్వామ్య ఎన్నికల్లో గెలవలేకనే కాంగ్రెస్ దేశవ్యతిరేక శక్తులతో చేతులు కలిపిందన్నారు. ప్రశాంత్ భూషణ్ తదితరుల వ్యాఖ్యలపై కాంగ్రెస్ వెంటనే తన వైఖరిని వెల్లడించాలని, లేకపోతే ప్రజలకు సమాధానం చెప్పాల్సి ఉంటుందని రాంచందర్ రావు హెచ్చరించారు.

ప్రశాంతంగా ముగిసిన బార్‌ల లక్కీ డ్రా

41 బార్లకు 8,770 దరఖాస్తులు..

లాటరీ ద్వారా లైసెన్స్‌ల ఎంపిక

ఎక్సైజ్ సిబ్బందికి కమిషనర్ హరికిరణ్ అభినందనలు

ప్రజాపక్షం/హైదరాబాద్ : రాష్ట్రంలో 41 బార్‌ల లైసెన్సుల కేటాయింపునకు శుక్రవారం నిర్వహించిన లక్కీ డ్రా ప్రక్రియ ప్రశాంతంగా ముగిసింది. గ్రేటర్ హైదరాబాద్, సైబరాబాద్, మల్కాజిగిరి పరిధిలోని 14 బార్‌లకు 4,251 దరఖాస్తులు రాగా, వివిధ జిల్లాల్లోని కార్పొరేషన్లు, మున్సిపాలిటీల పరిధిలోని మరో 27 బార్‌లకు 4,519 దరఖాస్తులు వచ్చాయి. మొత్తం 8,770 దరఖాస్తుల నుంచి లక్కీ డ్రా ద్వారా లైసెన్స్‌లను ఎంపిక చేశారు. క్యూర్ పరిధిలోని గ్రేటర్ హైదరాబాద్, సైబరాబాద్, మల్కాజిగిరి డిప్యూటీ కమిషనర్ల పరిధిలో ఉన్న 14 బార్‌లకు సంబంధించిన లక్కీ డ్రాను హైదరాబాద్‌లోని ది అడ్రస్ కన్వెన్షన్ అండ్ ఎగ్జిబిషన్ హాల్లో నిర్వహించారు. ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ కమిషనర్ సి. హరికిరణ్ ఆధ్వర్యంలో ఈ ప్రక్రియ చేపట్టారు. ఉదయం 9 గంటల నుంచి 11 గంటల వరకు దరఖాస్తుదారులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. దరఖాస్తుదారులకు కేటాయించిన నంబర్లను ముందుగా పరిశీలించిన అధికారులు, అనంతరం వాటిని ఒక పెట్టెలో వేసి అందరి సమక్షంలో లక్కీ డ్రా నిర్వహించారు. సికింద్రాబాద్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ జీవన్ కిరణ్ నంబర్ల పెట్టెను కలిపిన తర్వాత కమిషనర్ సి. హరికిరణ్ టోకెన్లను తీసి అదనపు కమిషనర్ సయ్యద్ యాషిన్ ఖురేషికి అందజేశారు. ఎంపికైన నంబర్లను మైక్ ద్వారా ప్రకటించడంతోపాటు తెరపై ప్రదర్శించారు. ఈ విధంగా 14 బార్‌లకు లైసెన్సీల ఎంపికను పూర్తి చేశారు. లక్కీ డ్రాలో ఎంపికైన వారికి ఎక్సైజ్ అధికారులు సంబంధిత అనుమతి పత్రాలను అందజేశారు. ఇదే విధంగా జిల్లాల్లోని 27 బార్లకు ఆయా జిల్లా కలెక్టర్ల ఆధ్వర్యంలో లక్కీ డ్రాలు నిర్వహించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో అశ్వారావుపేట, ఖమ్మం జిల్లాలో కల్లూరు, మహబూబ్‌నగర్ జిల్లాలో మక్తల్, దేవరకద్ర, మద్దూరు తదితర ప్రాంతాలతోపాటు సంగారెడ్డి, నిజామాబాద్, కామారెడ్డి, భవిష్యత్ నగర పరిధి, వికారాబాద్, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు జిల్లాల్లోని బార్‌లకు సంబంధించి డ్రా ప్రక్రియను నిర్వహించారు. బార్‌ల లక్కీ డ్రాలు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా ప్రశాంతంగా ముగియడంతో ఎక్సైజ్ అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. విధులు నిర్వర్తించిన ఎక్సైజ్ సిబ్బందికి కమిషనర్ సి. హరికిరణ్ అభినందనలు తెలిపారు. అదనపు కమిషనర్ సయ్యద్ యాషిన్ ఖురేషితో పాటు సైబరాబాద్, గ్రేటర్ హైదరాబాద్, మల్కాజిగిరి డిప్యూటీ కమిషనర్లు జె.హరికిషన్, ఏ.శ్రీనివాసరెడ్డి, పి.ప్రణవీ అధికారులు పాల్గొన్నారు.

GREATER HYDERABAD MUNICIPAL CORPORATION
హైదరాబాద్ మహానగరపాలక సంస్థ

NIT No.	పని వివరణ	అంచనా విలువ / ECV	టెండర్ డౌన్‌లోడింగ్ ప్రారంభ తేది & సమయం	బిడ్ స్వీకరణకు ఆఖరి తేది & సమయం	ఇఇ / ఎస్ఇ పేరు & చిరునామా
35	5 పనుల కొరకు రాజేంద్రనగర్ జోన్‌లో సిసి రోడ్డు మరియు కాంపౌండ్ వాల్ వేయడం, ఎయిర్టెక్ మెషీన్‌తో భూగర్భ డ్రైనేజీ వ్యవస్థను శుభ్రపరచడం మరియు కాంపౌండ్ వాల్ నిర్మాణం.	రూ. 52.90 లక్షలు	తేది: 16.10.2026 మ.2.30 గం.లకు	తేది: 22.10.2026 మ.2.40 గం.ల వరకు	ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, రాజేంద్రనగర్, జిహెచ్ఎంసి. సెల్ నెం. 9989930608. ఇ-మెయిల్: eec19.rajendranagar @gmail.com

సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, రాజేంద్రనగర్ సర్కిల్-19, జిహెచ్ఎంసి.
DIPR R.O. No. : 12064-PP/CL/ADVT/2026-27, Date: 16-10-2026



పేద రోగులకు వాలంటీర్ల.. సేవలు వెలకట్టలేనివి

కలెక్టర్ కోయ శ్రీహర్ష

ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ : పెద్దపల్లి జిల్లా ప్రధాన ప్రభుత్వ ఆసుపత్రిలో గత 15 నెలలుగా నిరుపేద రోగులకు విశేష సేవ లందిస్తున్న వాలంటీర్లకు శుక్ర వారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో యాదవ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష చేతుల మీదుగా గౌరవ వేతనాలు అందజేశారు.సుదూర ప్రాంతాల నుంచి చికిత్స నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే నిరుపేదలకు సకాలంలో నాణ్యమైన వైద్య సేవలు అందేలా చూడడంలో వాలంటీర్ల నిస్వార్థ కృషి వెలకట్టలేనిదని కొనియాడారు.సేవాభావంతో విధులు నిర్వహిస్తున్న వారి లో మరింత ఉత్సాహాన్ని, బాధ్యతాయుతమైన పనితీరును పెంపొందించేం దుకే ఈ ప్రోత్సాహకాన్ని అందిస్తున్నామని స్పష్టం చేశారు.కేవలం వైద్య రంగానికే కాకుండా, ప్రజా సంక్షేమమే పరమావధిగా యాదవ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో భవిష్యత్తులో మరిన్ని విస్తృత సేవా కార్యక్రమాలు చేపడ తామని ఆయన ఈ సందర్భంగా పునరుద్ఘాటించారు.ట్రస్ట్ ప్రతినిధి సామ తిరుపతి యాదవ్‌తో పాటు ఆసుపత్రి వాలంటీర్లు,తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి రగ్బీ పోటీలకు 'రైజింగ్ సన్' పాఠశాల విద్యార్థి ఎంపిక

ప్రజాపక్షం/పెద్దపల్లి టౌన్ : స్కూల్ గే మ్స్ ఫెడరేషన్ (ఎస్‌జిఎఫ్) ఆధ్వర్య లో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి ర గ్బీ పోటీలకు రైజింగ్ సన్ పాఠశాల వి ద్యార్థి అర్సలాన్ ఎంపికయ్యాడు. సెప్టె ంబర్ 29న కరీంనగర్‌లోని అంబేద్కర్ స్టేడియంలో నిర్వహించిన జిల్లాస్థాయి రగ్బీ పోటీలలో అర్సలాన్ అ త్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు తగురం తిరుపతి తెలి పారు. ఈ నెల 17, 18, 19 తేదీలలో రంగారెడ్డి జిల్లా సరూర్‌నగర్‌లో జర గనున్న రాష్ట్రస్థాయి పోటీలలో అర్సలాన్ పాల్గొననున్నాడు.పాఠశాల కర స్పాండెంట్ సయీద్ అహ్మద్, ప్రధానోపాధ్యాయుడు హకీమ్ ఖాన్ విద్యా ర్థిని అభినందించి,రాష్ట్రస్థాయి పోటీలలోనూ ఉత్తమ ప్రతిభ కనబరిచి పాఠ శాలకు, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

వేగవంతంగా గోదావరి పుష్కరాల పనులు

కలెక్టర్ సత్యప్రసాద్

ప్రజాపక్షం/ఎండపల్లి : రానున్న 2027 గోదావరి పుష్కరాల పనులను వేగవంతం చేయాలని అధికారులకు జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ఆదేశాలు జారీచేశారు.2027 గోదావరి పుష్కరాలను దృష్టిలో ఉంచు కొని,వెల్గటూర్ మండలం కోటిలింగాల గ్రామంలో చేపడుతున్న గోదావరి పుష్కరాల అభివృద్ధి,ఆలయ నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ శుక్రవారం సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు. 2027లో జర గనున్న గోదావరి పుష్కరాలకు పెద్ద సంఖ్యలో భక్తులు వచ్చే అవకాశం ఉన్న ందున, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపట్టాలని సూచిం చారు.పుష్కరాల నిర్వహణకు అవసరమైన అభివృద్ధి పనులను నాణ్యతా ప్రమాణాలతో చేపట్టాలని, ఆలయ నిర్మాణ పనులను కూడా సమన్వయం తో ముందుకు తీసుకెళ్లాలని సంబంధిత అధికారులకు సూచించారు. పుష్క రాలకు ముందుగానే అన్ని పనులు పూర్తి చేసేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల ఆర్డీవో మధుసూదన్, టెంపుల్ ఈ.ఈ. రాజేష్,తదితరులు ఉన్నారు.

వ్యవసాయంలో మహిళా రైతుల పాత్ర కీలకం

జిల్లా వ్యవసాయ అధికారి స్వరూపరాణి

ప్రజాపక్షం/సిద్దిపేట అర్బన్: వ్యవసాయ రంగంలో మహిళా రైతుల పాత్ర ఎంతో కీలకమని,విత్తన దశ నుంచి పంట కోసి మార్కెట్‌కు తరలించే వరకు మహిళా రైతులు పాత్ర కీలకమని సిద్దిపేట జిల్లా వ్యవసాయ అధికారి స్వరూపారాణి అన్నారు. ఆత్మ కమిటీ ఆధ్వర్యంలో సిద్దిపేట అర్బన్ మండలం మిట్టపల్లిలోని రైతు వేదికలో మహిళా కిసాన్ దివస్ ను శుక్ర వారం నిర్వహించారు. సాగులో మెళకువలు పాటిస్తూ వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చుకున్న అభ్యుదయ మహిళా రైతులను గుర్తించి సన్మానం చేశారు. సాంప్రదాయ వ్యవసాయ పద్ధతులకు భిన్నంగా మహిళా రైతులు సాంకేతికతను అందిపుచ్చుకొని వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చుకునే విధంగా కృషి చేయాలని అన్నారు. మహిళా రైతులు జ్యోతి(అ క్కన్నపేట),లలిత(జగదేవపూర్),పద్మ(కొమురవెల్లి), సత్తవ్వ(మిట్ట పల్లి),స్వప్న(చిన్నకోడూరు) లను సన్మానించారు. కార్యక్రమంలో ఎడిఎ పద్మ,శాస్త్రవేత్త పల్లవి,ఎంఎఒ శ్రీనాథ్,రమణి తదితరులు పాల్గొన్నారు.

రైతుల విద్యుత్ సమస్యలపై స్పందించాలి

తెలంగాణ రక్షణ సేన రైతు విభాగం రాష్ట్ర అధ్యక్షుడు బాలాజీ రావు

ప్రజాపక్షం/సుల్తానాబాద్ : రాష్ట్రంలో విద్యుత్ కొరత కారణంగా రైతులు ఎదుర్కొంటు న్న ఇబ్బందులపై తెలంగాణ రక్షణ సేన నాయకులు తక్ష ణమే స్పందించాలని ఆ పార్టీ రైతు విభాగం రాష్ట్ర అధ్యక్షులు పొన్నమనేని బాలాజీ రావు పిలుపునిచ్చారు.జిల్లా అధ్యక్షులు,నియోజకవర్గ ఇన్‌చా ర్జిలు,పార్లమెంటు ఇన్‌చార్జిలు,అనుబంధ సంఘాలు, వివిధ విభాగాల నాయకులు ఎక్కడికక్కడ క్షేత్రస్థాయిలో పర్యటించి రైతులు ఎదుర్కొంటున్న విద్యుత్ సమస్యలను గుర్తించాలని సూచించారు.కార్యాచరణ చేపట్టి, రైతు లకు న్యాయం జరిగేలా ప్రభుత్వంపై ప్రజాస్వామ్యబద్ధంగా ఒత్తిడి తీసుకురా వాలని ఆయన కోరారు.పార్టీ అన్ని స్థాయిల నాయకులు సమన్వయంతో పనిచేసి,రైతులకు అండగా నిలవాలని పిలుపునిచ్చారు.

అర్బన్ హౌసింగ్ కాలనీలో మౌలిక సదుపాయాలు కల్పిస్తాం

రూ.2.77 కోట్లతో 33/11 కెవి విద్యుత్ సబ్‌స్టేషన్‌కు శంకుస్థాపన, మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్



ప్రజాపక్షం/జగిత్యాల : జగిత్యాల అర్బన్ హౌ సింగ్ కాలనీలో ప్రజలకు అవసరమయ్యే అన్ని మౌలిక సదుపాయాలు కల్పిస్తామనిరాష్ట్ర సం క్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పే ర్కొన్నారు.జగిత్యాల అర్బన్ హౌసింగ్ కాలనీలో రూ.2.77 కోట్ల నిధులతో నిర్మించనున్న 33/11 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణ పనులకు రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్‌తో కలిసి శంకుస్థాపన చేశారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమం, అభివృద్ధికి పెద్దపీట వేస్తూ అనేక అ భివృద్ధి కార్యక్రమాలను చేపడుతోందని తెలిపా రు. ప్రజలకు మెరుగైన విద్యుత్ సరఫరా అంది ంచాలనే ఉద్దేశంతో రూ.2.77 కోట్లతో 33/11 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణ పనులు చేపడు తున్నట్లు తెలిపారు. ఈ సబ్‌స్టేషన్ అందుబాటు లోకి రావడం ద్వారా కాలనీలో విద్యుత్ సరఫ రా మరింత మెరుగుపడటంతో పాటు ప్రజలకు నాణ్యమైన విద్యుత్ సేవలు అందుతాయని ఆశా భావం వ్యక్తం చేశారు.అదేవిధంగా కాలనీలోని ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని అన్ని వర్గాల వారికి ప్రార్థనా స్థలాలు ఏర్పాటు చేసే అ ంశంపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. హిందూ సోదరులకు దేవాలయం, ముస్లింలకు మసీదు, క్రైస్తవులకు చర్చి ఏర్పాటు చేయడానికి కృషి చేస్తామని పేర్కొన్నారు. కాలనీలో సెల్‌ఫోన్ సిగ్నల్ సమస్య ఉన్నట్లు తన దృష్టికి వచ్చిందని, ఈ సమస్య పరిష్కారానికి సంబంధిత అధికారు లతో మాట్లాడి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.కాలనీలో విద్యుత్ సరఫరా మెరుగుప రిచేందుకు రూ.2.77 కోట్లతో సబ్‌స్టేషన్ ని ర్మాణం చేపట్టడం ప్రజలకు ఎంతో ఉపయోగక రమని పేర్కొన్నారు. ప్రజల రవాణా సౌకర్యార్థం బస్సు సర్వీసును ప్రారంభించడం ద్వారా కాలనీ వాసులకు రాకపోకలు సులభతరం అవు తాయని తెలిపారు.ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పి ంచి, అర్హులైన ప్రతి ఒక్కరికీ వాటి ప్రయోజనా లు అందేలా చూడాలని సూచించారు. కాలనీలో ప్రజలకు ఎదురవుతున్న సమస్యలను గుర్తించి, సంబంధిత శాఖల అధికారుల సమన్వయంతో పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు. కాలనీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అర్బన్ హౌసింగ్ కాలనీలో రూ.2.77 కోట్లతో నిర్మించ నున్న విద్యుత్ సబ్‌స్టేషన్ పనులను నాణ్యతా ప్ర మాణాలతో నిర్దేశిత గడువులో పూర్తి చేసేలా సం బంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని సూ చించారు. ప్రజలకు విద్యుత్, రవాణా, కమ్యూ నికేషన్ వంటి సదుపాయాలు మెరుగుపడేలా చ ర్యలు తీసుకుంటూ, కాలనీ అభివృద్ధికి ప్రాధా న్యతనిస్తామని కలెక్టర్ పేర్కొన్నారు.ఆర్డీఓ మధు సూదన్,మున్సిపల్ చైర్మన్ సమిండ్ల వాణి, మా ర్కెట్ కమిటీ చైర్మన్ నారాయణ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ సత్యప్రణవ్,తదితరులు ఉన్నారు.

రైతన్నల ప్రయోజనాలే ముఖ్యం

ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు

ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ : ప్రజా ప్రభుత్వానికి రైతన్నల ప్రయోజనాలే ముఖ్యమని, పంటలను కాపాడడానికి ఎస్సారెస్పీ నుండి ప్రభుత్వాన్ని ఒప్పించి నీటి విడుదల చేస్తున్నామని,ప్రతిపక్షాలది అనవసర రాద్ధాంతంమని ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు.శుక్రవారం రోజున పెద్దపల్లి, రామగుండం, మంథని నియోజకవర్గాలకు డి83, డి86 ప్ర ధాన కాల్వల ద్వారా సరఫరా అవుతున్న సాగునీటిని పెద్దపల్లి పట్టణంలోని చం దపల్లి ప్రధాన కాలువ వద్ద స్థానిక నాయకులతో కలిసి పరిశీలించారు.ప్రస్తుత పరిస్థితుల్లో పంటలకు నీరు అందకపోతే రైతులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందన్నారు. రైతుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని ముఖ్యమంత్రి సహకా రంతో జిల్లా మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు నేతృత్వంలో నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ని సంప్రదించి ఎస్సారెస్పీ నుంచి నీటి విడుదలకు అంగీకారం పొందినట్లు వివరించారు. నీటి లభ్యత తక్కువగా ఉన్నప్పటికీ రై తుల అవసరాలకు ప్రాధాన్యం ఇచ్చి సాగునీరు అందించేందుకు ప్రభుత్వం చొ రవ చూపిందన్నారు.రైతుల ప్రయోజనాలే తమకు ముఖ్యమని, వారి పంటలను కాపాడేందుకు నిరంతరం కృషి చేస్తామని ప్రభుత్వ విప్ విజయరమణ రావు స్పష్టం చేశారు. రైతుల సమస్యలను పరిష్కరించాల్సిన బాధ్యత ప్రజాప్రతినిధు లపై ఉందని, ఆ దిశగా ప్రభుత్వం పనిచేస్తోందని పేర్కొన్నారు. మరోవైపు, సాగునీటి అంశంపై ప్రతిపక్షాలు అనవసర రాద్ధాంతం చేస్తున్నాయని ఆయన విమర్శించారు. వాస్తవ పరిస్థితులను అర్థం చేసుకోకుండా విమర్శలు చేయడం సరికాదన్నారు. రైతులకు నీరు అందించేందుకు ప్ర భుత్వం చేస్తున్న ప్రయత్నా లను గుర్తించాలని సూచించారు. రైతుల సంక్షేమం, పంటల పరిరక్షణే లక్ష్యం గా ముందుకు సాగుతామని పేర్కొన్నారు.పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్, కౌన్సి లర్లు, సింగిల్ విండో చైర్మన్లు,సర్పంచ్లు,మండల,పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్య క్షులు,కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు,పాల్గొన్నారు.

పేద కుటుంబాలకు ఆసరా కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్

ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే చింతకుంట

ప్రజాపక్షం/పెద్దపల్లి : పేద కుటుంబాలకు ఆసరాగా కల్యాణ లక్ష్మి , షా దీ ముబారక్ పథకాలని,క్రమం తప్పకుండా నియోజకవర్గస్థాయిలో కల్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేస్తున్నామని ప్రభుత్వ వి ప్,పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. శుక్రవా రం రోజున పెద్దపల్లి పట్టణ కేంద్రంలోని ఆర్.కె గార్డెన్స్ లో పెద్దపల్లి పట్టణ మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 63 మంది లబ్ధిదారు లకు రూ.63,07,308/ విలువైన కల్యాణ లక్ష్మి షాది ముభారక్ చెక్కు లను స్థానిక నాయకులతో కలిసి పంపిణీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తర్వాత,రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసి నప్పటి నుండి ప్రజలకు ఇచ్చిన హామీల మేరకు అనేక సంక్షేమ పథకా లను అమలు చేస్తున్నామని అన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్ర యాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 5 లక్షల నుండి 10 లక్షల వర కు ఆరోగ్య శ్రీ పెంపు,రూ. 500 లకె గ్యాస్ సిలిండర్, నూతన రేషన్ కా ర్డులు, ఉచిత సన్న బియ్యం పంపిణీ మరియు తదితర సంక్షేమ పథకాల ను ప్రజలకు అందించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే అని తెలిపారు. పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్,తహసీల్దార్ రాజయ్య,సింగిల్ విండో చైర్మన్లు, డైరెక్టర్లు, మున్సిపల్ కౌన్సిలర్లు,పలు గ్రామాల సర్పంచులు,ప్రజాప్రతిని ధులు, కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

'ఎల్‌నినో'ను ఎదుర్కోనేందుకు కార్యాచరణ సిద్ధం

కలెక్టర్ గరిమ అగ్రవాల్

ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల : ఎల్‌నినో ప్రభా వాన్ని ఎదుర్కొనేందుకు వివిధ శాఖల అధికారులు పక్కా ప్రణాళిక సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ గరి మ అగ్రవాల్ ఆదేశించారు. ఎల్‌నినో ప్రభావం, ప్రత్యామ్నాయ ప్రణాళిక రూపకల్పన పై జిల్లా కలె క్టర్ వ్యవసాయ, ఉద్యానవన, నీటి పారుదల, భూ గర్భజల శాఖ, ఎన్‌పీడీసీఎల్, మిషన్ భగీరథ, గ్రా మీణాభివృద్ధి శాఖ, మున్సిపల్ కమీషనర్లు, జిల్లా పంచాయతీ అధికారి తదితర శాఖల అధికారు లతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం లో శుక్రవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రాజెక్టులలో నీటి మట్టాలు క్రమంగా తగ్గడం, భూగర్భ జలాలు రానురాను తగ్గుతుండడంతో రా ష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు వ్యవసాయ అధికా రుల సూచనల మేరకు రైతులు వరి పంట వేయ వద్దని సూచించారు. వ్యవసాయ శాఖ, ఉద్యానవ న శాఖ అధికారుల సూచనల మేరకు రైతులు ప్రత్యామ్నాయ పంటలు, కూరగాయలు, పప్పు ది నుసులు, ఆయిల్ ఫామ్ తదితర పంటల సాగుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. వ్యవసా య, ఉద్యానవన శాఖ అధికారులు మండలాలవా రిగా నీటి వనరుల లభ్యత ఆధారంగా పంటలు సాగు చేసేలా కార్యచరణ సిద్ధం చేయాలని అధికా రులను ఆదేశించారు. జిల్లాలోని ఆయా మున్సిపా లిటీలు, గ్రామ పంచాయతీలకు అవసరమైన నీటి సరఫరా చేయాలని ఆదేశించారు. నీటి తొట్టిల నిర్వహణ, మరమ్మ త్తు, నీటిని నింపడం అంశా లను జిల్లా పంచాయతీ రాజ్ శాఖ అధికారులతో సమన్వయం చేసుకొని ముందుకు వెళ్లాలని ఆదే శించారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు ఇప్పుడు ఉన్న వా తావరణ పరిస్థితులు, భవిష్యత్ వాతావరణ పరిస్థితుల కు అనుగుణంగా కార్యాచ రణతో సిద్ధం గా ఉండాలని వైద్యం, మందులు ఇవ్వాలని సూచించారు. ప్రొబేషనలీ డిప్యూటీ కలె క్టర్ నిఖిత, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అష్జల్ బేగం, ముఖ్య ప్రణాళిక అధికారి సంపత్, జిల్లా పశు సంవర్ధక శాఖ అ ధికారి శ్రీధర్, జిల్లా వైద్య అధికారి ఏంజెలా ఆల్ఫ్రేడ్, మున్సిపల్ కమీషనర్లు ఖదీర్ పాషా, లోకేశ్, డీపీఓ వీరభద్రయ్య, ఈఈ పీఆర్ సుదర్శన్ రెడ్డి, భూగర్భజల, మిషన్ భగీ రథ, నీటి పారుదల శాఖ, గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల సమస్యల పరిష్కారానికి కృషి

ఎమ్మెల్యే సంజయ్ కుమార్

ప్రజాపక్షం/జగిత్యాల టౌన్ : గురుకులాల్లో వి ద్య అభ్యసిస్తున్న విద్యార్థుల సమస్యల పరిష్కా రానికి అధికారులు కృషి చేయాలనిజగిత్యాల ఎ మ్మెల్యే సంజయ్ కుమార్ ఆదేశాలు జారీచే శారు.జగిత్యాల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో జగిత్యాల నియోజకవర్గంలోని ఎస్‌సి, ఎస్‌టి, బిసి,మైనార్టీ సంక్షేమ శాఖల పరిధిలోని గురుకుల పాఠశాలలు,కళాశాలల్లో విద్యార్థు లకు అం దుతున్న వసతులు,హాస్టళ్లలో నెలకొన్న సమస్యలపై జగిత్యాల శాసనసభ్యులు డా.స ంజయ్ కు మార్ సమీక్షా సమావేశం నిర్వహిం చారు.నియోజకవర్గంలోని గురుకుల పాఠశా లలు, కళాశాలల్లో విద్యార్థులకు అవసరమైన మౌలిక వసతులు, హాస్టళ్లలో ఉన్న సమస్యలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. పాఠశా లలు పునఃప్రారంభం అయ్యే సమయానికి వి ద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అవ సరమైన వసతులను కల్పించేందుకు అధికా రులు, సిబ్బంది చొరవ చూపాలని ఎమ్మెల్యే సూచించారు. విద్యార్థులకు మంజూరైన పుస్త కాలు,యూనిఫామ్‌తో పాటు ఇతర అవసరమైన సామాగ్రి విషయాలను కూడా అడిగి తెలుసుకు న్నారు. ఏవైనా సమస్యలు ఉన్నట్లయితే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని, విద్యార్థుల సమ స్యల పరిష్కారానికి ప్రత్యేక శ్రద్ధ వహించాలని అధికారులను ఆదేశించారు.విద్యార్థులకు నా ణ్యమైన విద్యతో పాటు మెరుగైన వసతులు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని, గురుకుల పాఠశాలలు,కళాశాలల్లో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు సమన్వ యం తో పనిచేయాలని ఎమ్మెల్యే డా. సంజయ్ కు మార్ సూచించారు.ఈ సమావేశంలో బిసి, ఎస్‌సి వెల్ఫేర్ అధికారి జయరాజ్, జిల్లా మైనార్టీ వెల్ఫేర్ అధికారి కె.వై.ప్రసాద్, జిల్లా ట్రైబల్ వెల్ఫేర్ అధికారి నరేశ్,తదితరులు ఉన్నారు.

80 ఫీట్ల రోడ్డు పనులు పూర్తి చేయాలి

కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశం

ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల : వేములవాడ మూలవాగు బ్రిడ్జి నుంచి శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయం వరకు 80 ఫీట్ల రోడ్డు నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. వేముల వాడ పట్టణంలో వీటీవీడీఏ ఆధ్వర్యంలో చేపడుతున్న శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం విస్తరణ, అభివృద్ధి పనులు, నిత్యాన్నదాన సత్రం నిర్మాణ పనులు, బద్ది పోచమ్మ ఆలయ నిర్మాణ పనులు, 80 ఫీట్ల రోడ్డు నిర్మాణ పనులపై జిల్లా కలెక్టర్ శుక్రవారం ఆర్ అండ్ బీ, శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ అధికా రులు, మున్సిపల్, ఎన్‌పీడీసీఎల్ అధికారులతో టెలీ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వేములవాడ పట్టణంలో వీటీవీడీఏ ఆధ్వర్యంలో చేపడుతున్న శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవ స్థానం విస్తరణ, అభివృద్ధి పనులు, నిత్యాన్నదాన సత్రం, తదితర నిర్మాణ పనుల్లో మరింత వేగం పెంచాలని ఆదేశించారు. రోడ్డు నిర్మాణ పనులు మొద లుపెట్టి వేగంగా పూర్తి చేయాలని సూచించారు. బద్ది పోచమ్మ ఆలయ నిర్మాణ పనులను వేగంగా పూర్తి చేసేందుకు కార్మికుల సంఖ్య మరింత పెంచాలని ఆదే శించారు. టెలీ కాన్ఫరెన్స్‌లో శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ ఈవో రమాదేవి, ఆర్ అండ్ బీ ఈఈ భీమ్లానాయక్, మున్సిపల్ కమీషనర్ లోకేశ్, ఆలయ ఈఈ రాజేశ్, ఎన్‌పీడీసీఎల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

వరి వద్దంటున్న సిఎం రైతులు ఎలా బతకాలో చెప్పాలి?

ఆంధ్రాకు నీళ్లు పారించి తెలంగాణ రైతులకి కన్నీళ్లు

బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య

ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల : యాసంగిలో వరి వద్దన్న సీఎం రేవంత్ రెడ్డి రైతులు ఎలా బతుకుతారని రైతులకి ఏ విధంగా న్యాయం చేస్తారని బిఆర్ఎస్ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య ప్రశ్నించారు. శుక్రవారం సిరిసిల్లలోని తెలంగాణ భవన్‌లో ఆయన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి గూడూరి ప్రవీణ్, సెస్ చైర్మన్ చిక్కాల రామారావు, గ్రంథా లయ సంస్థ మాజీ చైర్మన్ ఆకునూరి శంకరయ్య, బిఆర్ఎస్ నేతలతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆగయ్య మాట్లాడుతూ ఆంధ్రాకు నీళ్లు పారించి తెలంగాణ రైతులకు కన్నీళ్లు మిగిల్చిన దుర్మా ర్గుడు రేవంత్ రెడ్డి అని విమర్శించారు. రైతులు సీఎం రేవంత్ రెడ్డితోపాటు కాంగ్రెస్ సర్కార్‌ను క్షమించరని వారికి తగిన గుణపాఠం తప్పకుండా చెబుతారని హెచ్చరించారు. రైతులను ముంచిన రేవంత్ రెడ్డి కరెంట్ కోతలు, రైతు బంధ్‌ను ఎగ్గొట్టి మోసం చేశారని రైతులను నిండా ముంచి ముందుచూపు లేక సాగు నీరు అందివ్వలేక యాసంగిలో వరి వేయవద్దని చెప్పడం సిగ్గుచేటని అన్నారు. 40 లక్షల మెట్రిక్ టన్నుల బొగ్గు మాయం చేశారని ఆరోపించిన ఆయన సెస్ పరిధిలో కరెంట్ లేక పంటలు ఎండితే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు జిందం చక్రపాణి, మున్సిపల్ వైస్ చైర్మన్లు దార్ల సందీప్, న్యాలకొండ రాఘవరెడ్డి, మ్యాన రవి, గజభింకర్ రాజన్న, కౌన్సిలర్లు బాలు, నాగ రాజు, సంపత్, శ్రీకాంత్ రావు, అమర్ రావు, మీసాల కృష్ణ పాల్గొన్నారు.

సిఐ,ఎస్ఐలపై ఎస్‌సి,ఎస్‌టి అట్రాసిటీ కేసు నమోదు

ఆరెల్లి మల్లేష్, కట్కూరి మల్లేష్ డిమాండ్

ప్రజాపక్షం/పెద్దపల్లి : ఏక్ ధం న్యూస్ జ ర్న లిస్టులపై థర్డ్ డిగ్రీ ప్రయోగించిన సిఐ, ఎస్ ఐలను అరెస్టు చేసి వారిపై ఎస్‌సి,ఎస్‌టి అట్రాసిటీ కేసు నమోదు చేయాలని తెలంగాణ ఎస్‌సి,ఎస్‌టి వ ర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ వ్యవస్థాపకులు ఆ రెల్లి మల్లేష్, కట్కూరి మల్లేష్ డిమాండ్ చేశారు. విధి నిర్వహణలో ఉన్న జర్నలిస్టులపై పోలీసుల దాడి ఘటనను తీవ్రంగా పరిగణించాలన్నారు. క రీంనగర్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసు పత్రిలో చికిత్స పొందుతున్న ఏక్ ధం న్యూస్ ఎడిటర్ పొత్తూరి శేఖర్, ఉమ్మడి కరీంనగర్ జిల్లా బ్యూరో రాతిపల్లి సంపత్‌లను శుక్రవారం పరా మర్శిం చారు. బాధితుల ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసు కున్నారు. 2026 అక్టోబర్ 12న రాత్రి సుమారు 9:30 గంటల సమ యంలో శేఖర్ డాక్టర్ బి ఆర్. అంబేద్కర్ స్టేడియంలో ఉండగా, ఓ కారులో వచ్చి న ఎస్ ఐ సిహెచ్. శ్రీకా ంత్, సివిల్ డ్రెస్‌లో ఉన్న మరో ముగ్గురు వ్యక్తులు బలవంతంగా కారులోకి ఎక్కించుకొని తీసు కెళ్లారని,అక్కడే ఉన్న ఓ వ్యక్తి ఈ సంఘటనను ముబైల్‌లో వీడియో తీసే ప్ర య త్నం చేస్తుండగా అతని ఫోన్‌ను సైతం లా క్కున్నా రని,తమ మీదే వార్తలు రాస్తావా అంటూ ఎస్ ఐ శ్రీకాంత్‌తోపాటు కారులో ఉన్న మరో ముగ్గురు వ్యక్తులు కులం పేరుతో దూషిస్తూ తీవ్రంగా కొ ట్టారని, వారిపై థర్డ్ డిగ్రీ ప్రయో గిం చారని బాధి తులు తెలిపినట్లు వారు పేర్కొన్నారు. వీరితోపాటు జగిత్యాల జిల్లా అధ్యక్షుడు కాదాసి స్వామి, నాయ కులు రామ్మూర్తి, గసికంటి, తదితరులున్నారు.

రాష్ట్రంలో గుడిసెల్లో కాకుండా ఇండ్లలో నివసించాలన్నదే కాంగ్రెస్ లక్ష్యం

మంత్రి వివేక్‌వెంకటస్వామి

ప్రజాపక్షం/ సిద్దిపేట : గతంలో

వైద్య విద్యలో సీటు సాధించిన సాత్విక్‌కు అభినందనలు

ప్రజాపక్షం/జన్నారం:మండలంలోని కలమడుగు గ్రామానికి చెందిన శ్రీపెల్లి జగన్ కుమారుడు సాత్విక్ ఇటీవల వెలువడిన జాతీయ అర్హత ప్రవేశ పరీక్ష (నీట్)లో ఉత్తమ ప్రతిభ కనబరిచి వైద్య విద్యలో సీటు సాధించడంతో పలువురు నాయకులు ఆయనను అభినందించారు. ఎంఆర్‌పిఎస్, ఎంఎస్‌పి మండల ఇన్‌చార్జి కొండుకూరి ప్రభుదాస్ మాదిగ, మండల అధ్యక్షుడు గోనె ప్రభాకర్ మాదిగ సాత్విక్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టుదలతో శ్రమించి జాతీయ ప్రవేశ పరీక్షలో ఉత్తమ ర్యాంకు సాధించి వైద్య విద్యలో ప్రవేశం పొందడం అభినందనీయమన్నారు. గ్రామీణ ప్రాంతం నుంచి ఎంబిబిఎస్ సీటు దక్కించుకోవడం గ్రామానికి, కుటుంబానికి గర్వకారణమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జన్నారం మండల అధికార ప్రతినిధి కొండుకూరి ప్రశాంత్, ప్రధాన కార్యదర్శి దమల్ల ప్రవీణ్, మండల అధ్యక్షుడు కొండుకూరి విజయ్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు మంద రాజేష్, నాయకులు శ్రీపెల్లి అంజన్న తదితరులు పాల్గొన్నారు.

జీవిత బీమాతోనే భరోసా

ప్రజాపక్షం/జైనూర్:ప్రతి ఒక్కరూ జీవిత బీమా పథకాల ద్వారా ఆర్థిక భద్రత పొందాలని జైనూర్ ఎస్‌బిఐ బ్యాంక్ మేనేజర్ రోహిత్ సూచించారు. శుక్రవారం జైనూర్ మండల కేంద్రంలోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా శాఖలో లింగాపూర్ మండలానికి చెందిన అదే జీవన్‌కు ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన (పిఎంజెజెబివై) కింద మంజూరైన రూ.2 లక్షల బీమా పరిహారం చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుటుంబ పెద్దను కోల్పోయినప్పుడు ఆ కుటుంబానికి ఆర్థిక ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వ బీమా పథకాలు ఎంతగానో అండగా నిలుస్తాయన్నారు. తక్కువ ప్రీమియంతో లభించే పిఎంజెజెబివై వంటి పథకాలపై గ్రామీణ ప్రాంత ప్రజలు అవగాహన పెంచుకోవాలని, ఖాతాదారులు బ్యాంకును సంప్రదించి బీమా రక్షణ పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో లీడ్ బ్యాంక్ మేనేజర్ జనార్దన్, ఐకెపి ఏపిఎం శ్రీకాంత్, జైనూర్ సిఎఫ్ఎల్ కౌన్సిలర్ చంద్రశేఖర్, జంగు వికాస్ తదితరులు పాల్గొన్నారు.

సోయాబీన్ పంటకూ బోనస్ ఇవ్వాలి

ప్రజాపక్షం/నేరడిగొండ: నేరడిగొండ ప్యాక్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సోయాబీన్ కొనుగోలు కేంద్రాన్ని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు దళారులను నమ్మి మోసపోకుండా ప్రభుత్వ కేంద్రాల్లోనే ధాన్యం అమ్ముకోవాలన్నారు. వరికి ఇచ్చినట్లే సోయాబీన్‌కూ బోనస్ చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో ప్యాక్స్ చైర్మన్ సబ్లె కిషోర్ సింగ్, మండుల రమేష్, సర్పంచ్ నీలిమ రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పిఆర్‌టియు టిఎస్ రాష్ట్ర కమిటీలో బెల్లంపల్లి ఉపాధ్యాయులు

కీలక పదవులు దక్కించుకున్న నలుగురు టీచర్లు

ప్రజాపక్షం/బెల్లంపల్లి:పిఆర్‌టియు టిఎస్ రాష్ట్ర శాఖలో బెల్లంపల్లికి చెందిన ఉపాధ్యాయులు సత్తా చాటారు. నల్గొండలో అక్టోబర్ 15, 16 తేదీల్లో నిర్వహించిన రాష్ట్ర కౌన్సిల్ సమావేశాల్లో బెల్లంపల్లికి చెందిన నలుగురు ఉపాధ్యాయులు రాష్ట్రస్థాయి కీలక బాధ్యతలకు ఎన్నికయ్యారు. ఒకేసారి నలుగురికి రాష్ట్ర కమిటీలో ప్రాతినిధ్యం లభించడంతో స్థానిక ఉపాధ్యాయ వర్గాల్లో హర్షం వ్యక్తమవుతోంది. రాష్ట్ర కమిటీలో వై.శేషగిరిరావు, డి.శిరీష రాష్ట్ర అసోసియేట్ ప్రెసిడెంట్లుగా, డి.రాజేశ్వర్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా, కె.సుమన్ రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికయ్యారు. బెల్లంపల్లి ప్రాంతానికి చెందిన ఉపాధ్యాయులకు రాష్ట్రస్థాయిలో ప్రాధాన్యత దక్కడం ఈ ప్రాంతానికే గర్వకారణమని ఉపాధ్యాయులు పేర్కొన్నారు. ఈ ఎన్నిక వివరాలను పిఆర్‌టియు టిఎస్ మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు కొట్టే శంకర్, ప్రధాన కార్యదర్శి బచ్చా మోహన్ రావు వెల్లడించారు.

లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే అనిల్ జాదవ్

ప్రజాపక్షం/బోథ్ : బోథ్, సోనాల మండలాలకు చెందిన కల్యాణలక్ష్మి లబ్ధిదారులకు బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ శుక్రవారం చెక్కులు అందజేశారు. బోథ్ మండల కేంద్రంలోని రైతు వేదికలో నిర్వహించిన కార్యక్రమంలో బోథ్ మండలానికి చెందిన 17 మంది, సోనాల మండలానికి చెందిన 8 మంది లబ్ధిదారులకు కలిపి మొత్తం 25 కల్యాణలక్ష్మి చెక్కులను లబ్ధిదారులకు ఎమ్మెల్యే అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జధవ్ మాట్లాడుతూ పేదకుటుంబాలకు చెందిన ఆడబిడ్డల వివాహాలకు ఆర్థిక భరోసా కల్పించడంలో కళ్యాణలక్ష్మి పథకం కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. ఆడబిడ్డల తల్లిదండ్రులకు వివాహ ఖర్చుల భారం తగ్గించేందుకు ఆనాటి ముఖ్యమంత్రి కేసీఆర్ ఇలాంటి పథకాలు ఎంతగానో ఉపయోగపడతాయనిప్రారంభించారన్నారు.

గజ్వేల్‌లో కాంగ్రెస్ బలోపేతానికి

కలిసికట్టుగా పని చేయాలి

మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి

ప్రజాపక్షం/మనోహరాబాద్:గజ్వేల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ విజయానికి నాయకులు,కార్యకర్తలు సమష్టిగా కృషి చేయాలని మెదక్ జిల్లా ఇంచార్జి మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి పిలుపునిచ్చారు. పార్టీ శ్రేణుల మధ్య ఎలాంటి భేదాభిప్రాయాలు ఉన్నా వాటిని పక్కనపెట్టి, ఐక్యతతో ముందుకు సాగాలని సూచించారు. శుక్రవారం తూప్రాన్ ఫ్యాక్స్ చైర్మన్‌గా ఉమ్మన్నగారి భాస్కర్ రెడ్డి బాధ్యతలు స్వీకరించిన కార్యక్రమానికి మంత్రి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలని అన్నారు.ఎన్నికల సమయంలో పార్టీ విజయమే ప్రధాన లక్ష్యంగా నాయకులు,కార్యకర్తలు సమన్వయంతో ముందుకు సాగాలని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారెంటీలు, ఇతర సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని కోరారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై విమర్శలు చేశారు. మెదక్ జిల్లా డీసీసీ అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్ మాట్లాడుతూ గజ్వేల్‌లో కాంగ్రెస్ పార్టీకి బలమైన కార్యకర్తల బృందం ఉందని, అందరూ ఐక్యంగా పనిచేస్తే రానున్న రోజుల్లో పార్టీ విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ నాయకుడు చిట్కుల మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ పార్టీ అధిష్ఠానం ఆదేశాల మేరకు నాయకులంతా సమన్వయంతో పని చేస్తారని తెలిపారు. నూతన ఫ్యాక్స్ చైర్మన్ ఉమ్మన్నగారి భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ రైతుల సంక్షేమానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అన్ని వర్గాల నాయకులు,కార్యకర్తలను కలుపుకొని ముందుకు సాగుతానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కావేరి వెంకటరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జూపల్లి మల్లారెడ్డి, ఫ్యాక్స్ వైస్ చైర్మన్ ఎరుకలి నరసింహ, డైరెక్టర్లు శశి భూషణ్ రెడ్డి, మన్నే ధర్మేంద్ర, దండు సత్యనారాయణ తోపాటు ఇతర డైరెక్టర్లు, మండల మైనార్టీ అధ్యక్షులు జావేద్ పాషా, మండల ఎస్సీ సెల్ చైర్మన్ మేడ్చల్ రామస్వామి, ప్రపంచ మద్దూరి నవ్య నాగరాజు గౌడ్, రాము యాదవ్, మరాటి రాజు, ఉప సర్పంచ్ వీరబోయిన ప్రవీణ్ కుమార్ ముదిరాజ్, కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులను క్రమబద్ధీకరించాలి

రూరల్ ఇన్‌చార్జి బాజిరెడ్డి జగన్

ప్రజాపక్షం/నిజామాబాద్:మండల, గ్రామస్థాయిలో సేవలందిస్తున్న ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులందరిని క్రమబద్ధీకరించి ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాల్సిన అవసరం ఎంతైనా ఉందని బిఆర్ఎస్‌రూరల్ ఇన్‌చార్జి బాజిరెడ్డి జగన్ అన్నారు. శుక్రవారం ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగుల ఆధ్వర్యంలో నగరంలోని ధర్నా చౌక్‌లో నిరసన తెలుపుతున్న ఉద్యోగులకు రూరల్ ఇన్‌చార్జి బాజిరెడ్డి జగన్ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్‌హెచ్‌ఎం ల ఉద్యోగుల రెగ్యులరైజేషన్ సాధ్యం అయినప్పుడు మన తెలంగాణలో ఎందుకు సాధ్యం కాదని ప్రశ్నించారు. సుప్రీం కోర్టు ఆదేశాల ప్రకారం ప్రతి ఉద్యోగికి క్యాడర్ ఫిక్సేషన్ అమలు చేసి 100శాతం గ్రాస్ సాలరీ చెల్లించాలన్నారు. అతి తక్కువ జీతంతో పని చేస్తూ ప్రజలకు సేవలందిస్తున్న ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగుల సేవలు గొప్పవన్నారు. అవుట్‌సోర్సింగ్ ఏజెన్సీలకు రద్దు చేసి ఉద్యోగులందరిని స్టేట్ హెల్త్ సొసైటీలోని కొనసాగించి నేరుగా వేతనాలు చెల్లించాలన్నారు. రాష్ట్రంలో 2022 నుంచి ఇంక్రిమెంట్ లాయాల్టీ బోనస్ ఇవ్వాల్సి ఉందని, వెంటనే ప్రభుత్వం ఇవ్వాలన్నారు. మహిళా ఉద్యోగులకు ప్రభుత్వ శాఖలలో మాదిరిగా 180 రోజుల వేతనంతో కూడిన ప్రసూతి సెలవులు మంజూరు చేయాలన్నారు. ఉద్యోగ భద్రత కల్పిస్తూ ఈహెచ్ఎస్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలన్నారు.మీ పోరాటానికి మా మద్దతు ఉంటుందని ఉర్తు చేశారు. మీకు సంఘీభావం తెలుపుతూ మీకోసం మాట్లాడుతూ ఎల్లవేళలా అండగా ఉంటామన్నారు. ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులు మీ జీవితాలను అరగదీస్తూ ప్రజలకు సేవలందిస్తున్నాని ఈ విషయాన్ని గుర్తించాలన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, నాయకులు మీకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని, ఈ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో నాయకులు, ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులు సందీప్, షాదుల్లా, అక్షయ్, ఇమ్రాన్, డాక్టర్ రామకృష్ణ, డాక్టర్ అరవింద్, వంశీకృష్ణ, శ్రీనివాస్ రెడ్డి, తరుణ్, వంశీ, పృథ్వీ, విశాలరాణి, నారాయణ పాల్గొన్నారు.

లాటరీ పద్ధతిన బార్ కేటాయింపు

ప్రజాపక్షం/ఆసిఫాబాద్:ఆసిఫాబాద్ మున్సిపాలిటీకి మంజూరైన నూతన బార్ అండ్ రెస్టారెంట్‌ను పారదర్శకంగా లక్కీ లాటరీ పద్ధతిలో కేటాయించినట్లు కలెక్టర్ కె.హరిత తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆదిలాబాద్ ఆబ్కారీ శాఖ డిప్యూటీ కమిషనర్ జనార్దన్ రెడ్డితో కలిసి దరఖాస్తుదారుల సమక్షంలో లాటరీ ప్రక్రియను నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 12వ తేదీ వరకు దరఖాస్తులు స్వీకరించగా మొత్తం 207 దరఖాస్తులు వచ్చాయన్నారు. లాటరీ ద్వారా టోకెన్ నెంబర్ 102 గల మల్లుగారి రమేష్ గౌడ్‌కు బార్ కేటాయింపు ఖరారైనట్లు వెల్లడించారు. బార్ నిర్వహణలో ప్రభుత్వ నిబంధనలను కచ్చితంగా పాటించాలని, శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా నిబంధనలకు లోబడి నడుపుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అ సంబంధిత అధికారులు, దరఖాస్తుదారులు పాల్గొన్నారు.

సర్పంచ్‌లు ఉపాధి హామీ నిధులతో అభివృద్ధి పనులు చేపట్టాలి

భైంసాలో అవగాహన సదస్సులో పాల్గొన్న ఎమ్మెల్యే
తానూర్, మండలాల వారికి 134 కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులు అందజేత

ప్రజాపక్షం/భైంసా:ఎస్‌సి కార్పొరేషన్ ఆధ్వర్యంలో ముధోల్‌లో 35 మందికి కుట్టు మిషన్ల పంపిణీ. ముధోల్ లో ఇందిరమ్మ ఇల్లు ప్రారంభించిన ఎమ్మెల్యే వానలుపాడ్ గ్రామంలో గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే సర్పంచ్ లు ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామాల్లో మరింత అభివృద్ధి చేయాలని ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ సూచించారు. భైంసా లోని సురులోక్ గార్డెన్స్ లో నియోజకవర్గంలోని సర్పంచ్ లు సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించిన సందర్భంగా ఆయన మాట్లాడారు.ఎల్ ని నో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు తలెత్తున నేపథ్యంలో భూగర్భ జలాలు పెరిగేలా కృషి చేయాలఅన్నారు.

134 మందికి కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల:
నియోజకవర్గ కేంద్రంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తానుర్, ముధోల్‌కు చెందిన 134 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ అందజేశారు. దసరా పండుగ నేపథ్యంలో అన్ని మండలాల్లో చెక్కులను అందించడం జరుగుతుందన్నారు. కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకాలు పేద ప్రజలకు ఎంతో ఉపయోగపడతాయన్నారు.

35 మంది మహిళలకు కుట్టు మిషన్ల పంపిణీ :
ఎస్సీ కార్పొరేషన్ ద్వారా ముధోల్ మండల కేంద్రంలో 35 మంది మహిళలకు కుట్టుమిషన్లను ఎమ్మెల్యే పటేల్ అందజేశారు. శిక్షణ పొందిన మహిళలు స్వయం ఉపాధి పొందాలని సూచించారు.

ఇందిరమ్మ ఇల్లు ప్రారంభం :
ముధోల్ మండల కేంద్రానికి చెందిన గాయక్ వాడ్ జల్బ ఇందిరమ్మ ఇంటిని ఎమ్మెల్యే ప్రారంభించారు. అర్హులందరికీ దసల వారీగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయిస్తానన్నారు.

వానల్ పాడ్ గ్రామంలో గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే:
బైంసా మండలంలోని వానల్ పాడ్ గ్రామంలో ఆనందరావు పటేల్ కు చెందిన నూతన గృహప్రవేశ కార్యక్రమంలో ఎమ్మెల్యే పటేల్ పాల్గొన్నారు. అన్ని కార్యక్రమాల్లో సర్పంచ్‌లు,మాజీ ప్రజా ప్రతినిధులు,నాయకులు పాల్గొన్నారు.

రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

కలెక్టర్ కుమార్ దీపక్

ప్రజాపక్షం/మంచిర్యాల:ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కలెక్టర్ కుమార్ దీపక్ ఆదేశించారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని కాలేజ్ రోడ్డులో గల ప్రభుత్వ మాతా శిశు సంరక్షణ కేంద్రాన్ని (ఎంసిహెచ్) ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని ఐసియు, చిన్నారుల విభాగం, పడకలు, ఏసిల పనితీరు, రిజిస్టర్లు, పరిసరాల పరిశుభ్రతను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గర్భిణులు, బాలింతలు, నవజాత శిశువులకు నాణ్యమైన చికిత్స అందించాలని వైద్యాధికారులకు సూచించారు. చికిత్స పొందుతున్న చిన్నారుల ఆరోగ్య పరిస్థితి, అందుతున్న సేవలపై తల్లిదండ్రులను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో అవసరమైన మందులు నిరంతరం అందుబాటులో ఉంచాలని, వైద్యులు, సిబ్బంది సమయపాలన పాటిస్తూ విధుల్లో ఉండాలన్నారు. ఆసుపత్రికి అవసరమైన వైద్య పరికరాలు, అదనపు వసతులపై ప్రతిపాదనలు పంపితే నిధులు మంజూరు చేస్తామని తెలిపారు. మరమ్మతులు ఏవైనా ఉంటే తక్షణమే పూర్తి చేయించాలన్నారు. ఆసుపత్రి ప్రాంగణంలో మద్యం తాగి వచ్చి గొడవలు చేసే వారిపై నిఘా ఉంచాలని, అలాంటి ఘటనలు జరిగితే పోలీసులకు సమాచారం ఇవ్వాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ అశోక్ కుమార్, ఆర్ఎంఒ డాక్టర్ శ్రీధర్, వైద్యాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

బతుకమ్మ పండుగ ఔన్నత్యాన్ని భావితరాలకు తెలియజేయాలి

ప్రజాపక్షం/మెదక్ : మెదక్ జిల్లా సమీకృత కలెక్టరేట్‌లో జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. రంగురంగుల పూలతో అందంగా పేర్చిన బతుకమ్మలతో మహిళా ఉద్యోగులు, మహిళా సంఘాల సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆటపాటలతో సందడి చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్, అదనపు కలెక్టర్ నగేష్ గౌరీ మాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ పూలను దైవాలుగా కొలుస్తూ ప్రకృతిని ఆరాధించే బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. బతుకమ్మ, బోనాల పండుగల విశిష్టతను భావితరాలకు తెలియజేయాలని సూచించారు. ఈ వేడుకల్లో నిర్వహించిన బతుకమ్మల అలంకరణ పోటీల్లో డిఆర్‌డిఒ శాఖ బతుకమ్మకు ప్రథమ స్థానం, జిల్లా సంక్షేమ శాఖ బతుకమ్మకు ద్వితీయ స్థానం లభించింది. కార్యక్రమంలో జిల్లా అధికారులు, మహిళా ఉద్యోగులు, ఐకెపి, మెప్మా మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

పంటల కొనుగోలులో పారదర్శకత పాటించాలి

భైంసా మార్కెట్ యార్డును ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్

ప్రజాపక్షం/నిర్మల్‌రూరల్: పంటల కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా నిర్వహిస్తూ, రైతులకు ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర పక్కాగా అందేలా చర్యలు తీసుకోవాలని నిర్మల్ జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. శుక్రవారం భైంసా పట్టణంలోని మార్కెట్ యార్డును కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. కొనుగోలు కేంద్రాలకు వచ్చే రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించాలని స్పష్టం చేశారు.ఈ సందర్భంగా ధాన్యం తూకం విధానం, రైతులకు అందుతున్న వసతులపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. తూకంలో ఎలాంటి అవకతవకలు జరగడానికి వీల్లేదని, రైతులకు నష్టం కలిగిస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. అనంతరం మార్కెట్‌కు వచ్చిన రైతులతో స్వయంగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ తనిఖీలో తహసీల్దార్ శశిభూషణ్, ఇతర అధికారులు పాల్గొన్నారు. మరోవైపు, వర్షాకాలంలో రైతులు పండించిన పంటలకు సరైన మద్దతు ధర లభించేలా యంత్రాంగం నిరంతరం అందుబాటులో ఉంటుందని కలెక్టర్ హామీ ఇచ్చారు. తేమ శాతం, నాణ్యతా ప్రమాణాల విషయంలో రైతులకు ముందే అవగాహన కల్పించి, దళారుల ప్రమేయం లేకుండా నేరుగా విక్రయాలు జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.

జనగణన సిబ్బందికి శిక్షణ : ఇక జిల్లా ప్రణాళిక శాఖ ఆధ్వర్యంలో భారత జనాభా గణన 2027కు సంబంధించి కలెక్టరేట్ సమావేశ మందిరంలో మున్సిపాలిటీ, తహసీల్దార్ కార్యాలయాల చార్జ్ క్లర్క్‌లు,టెక్నికల్ అసిస్టెంట్లకు రెండవ దశ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. జనగణన ప్రక్రియపై సిబ్బందికి పూర్తి అవగాహన ఉండాలని, ఎలాంటి లోటుపాట్లు లేకుండా బాధ్యతాయుతంగా పనిచేయాలని అధికారులు సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రణాళిక అధికారి గంగారెడ్డి,డైరెక్టరేట్ ఆఫ్ సెన్సస్ ఆపరేషన్ తెలంగాణ ప్రతినిధి డి.వి. రమణ ,ఇతర అధికారులు పాల్గొన్నారు.

విద్య, సంప్రదాయాలకు పెద్దపీట

మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్

ప్రజాపక్షం/పటాన్‌చెరు:గౌడ జాతి విద్యార్థులు విద్యలో రాణించి ఉన్నత స్థాయికి ఎదగాలని రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్ ఆకాంక్షించారు. విద్యకు ప్రాదాన్యత ఇస్తూనే తమ పూర్వీకుల నుంచి వస్తున్న సంప్రదాయాలు సంస్కృతిని కాపాడుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా శుక్రవారం పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ తో కలిసి మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ముఖ్య అతిథితావిచ్చేసి నందిగామలో గౌడ్ హస్టల్‌ను ప్రారంభించారు. విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించి సమాజ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపు నిచ్చారు. గౌడ విద్యార్థులకు విద్యా అవకాశాలు మెరుగు పరచడంతో పాటు ,వారు తమ లక్ష్యాలను చేరుకునేందుకు అవసరమైన వసతులు కల్పించడం ఎంతో ముఖ్యమని మంత్రి అన్నారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత ఉద్యోగాలు ఉన్నత పదవులు సాధించాలని తమ కుటుంబాలకు సమాజానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. విద్యార్థులకు వసతి సౌకర్యాలు, కల్పించడంలో హాస్టళ్లు కీలక పాత్ర పోషిస్తాయని ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చి చదువుకునే విద్యార్థులకు ఇవి ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని అన్నారు. గౌడ సమాజం విద్య ,సామాజిక అభివృద్ధి ప్రాదాన్యత నిస్తు ముందుకు సాగాలని మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, పిలుపు నిచ్చారు. యువత విద్యతోపాటు తమ సంస్కృతి సంప్రదాయాల పట్ల అవగాహన కలిగి ఉండాలని సూచించారు. గౌడ విద్యార్థులకు మెరుగైన విద్యా అవకాశాలు అందుబాటులో రావడం ద్వారా వారు భవిష్యత్తులో అన్ని రంగాల్లో రాణించేందుకు అవకాశం ఉంటుందని ఈ సందర్భగా పేర్కొన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన వైద్యం అందేలా చర్యలు

• ప్రజల్లో ప్రభుత్వ వైద్యంపై నమ్మకం పెంచాలి • అగ్నిప్రమాద నివారణ వ్యవస్థ ఉండాలి: జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా

ప్రజాపక్షం/నిర్మల్/భైంసా:ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుతున్నాయన్న నమ్మకం కలిగేలా అధికారులు, వైద్యులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా ఆదేశించారు.శుక్రవారం భైంసా పట్టణంలోని ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రిని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలో పనిచేస్తున్న వైద్యులు, సిబ్బంది వివరాలతో పాటు ప్రతిరోజూ నమోదయ్యే ఓపీ,ఇన్ పేషెంట్ విభాగంలో చికిత్స పొందుతున్న రోగుల సంఖ్య, అందిస్తున్న వైద్య సేవలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. వైద్యులు, సిబ్బంది నిర్ణీత సమయానికి విధులకు హాజరై రోగులకు నిరంతరాయంగా సేవలు అందించాలని సూచించారు.ఆసుపత్రి నిర్వహణకు సంబంధించిన రిజిస్టర్లు,రికార్డులను పరిశీలించిన కలెక్టర్, అన్ని వివరాలను పారదర్శకంగా నమోదు చేయాలని ఆదేశించారు. డయాలసిస్ కేంద్రం,నవజాత శిశువుల విభాగం, రక్త పరీక్షల గది, మందుల గదితో పాటు ఇతర విభాగాలను పరిశీలించారు.ఆయా విభాగాలకు వచ్చే రోగులకు మెరుగైన వైద్యం అందించడంతో పాటు అవసరమైన రోగ నిర్ధారణ పరీక్షలను సకాలంలో నిర్వహించాలని సూచించారు.ఆసుపత్రికి వచ్చే రోగులకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలని కలెక్టర్ ఆదేశించారు.ఆసుపత్రి పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు.ఈ సందర్భంగా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులతో కలెక్టర్ నేరుగా మాట్లాడి వైద్య సేవలు, మందులు, ఇతర సౌకర్యాలపై ఆరా తీశారు.ఆసుపత్రిలో పటిష్టమైన అగ్నిప్రమాద నివారణ వ్యవస్థ అందుబాటులో ఉండాలని కలెక్టర్ స్పష్టం చేశారు. అగ్నిమాపక పరికరాలను పరిశీలించి, వాటి పనితీరు, గడువు తేదీలను ఎప్పటికప్పుడు తనిఖీ చేయాలని ఆదేశించారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఆసుపత్రిలో 24 గంటలూ సీసీ కెమెరాలు పనిచేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ తనిఖీలో డీసీహెచ్ఎస్ కాశీనాథ్, తహసీల్దార్ శశిభూషణ్, మున్సిపల్ కమిషనర్ సంతోష్, ఇతర అధికారులు, వైద్యులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

బాసరలో భక్తులకు పటిష్ఠ భద్రత

ఏర్పాట్లను స్వయంగా పర్యవేక్షించిన ఎస్‌పి జ

యాసంగిలో వరి సాగు చేయొద్దు

- 17 మండలాల్లో కరువు ప్రభావం
- తాగునీరు, పశువుల అవసరాలకే ప్రాధాన్యం
- పట్టభద్రుల నమోదుకు నవంబర్ ఆరు తుది గడువు
- మీడియా సమావేశంలో కలెక్టర్

ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ : ఖమ్మం జిల్లాలో నెల కొన్న ఎల్‌నినో పరిస్థితుల నేపథ్యంలో రైతులు యాసంగి సీజన్‌లో వరి సాగు చేయకుండా చిరు ధాన్యాలు, పప్పు ధాన్యాలు తదితర ఆరుతడి పంటలు సాగు చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ సూచించారు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న నీటిని త్రాగునీరు, పశు అవసరాల కొరకు వినియోగించడం జరుగుతుందని, ప్రాజెక్టులు, రిజర్వాయర్లు, చెరువుల నుంచి సాగునీటి విడుదల ఉండదని కలెక్టర్ తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో కలెక్టర్ దివాకర టిఎస్, సిపి సునీల్ దత్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాసరెడ్డి లతో కలిసి ఎల్‌నినో ప్రభావం, ఎస్ఐఆర్ 2026, పట్టభద్రుల ఎంఎల్‌సి ఓటరు నమోదు కార్యక్రమాలపై మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో ముందస్తుగానే రైతులకు అవగాహన కల్పిస్తూ ప్రత్యామ్నాయ పంటల సాగు వైపు ప్రోత్సహిస్తున్నామన్నారు. జిల్లాలో 17 మండలాల్లో సాధారణం కంటే 20 శాతం తక్కువ వర్షాపాతం నమోదైందని, కరువు ప్రభావిత ప్రాంతాలను గుర్తించి ప్రభుత్వానికి ప్రతిపాదనలు సమర్పించినట్లు తెలిపారు. ప్రాథమిక అంచనాల ప్రకారం 17 మండలాల్లో కరువు పరిస్థితులు ఉండవచ్చునని గుర్తించామని వీటిలో 10 మండలాల్లో తీవ్ర కరువు, ఏడు మండలాల్లో సాధారణ కరువు పరిస్థితులు ఉంటాయన్నారు. కామేపల్లి, ఎర్రుపాలెం, సత్తుపల్లి, ఏన్కూరు మండలాల్లో భూగర్భ జలాలు ఐదు నుంచి 10 మీటర్ల లోతుకు పడిపోయాయన్నారు. గత వానాకాలంతో పోలిస్తే ఈ ఏడాది జిల్లాలో వరి సాగు విస్తీర్ణం 90వేల ఎకరాల వరకు తగ్గిందన్నారు. యాసంగిలో రైతులు వరి సాగుకు దూరంగా ఉండాలని అవగాహన కల్పించినట్లు తెలిపారు. తక్కువ నీటితో పండే ఆరుతడి పంటలను సాగు చేయాలన్నారు. కరువు పరిస్థితుల్లో ఉపాధి కల్పించేందుకు ఉపాధి హామీ పథకం క్రింద అవసరమైన పనులను మంజూరు చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని కలెక్టర్ తెలిపారు. విబి జీ రాంజీ పథకం క్రింద భూగర్భ జలాల పెంపుకు ఫామ్ పాండ్లు, ఇంకుడు గుంటలు, సామూహిక నీటి సంరక్షణ నిర్మాణాలు, వర్షపు నీటి సంరక్షణ గుంటలు పెద్ద ఎత్తున ఏర్పాటు చేయాలని సూచించారు. సీతారామ ఎత్తిపోతల పథకం ద్వారా గోదావరి జలాలను వినియోగించుకునే అవకాశం ఉన్నందున సత్తుపల్లి, వైరా ప్రాంతాల్లో సాధ్యమైనంత మేర చెరువులను నింపినట్లు తెలిపారు. పాలేరు రిజర్వాయర్‌లోకి వచ్చిన అదనపు నీటిని భక్త రామదాసు, ఇతర ఎత్తిపతోల పథకం ద్వారా చెరువులను నింపినట్లు తెలిపారు. నీటిపారుదల, వ్యవసాయ శాఖల సమన్వయంతో అందుబాటులో ఉన్న నీటిని జాగ్రత్తగా వినియోగించుకునేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. జిల్లాలో పశువులకు అవసరమైన నీరు పశు గ్రాసం అందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. విద్యుత్ డిమాండ్‌ను గతేడాదితో పోలిస్తే పెరిగిందన్నారు. జిల్లాలో గుర్తించిన అనమాలిస్, నో మ్యాపింగ్ ఓటర్లకు సంబంధించి మొత్తం 174519 మందికి నోటీసులు జారీ చేసినట్లు తెలిపారు. వీటిలో 1322 నోటీసుల పంపిణీ పెండింగ్‌లో ఉందన్నారు. 1.60 లక్షల మంది ఓటర్లకు నిబంధనల ప్రకారం విచారణ ప్రక్రియ నిర్వహించామన్నారు. 144206 మందిని తుది ఓటరు జాబితాలో చేర్చేందుకు అర్హులుగా గుర్తించినట్లు తెలిపారు. నల్గొండ, వరంగల్, ఖమ్మం పట్టభద్రుల ఎంఎల్‌సికి సంబంధించి గత ఎన్నికల్లో మొత్తం 83879 మంది ఓటర్లు నమోదయ్యారని ఈసారి రెండు లక్షల మంది పట్టభద్రులను ఓటర్లుగా నమోదు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. పట్టభద్రుల ఓటరు నమోదుకు నవంబర్ ఆరు తుది గడువు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల జిల్లా అధికారులు, మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

ప్రసాదరావుకు పరామర్శ

-పరామర్శించిన సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల

ప్రజాపక్షం/బోనకల్: మండలంలోని ముష్టికుంట్ల గ్రామానికి చెందిన సిపిఐ సీనియర్ సభ్యులు బోళ్ల ప్రసాదరావు ఇటీవల ప్రమాదానికి గురై తొంటి ఎముక ఫ్రాక్చర్ కావడంతో హైదరాబాద్‌లోని ఓ ప్రవేట్ ఆసుపత్రిలో కుటుంబసభ్యులు శస్త్రచికిత్స చేయించారు. స్వగృహానికి చేరుకున్న ప్రసాదరావును సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్‌రెడ్డి పరామర్శించి, ఆరోగ్య వివరాలను అడిగి తెలుసుకున్నారు. పరామర్శించిన వారిలో ఆయన వెంట సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు, జిల్లా సమితి సభ్యులు తూము రోషన్‌కుమార్, మండల నాయకులు ఆకెన పవన్, యర్రగందుల యాదగిరి, శాఖ కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశ్వర్లు, కొంగర భాస్కరరావు, బోయినపల్లి బసవయ్య, లెనిన్, విశాలాంధ్ర తదతరులున్నారు.

సమాజంలో సుఖశాంతులు వెల్లివిరియాలి

- భక్తిభావంతో పాటు సేవా దృక్పథం అలవర్చుకోవాలి
- అన్నదానం అత్యంత పవిత్రమైంది • ఎమ్మెల్యే కూనంనేని



ప్రజాపక్షం/భద్రాద్రికొత్తగూడెం : సమాజంలో సుఖశాంతులు వెల్లివిరియాలని, ప్రజలంతా సుఖసంతోషాలతో జీవించాలని కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ఆకాంక్షించారు. దేవిశరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా పట్టణ పరిధిలోని గాజులరాజం బస్తీ నెహ్రూబస్తీ తదితర ప్రాంతాల్లో ఉత్సవ కమిటీలు ప్రతిష్టించిన దుర్గాదేవి అమ్మవారి మండపాలను శుక్రవారం ఆయన సందర్శించి ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం మహాఅన్నదాన కార్యక్రమాలను ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా దసరా ఉత్సవాలను ఘనంగా జరుపుకుంటారని చెప్పారు. ప్రజలంతా సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. పేదలకు ఆకలి తీర్చే అన్నదాన కార్యక్రమాలు నిర్వహించడం అత్యంత అభినందనీయమని ఉత్సవ కమిటీలను కొనియాడారు. బస్తీల్లో ఉత్సవాలు విజయవంతంగా నిర్వహిస్తున్న కమిటీలు ఐఖ్యమత్యంతో ముందుకు సాగాలన్నారు. సమాజంలో అసమానతలు తొలగి సర్వజనుల సంక్షేమం వర్ధిల్లాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమాల్లో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కే సాబీర్ పాషా, కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్ కార్పొరేటర్లు నాయకులు గడ్డం శాంతిప్రియ, దాసరి శ్రీనివాస్, బోయిన విజయ్ కుమార్ గడ్డం రాజయ్య ప్రభాకర్ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించాలి

- తలసరి ఆదాయం రూ.10లక్షలకు పెంచే లక్ష్యంతో కార్యాచరణ • కలెక్టర్ దివాకర టిఎస్

ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ : 2033 నాటికి విశాలమైన ఆర్థిక వ్యవస్థ, మెరుగైన ఆదాయం, పేదరిక నిర్మూలన, సుసంపన్నమైన భవిష్యత్తు దిశగా ఖమ్మం అభివృద్ధి తీర్చిదిద్దేలా ప్రణాళికలు రూపొందించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ పి. శ్రీజ, ట్రైనీ అసిస్టెంట్ కలెక్టర్ పారస్‌కుమార్ తో కలిసి జిల్లా అభివృద్ధి రూపకల్పనపై అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా బలోపేతం చేసే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో రూపొందించిన 2047 డాక్యుమెంట్‌కు అనుగుణంగా ఖమ్మం జిల్లా అభివృద్ధి ప్రణాళికను రూపొందించాలన్నారు. రాష్ట్ర సమగ్ర అభివృద్ధిలో భాగంగా ప్రతి జిల్లాకు ప్రత్యేక అభివృద్ధి ప్రణాళిక రూపొందించాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ ప్రణాళిక రూపకల్పనలో భాగంగా పదవి విరమణ పొందిన ఒక ఉన్నతాధికారిని ప్రభుత్వం నియమించిందని సమగ్ర అభివృద్ధి ప్రణాళిక తయారీకి పైలెట్ జిల్లాగా ఖమ్మంను ఎంపిక చేసిందన్నారు. ప్రస్తుతం జిల్లాలో 14.3 లక్షల జనాభా, ఐదులక్షల కుటుంబాలు ఉన్నాయని జిల్లాలో యేటా సుమారు రూ. 52వేల కోట్ల ఆర్థిక కార్యకలాపాలు జరుగుతున్నాయన్నారు. తలసరి ఆదాయం సుమారు రూ.3.3 లక్షలుగా ఉందని దీనిని 2028 నాటికి ఐదు లక్షలకు, 2033 నాటికి రూ.10లక్షలకు పెంచే లక్ష్యంతో శాఖల వారీగా కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలన్నారు. జిల్లాలో వ్యవసాయ ఉత్పాదకత పెంపుతో పాటు ఆహార శుద్ధి కేంద్రాలు, మార్కెటింగ్ అవకాశాలను మెరుగుపర్చాలని చివరి ఆయకట్టు వరకు సాగునీటిని అందించేలా చర్యలు చేపట్టాలని సూచించారు. జిల్లాను లాజిస్టిక్స్ హబ్‌గా తీర్చిదిద్దడంతో పాటు రవాణా, పర్యాటకం, సౌర విద్యుత్ రంగాలను విస్తరించాలని, వివిధ రంగాల అభివృద్ధి ప్రణాళికల రూపకల్పన కోసం ఎనిమిది నుంచి 10 ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయాలని, ప్రతి బృందం తమ క్షేత్రస్థాయి గణాంకాలు, బలాలు, అవకాశాలను విశ్లేషిస్తూ వచ్చే గురువారం కలెక్టరేట్‌లో సమగ్ర ప్రజంటేషన్ ఇవ్వాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశంలో వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

బోరు మోటార్‌కు మరమ్మతులు

ప్రజాపక్షం/ రఘునాథపాలెం : మండల పరిధిలోని వేపకుంట్ల గ్రామంలో తాగునీటి బోరు మోటార్‌కు మరమ్మతులు నిర్వహించారు. శుక్రవారం సర్పంచ్ పొట్లపల్లి రమాదేవి రాజా ఆధ్వర్యంలో గ్రామంలో ప్రధాన తాగునీటి వనరుగా ఉన్న బోరు మోటార్‌కు మరమ్మతులు నిర్వహించారు. బోరు మోటార్ చెడి పోయిన విషయాన్ని గ్రామస్తులు సర్పంచ్ దృష్టికి తీసుకు రావడంతో తక్షణమే స్పందించి తాగునీటికి ఇబ్బందులు లేకుండా ఉండేందుకు మరమ్మతులు నిర్వహించారు. ఈ బోరు ద్వారానే గ్రామంలోని ప్రజలంతా తాగునీటి కోసం, ఈ గ్రామం మీదుగా రాకపోకలు సాగించే ప్రయాణికులు కూడా ఈ నీటినే ఉపయోగిస్తున్నారు. సమస్యను గుర్తించి తాగునీటి ఎద్దడి లేకుండా ఉండేందుకు వెంటనే స్పందించి మోటార్‌ను రిపేర్ చేయించిన సర్పంచ్‌కు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అశ్వని, పంచాయతీ సిబ్బంది శ్రీను, సందీప్, స్థానికులు పాల్గొన్నారు.

భద్రాద్రి వాసికి అమెరికాలో కాంస్య పతకం

ప్రజాపక్షం/భద్రాచలం : పట్టణంలోని సిటీ స్టైల్ జిమ్‌కు చెందిన జిమ్ క్రీడాకారుడు డివి శంకర్‌రావుకు అమెరికాలో జరిగిన వరల్డ్ పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్ షిప్ పోటీల్లో కాంస్య పతకం దక్కింది. 74 వయస్సు గల సీనియర్ అథ్లెటిక్ శంకర్ రావు గుండెకు జరిగిన బైపాస్ సర్జరీని సైతం లెక్కపెట్టకుండా సంకల్పబలంతో జాతీయ స్థాయిలో సత్తా చాటి ఇప్పుడు అంతర్జాతీయ స్థాయిలో మెరిశారు. ఈ సందర్భంగా ఆయనను పలువురు అభినందిస్తున్నారు. 74 ఏళ్ల ప్రాయంలో వయస్సు కేవలం ఒక సంఖ్యమాత్రమే అని ఆయన చాటి చెబుతున్నారని కొనియాడారు.

జూలూరుపాడు మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలి

- గోదారి జలాలతో చెరువులు, కుంటలు నింపాలి
- తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు చండ్ర నరేంద్ర కుమార్

ప్రజాపక్షం/జూలూరుపాడు: ఎల్నినో ప్రభావంతో ఏర్పడిన తీవ్ర వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో రైతాంగాన్ని అన్ని విధాలా ఆదుకోవాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా అధ్యక్షులు చండ్ర నరేంద్ర కుమార్ డిమాండ్ చేశారు. శుక్రవారం సిపిఐ మండల కార్యవర్గ సమావేశం సిరిపురపు వెంకటేశ్వర్లు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇప్పటికే రైతులు వేలాది రూపాయలు పెట్టుబడులు పెట్టారని దిగుబడి చేతికి వచ్చే పరిస్థితి లేదని ఈ పరిస్థితుల్లో ప్రభుత్వం ఆదుకోవాలని ఆయన కోరారు. గోదావరి జలాలతో చెరువులను నింపాలని, రైతులకు కరువు పరిహారం తక్షణమే ఇవ్వాలని కోరారు. రాష్ట్రంలో లోటు వర్షపాతం నమోదైన జిల్లాల్లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఒకటని అనేక మండలాల్లో తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయని ఆయన తెలిపారు. తక్షణం జూలూరుపాడు మండలాన్ని కరువు ప్రాంతంగా ప్రకటించి ఒక్కో ఎకరానికి పరిహారంగా రూ.30 వేలు అందించాలని ఆయన డిమాండ్ చేశారు. ఎల్ నినో ప్రభావం కారణంగా వర్షాలు లేకపోవడంతో చెరువులు, కుంటలు అడుగంటాయని భూగర్భ జల నీటిమట్టం కనిష్ట స్థాయికి చేరుకుంటుందన్నారు. ఈ పరిస్థితుల్లో రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవడంలో విఫలమైందని కనీసం చేతికి అందిన పంటలనైనా కాపాడేందుకు ప్రయత్నం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. జిల్లాలో గోదావరి జలాలను అందించే ప్రక్రియను తక్షణం పూర్తి చేయాలని ప్రస్తుత పరిస్థితుల్లో సాధ్యమైనంత మేరకు గోదావరి జలాలతో చెరువులు, కుంటలను నింపాలని ఆయన డిమాండ్ చేశారు. పొరుగు రాష్ట్రాలు ఇప్పటికే కరువు ప్రాంతాలుగా ప్రకటించి రైతాంగాన్ని ఆదుకునేందుకు చర్యలు చేపట్టాయని కానీ తెలంగాణ ప్రభుత్వం మాత్రం ఆ దిశగా ఆలోచన చేయడం లేదని విమర్శించారు. పత్తికి కనీస మద్దతు ధర 13,000 ఇవ్వాలని కోరారు. ప్రభుత్వం తక్షణమే నష్టపరిహారం ఇవ్వాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున రైతులను సమీకరించి ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో సీపీఐ మండల కార్యదర్శి గుండె పిన్ని వెంకటేశ్వర్లు, షేక్ నాగుల్ మీరా, ఎల్లంకి మధు, పోనేకంటి వెంకటేశ్వర్లు, గుండె పిన్ని మధు సుధన్ రావు, కంచర్ల రాఘవేంద్రరావు, వల మల్ల సామేలు హలవత్ బద్రు, కొండ వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

సీలింగ్ భూముల సర్వే పనులను పరిశీలించిన కలెక్టర్ అంకిత్

ప్రజాపక్షం/ఇల్లందు: మండల పరిధిలోని మామిడిగుండాల గ్రామ పంచాయితీ పరిధిలో కొనసాగుతున్న సీలింగ్ భూముల సమగ్ర సర్వే పనులను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అంకిత్ శుక్రవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. మామిడిగుండాల రెవెన్యూ పరిధిలోని భూముల విస్తీర్ణం, సర్వే వివరాలు, సీలింగ్ భూముల గుర్తింపు ప్రక్రియపై తహసీల్దార్, సర్వే అధికారులను అడిగి తెలుసుకున్నారు. సర్వే పనుల పురోగతిని సమీక్షించారు.

మారుమూల గ్రామాలకు మెరుగైన విద్యుత్ వెలుగులు

- ముసలిమడుగులో రూ 2.50కోట్లతో 33/11కేవీ సబ్ స్టేషన్
- నిర్మాణ పనులకు భూమి పూజ చేసిన ఎంఎల్ఏ పాయం

ప్రజాపక్షం/బూర్గంపాడు: మారుమూల గ్రామాలకు మెరుగైన విద్యుత్ సరఫరా అందించడంతో పాటు రైతులకు నాణ్యమైన విద్యుత్‌ను అందుబాటులోకి తీసుకురావడమే లక్ష్యంగా ముసలిమడుగు గ్రామ పంచాయితీలో రూ 2.50కోట్ల వ్యయంతో 33/11 కేవీ విద్యుత్ ఉపకేంద్రం నిర్మించనున్నారు. శుక్రవారం ఈ నిర్మాణ పనులకు పినపాక ఎంఎల్ఏ, ఎస్టీ సంక్షేమ కమిటీ ఛైర్మన్ పాయం వెంకటేశ్వర్లు భూమి పూజ చేశారు. ఈసందర్భంగా ఎంఎల్ఏ పాయం మాట్లాడుతూ కొత్త విద్యుత్ ఉపకేంద్రం అందుబాటులోకి వస్తే పరిసర గ్రామాల్లో విద్యుత్ సరఫరా సమస్యలు తగ్గడంతో పాటు వ్యవసాయానికి నాణ్యమైన విద్యుత్ అందుతుందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యమిస్తోందన్నారు. పినపాక నియోజకవర్గ అభివృద్ధికి సహకరిస్తున్న ముఖ్యమంత్రి ఏ రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి, విద్యుత్ శాఖ మంత్రి భట్టి విక్రమార్కకు కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి పోతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పూలపల్లి సుధాకర్‌రెడ్డి, కాంగ్రెస్ జిల్లా నాయకులు, మాజీ ఉప సర్పంచ్ పోతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, ఎస్సీ మహేందర్, విద్యుత్ శాఖ డీఈ జీవన్‌కుమార్, నిర్మాణ శాఖ డీఈ వెంకటేశ్వరరావు, ఏడీఈ నరసింహారావు, నిర్మాణ శాఖ ఏడీఈ మధు, ఏఈలు ఉపేందర్, వెంకటేశ్వరరావు, ఎంపీఓ రామకృష్ణ, ఎస్ఎల్ఐ సత్యనారాయణ, ఎల్ఐలు తొటమల్ల సురేష్, రమేష్, భాస్కర్, పంచాయితీ కార్యదర్శి ఎం వెంకట నాగిరెడ్డి, సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు, మాజీ ప్రజాప్రతినిధులు, యువజన నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

రైతాంగాన్ని ఆదుకోవాలి

- ఎఐకెఎస్ రాష్ట్ర అధ్యక్షుడు బాగం హేమంతరావు

ప్రజాపక్షం/చింతకాని : తీవ్ర వర్షాభావ పరిస్థితులతో ఖమ్మం జిల్లా రైతాంగం తీవ్రంగా నష్టపోయిందని తక్షణమే ప్రభుత్వం రైతాంగాన్ని ఆదుకోవాలని ఏఐకేఎస్ రాష్ట్ర అధ్యక్షుడు బాగం హేమంతరావు డిమాండ్ చేశారు. శుక్రవారం చింతకాని మండలం నాగిలిగొండ గ్రామంలో ఏఐకేఎస్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా బాగం మాట్లాడుతూ ఇప్పటికే రైతులు ఒక్కో ఎకరాకు వేలాది రూపాయలు పెట్టుబడి పెట్టారని పంట చేతికొచ్చే పరిస్థితి లేదని ఈ పరిస్థితుల్లో ప్రభుత్వం ఆదుకోవాలని ఆయన కోరారు. తక్షణం కరువు ప్రాంతంగా ప్రటించి సాగర్, గోదావరి జలాలతో చెరువులు, కుంటు నింపాలని ఆయన డిమాండ్ చేశారు. సన్న వడ్లకు ప్రస్తుత మార్కెట్ ధర ప్రకారం మద్దతు ధరను పెంచాలని , కౌలు రైతులను గుర్తించి తక్షణమే వారిని ఆదుకోవాలని డిమండ్ చేశారు. యూరియా యాప్‌ను రద్దుచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్‌రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు ఏపూరి రవీంద్రబాబు, ఏనుగు గాంధీ, నాయకులు పదిమల వెంకటనర్సయ్య, చాటల రమేష్, హరికొట్ల భారతమ్మ, ఏపూరి నరసయ్య, అరికొట్ల భాస్కర్, షేక్ హుస్సేన్, కోపెల జ్యోతి, శేషగిరి, పంది శేఖర్, పి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ బడులకు మహర్దశ

- పాఠశాలల అభివృద్ధికి రూ. 10.12 కోట్లు ఇవ్వండి • ఎర్త్ సైన్స్ యూనివర్సిటీకి రెగ్యులర్ విసి ని నియమించాలి • విద్యాశాఖ ముఖ్య కార్యదర్శికి మంత్రి తుమ్మల విజ్ఞప్తి

ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ : ప్రభుత్వ విద్యా రంగ బలోపేతమే లక్ష్యంగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చర్యలు చేపట్టారు. శుక్రవారం సచివాలయంలో విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి యోగి తారాణాతో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సమావేశమై కీలక అంశాలపై చర్చించారు. ఖమ్మం నియోజక వర్గ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి రూ. 10.12 కోట్లు నిధులు మంజూరు చేయాలని, కొత్తగూడెంలోని ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఖమ్మం నియోజక వర్గ పరిధిలోని ఖమ్మం అర్బన్ పరిధిలో ఎనిమిది పాఠశాలలు ఎన్నెస్సి కాలనీ, పాండురంగాపురం, రాజేంద్రనగర్, జి ఖమ్మం ఉన్నత పాఠశాల, బాలాజీనగర్, కూచవల్లీ, బాలపేట (వైఎస్ఆర్ కాలనీ), రజక వీధీ, రఘునాథపాలెం మండలంలోని వి. వెంకటాయపాలెం, జెడ్పిహెచ్ఎస్, ఎంపిపిఎస్, ఈర్లపుడి, పువ్వాడ నగర్, పాపటపల్లి, మంచుకొండ, కోయచలక పాఠశాలలో నూతన భవనాలు, మరమ్మతులు, డిజిటల్ బోధన పరికరాల కోసం రూ.10.12 కోట్లు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. దీని ద్వారా 2,988 మంది ఎస్సి, ఎస్టి, బిసి, బలహీన వర్గాల విద్యార్థులు చదువుతున్న ఈ పాఠశాలల్లో వసతులు మెరుగుపడడంతో పాటు కార్పొరేట్ స్థాయిలో అభ్యాసన సామర్థ్యం పెరుగుతుందని మంత్రి తెలిపారు. కొత్తగూడెంలోని డా॥ మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్స్ విశ్వవిద్యాలయానికి త్వరితగతిన రెగ్యులర్ ఉపకులపతి(వీసీ)ని నియమించాలని కోరారు. పూర్తి స్థాయిలో నాయకత్వం ఉంటేనే పరిశోధనలు, పరిపాలన వేగవంతం అవుతాయన్నారు. వర్సిటీలో కనీస మౌలిక వసతులు కల్పించడంతో పాటు నాన్ టీచింగ్, ఎంప్లాయిస్ అసోసియేషన్ ఇచ్చిన వినతి పత్రంపై దృష్టిసారించి ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని విద్యాశాఖ ముఖ్య కార్యదర్శికి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు విజ్ఞప్తి చేశారు.

జూనియర్ సివిల్ జడ్జిగా అనుదీప్ ఎంపిక

ప్రజాపక్షం/సత్తుపల్లి: పట్టణానికి చెందిన ప్రముఖ న్యాయవాది, దివంగత మంత్రి ప్రగడ వెంకట సత్యనారాయణ, రజనీకుమారి దంపతుల కుమారుడు మంత్రి ప్రగడ వెంకట బాల సాయి నరసింహ అనుదీప్ తెలంగాణ రాష్ట్ర జూనియర్ సివిల్ జడ్జిగా ఎంపికయ్యారు. గురువారం విడుదలైన ఫలితాల్లో ఆయన ఎంపికైనట్లు వెల్లడైంది. అనుదీప్ విజయంతో కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, సత్తుపట్టణ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

యశోదలో రోబోటిక్ లింబ్ సాల్వేజ్ చికిత్సలు

ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ : హైదరాబాద్ సోమాజిగూడ యశోద ఆసుపత్రిలో ఆధునాతన రోబోటిక్ లింబ్ సాల్వేజ్ చికిత్సలు అందుబాటులో ఉన్నాయని సీనియర్ కన్సల్టెంట్ ఆర్థోపెడిక్ సర్జన్ కిరణ్ కె రెడ్డి బాదం తెలిపారు. శుక్రవారం ఖమ్మం యశోద మెడికల్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో డాక్టర్ కిరణ్‌రెడ్డి బాదం మాట్లాడుతూ రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తికి నుజ్జు నుజ్జు అయిన కాళ్లను అత్యాధునీక రోబోటిక్ సాంకేతిక, లింబ్ సాల్వేజ్ రీ కనస్ట్రక్షన్స్ విధానంతో అవవయాన్ని పునర్ నిర్మించి సాధారణ స్థితికి తీసుకు వచ్చినట్లు ఆయన తెలిపారు. దేశంలో రోడ్డు ప్రమాదాలు తీవ్రమైన గాయాలకు ప్రధాన కారణంగా మారాయని, ఒకే సమయంలో శరీరంలో అనేక భాగాలు తీవ్రంగా దెబ్బతినే ఫాలీట్రామా కేసులు పెరిగిపోతున్నాయన్నారు. ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లో గతంలో వాటిని నయం చేయడం అసాధ్యమయ్యేదన్నారు. కానీ ఇప్పుడు యశోద ఆసుపత్రిలో తమ అధునాతన పునర్ నిర్మాణ పద్ధతుల ద్వారా విజయవంతంగా చికిత్సను అందిస్తున్నామన్నారు. ట్రామాకేర్‌తో పాటు రోబోటిక్ జాయింట్ రీప్లేస్‌మెంట్, ఎండోస్కోపిక్, స్పైన్ సర్జరీ విభాగాల్లోనూ కీలక విజయాలను సాధిస్తున్నామన్నారు. రోబోటిక్ విధానం వల్ల ఇంప్లాంట్ అమరికలో ఖచ్చితత్వం పెరిగి సహజ ఎముకకు నష్టం తగ్గడంతో పాటు రోగులు అతి తక్కువ నొప్పితో వేగంగా కోలుకుంటున్నారన్నారు. వెన్నుముక సమస్యలకు సంబంధించి కీహోల్, ఎండో స్కోపిక్ స్పైన్ విధానం ద్వారా శస్త్రచికిత్సలను అందిస్తున్నామన్నారు. రోగులు కొన్ని గంటల్లోనే ఈ విధానం ద్వారా నడవగలుగుతున్నారన్నారు. యశోద ఆసుపత్రిలో అల్ట్రా మినిమల్లీ ఇన్వెసివ్ విధానానికి ప్రాధాన్యతనిస్తున్నట్లు డాక్టర్ కిరణ్ కె రెడ్డి తెలిపారు. ప్రజలు ఇట్టి సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు.

కల్లాల్లోనే ఖతం.. పచ్చి వడ్లకు తెగ డిమాండ్

- ఆరబెట్టకముందే కొనేందుకు సిద్ధం
- సన్నాలకు పోటీ పడుతున్న ప్రైవేటు వ్యాపారులు • రైతులకు తగ్గనున్న శ్రమ
- ధాన్యం కొనుగోళ్లలో కొత్తట్రెండ్

ప్రజాపక్షం/భద్రాద్రికొత్తగూడెం: వానా కాలం ధాన్యంపై ప్రైవేటు వ్యాపారులు కన్నేశారు. ఎల్‌నినో ప్రభావంతో వరి దిగుబడి తగ్గుముఖం పట్టగా రాబోయే రోజుల్లో వర్షాభావ పరిస్థితులు కారణంగా పంటల దిగుబడిపై తీవ్ర ప్రభావం చూపే అవకాశ

బిజెపితో పొత్తుపై పునరాలోచించాలి

సిజెపి సభ్యులపై జెడి(యు) ఫిర్యాదు వెనక్కి తీసుకోవాలి

నితీశ్ కుమార్‌కు సందోశ్ కుమార్ లేఖ



న్యూఢిల్లీ: రాజ్యాంగ్యాన్ని సంస్థాగతంగా నిర్వీర్యం చేసేందుకు ప్రయత్నిస్తున్న బిజెపితో పొత్తు విషయంలో పునరాలోచన చేయాలని జెడి(యు) అధినేత నితీశ్ కుమార్‌ను సిపిఐ ఎంపి, పి.సందోశ్ కుమార్ కోరారు. ప్రజాస్వామ్యం, రాజ్యాంగబద్ధ స్వేచ్ఛల పరిరక్షణ కోసం పోరాడుతున్న శక్తులకు సైద్ధాంతిక సంఘీభావం, రాజకీయ ధైర్యం కల్పించడం అన్నది దేశంలోని ప్రస్తుత పరిస్థితుల్లో ఎంతో అవసరమన్నారు. నిబంధనలకు విరుద్ధంగా జంతర్ మంతర్‌లోకి ప్రవేశించారని ఆరోపిస్తూ కాక్రోచ్ జనతా పార్టీ (సిజెపి) నాయకులపై జెడి(యు) ఫిర్యాదు చేయడంపై ఆశ్చర్యం వ్యక్తంచేశారు. సిజెపి నాయకులపై ఫిర్యాదు ఉపసంహరించుకోవాలని కోరుతూ నితీశ్ కుమార్ ఆయన శుక్రవారం ఒక లేఖ రాశారు. విద్యార్థులు, యువత, రైతులు, మహిళలు, కార్మిక సంఘాలు, రాజకీయ పార్టీలు గతంలో అనేక సార్లు ప్రభుత్వాల నుంచి జవాబుదారీతనం డిమాండ్ చేస్తూ జంతర్ మంతర్ వేదికగా చరిత్రాత్మకంగా ఆందోళనలు చేపట్టడాన్ని సంతోశ్ కుమార్ గుర్తుచేశారు. సిఇసి జ్ఞానేశ్ కుమార్‌కు వ్యతిరేకంగా చేపట్టిన ఆందోళనపై కేంద్ర హోంమంత్రి అమిత్‌షా పరిధిలో పనిచేసే దిల్లీ పోలీసులు విరుచుపడ్డారని, నిరసనకారులతో దుర్మార్గంగా ప్రవర్తించారన్నారు. ఇదంతా వదిలేసి ఈనెల 12న జంతర్ మంతర్‌లోకి ప్రవేశించారంటూ సిజెపి నాయకులు, కార్యకర్తలపై జెడి(యు) ఫిర్యాదు చేయడం ఏమిటని నితీశ్‌ను ప్రశ్నించారు. 7, జంతర్ మంతర్ రోడ్డుకు ఉన్న ప్రాధాన్యతను సందోశ్ కుమార్ గుర్తుచేశారు. 1947 నుంచి 1969 వరకు అక్కడ కాంగ్రెస్ కేంద్ర కార్యాలయం ఉండేదని, కొన్ని దశాబ్దాల పాటు జెడి(యు)కూ అదే నిలయమన్నారు. జెడి(యు) తాజా చర్య ఆ పార్టీ ప్రజాస్వామ్య నిబద్ధతపై ప్రశ్నలకు తావిస్తున్నట్లు సందోశ్ కుమార్ తెలిపారు. శాంతియుత నిరసనపై నిరంకుశ చర్యలను తీవ్రంగా ఖండించారు. విద్యార్థులను కొట్టడం, రాజ్యసభ ఎంపీపై దాడి చేయడం, ఢిల్లీకి రైళ్ల రాకపోకలు నిలిపివేయడం వంటి చర్యలన్నీ అసంతృప్తి గళాల అణచివేతతో పాటు ప్రజాస్వామ్య వ్యవస్థల నిర్వీర్యానికి తీసుకున్న చర్యలేనని స్పష్టమైందన్నారు. 1970లో విద్యార్థి ఉద్యమంతో నితీశ్ కుమార్ మూడిపడి ఉండటాన్ని సందోశ్ కుమార్ ప్రస్తావించారు. ప్రజాస్వామ్య విలువలు, సిద్ధాంతాలకు కట్టుబడాలని నితీశ్‌కు సూచించారు. సిజెపిపై ఫిర్యాదులు ఉపసంహరించుకోవాలని జెడి(యు)ను ఆదేశించాలని, శాంతియుత నిరసనను నేరంగా ప్రకటించడాన్ని ప్రతిఘటించాలని సంతోశ్ కుమార్ కోరారు.

'ఎముకలు విరగ్గొట్టగలరు...సత్యాగ్రహాన్ని' కాదు

విద్యార్థులపై ఢిల్లీ పోలీసుల క్రూరత్వాన్ని ఆక్షేపించిన రాహుల్‌గాంధీ

న్యూఢిల్లీ : భద్రతా సిబ్బంది విద్యార్థి నిరసనకారులపై జరిపిన 'దాడి'పై ఎఫ్ఐఆర్ నమోదు చేయడానికి ఢిల్లీ పోలీసులు నిరాకరిస్తున్నారని లోక్‌సభలో ప్రతిపక్షనేత, కాంగ్రెస్ ముఖ్యనేత రాహుల్‌గాంధీ శుక్రవారం ఆరోపించారు. పోలీసులు 'ఎముకలు విరగ్గొట్టగలరు కానీ 'సత్యాగ్రహాన్ని' కాదు అని ఆయన నొక్కి చెప్పారు. రాహుల్‌గాంధీ మాట్లాడుతూ హోం మంత్రి అమిత్ షా ఢిల్లీ పోలీసుల క్రూరత్వాన్ని వదిలిపెట్టబోమని, బాధ్యులైన అధికారులపై కాంగ్రెస్ అన్నిరకాల చట్టపరమైన మార్గాలను అనుసరిస్తుందని హెచ్చరించారు. వీడియోతో పాటు ఉన్న ఒక పోస్ట్‌లో లోక్‌సభలో ప్రతిపక్షనేత ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. 'ఎస్ఐఆర్' ప్రక్రియలో అవకతవకలు జరిగాయని ఆరోపిస్తూ ప్రధాన ఎన్నికల కమిషనర్ (సిఇసి) జ్ఞానేశ్ కుమార్ వ్యతిరేకంగా ఇటీవల జరిగిన నిరసనల సందర్భంగా గాయపడిన విద్యార్థి విభాగం ఎన్ఎస్‌యుఐకి చెందిన విద్యార్థులు సహా కొంతమంది విద్యార్థులతో ఆయన ఇటీవల జరిపిన సంభాషణ సంబంధిత వీడియో పోస్ట్‌లో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ నాయకుడు రాహుల్‌గాంధీ బుధవారం ఇక్కడ 10 జన్‌పథ్‌లోని సోనియాగాంధీ నివాసంలో వారిని కలిశారు. విద్యార్థులపై దాడి ఘటనపై ఎఫ్ఐఆర్ నమోదు చేయడానికి పోలీసులు నిరాకరిస్తున్నారు. కేరళకు చెందిన అతిరా, రాజస్థాన్‌కు రితుతో పాటు పలువురిపై ఢిల్లీ పోలీసులు దాడి చేశారు. నేను హోం మంత్రి రమేష్ చెన్నితాల, రాజస్థాన్ పిసిసి అధ్యక్షుడు గోవింద్ సింగ్ దోటాస్రాలతో మాట్లాడాను. కేరళలో ఇప్పటికే జీరో ఎఫ్ఐఆర్ నమోదు అయిందని రాహుల్‌గాంధీ తన పోస్ట్‌లో పేర్కొన్నారు. 'కేరళలో, రాజస్థాన్‌లో కోర్టులలో బాధ్యులైన అధికారులపై మేం ప్రతీ చట్టపరమైన మార్గాన్ని అనుసరిస్తాం. అమిత్‌షా ఢిల్లీ పోలీసుల క్రూరత్వాన్ని వదిలిపెట్టబోం' అని ఆయన అన్నారు.1930లో ధరాసనలో సరోజినీ నాయుడు నిరాయుధ సత్యాగ్రహానికి నాయకత్వం వహించి, పోలీసుల లాఠీలను ఎదుర్కొన్నారని రాహుల్ గాంధీ చెప్పారు. వారిలో ఒక్కరు కూడా చేయి ఎత్తలేదు. ప్రపంచం చూస్తూ ఉండిపోయింది. పోలీసులు ఎముకలు విరగ్గొట్టగలరు. కానీ, సత్యాగ్రహాన్ని విచ్ఛిన్నం చేయలేరు. యువత, ముఖ్యంగా యువతులు నిర్భయంగా, ధృఢ సంకల్పంతో, ఐక్యంగా ఉన్నారు. మన ప్రజాస్వామ్యం కోసం వారు నిలబడుతున్నారు. నేను వారికి మద్దతుగా నిలుస్తాను' అని గాంధీ చెప్పారు. బుధవారం విద్యార్థులను కలిసిన అనంతరం రాహుల్ గాంధీ మాట్లాడుతూ నిరసన చేస్తున్న విద్యార్థులు దేశ గొంతుక అని, వారికి అడ్డురావద్దని ప్రధానమంత్రి నరేంద్రమోదీని కోరారు.

భారత అధికారులతో రూబియో భేటీ..ప్రభుత్వంపై రాహుల్ ప్రశ్నలు

వచ్చే వారం ముంబయిలో భారత ప్రభుత్వ అధికారులతో అమెరికా విదేశాంగ కార్యదర్శి మార్కో రూబియో జరపనున్న సమావేశంపై ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ శుక్రవారం ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఈ విషయంపై విదేశాంగ మంత్రిత్వ శాఖ అధికారులు గందరగోళంలో ఉన్నారని ఆయన ఆరోపించారు. ఈ విషయంపై ప్రధాని నరేంద్ర మోదీ వివరణ ఇవ్వాల్సి ఉంటుందన్నారు. రూబియో ముంబయిలో భారత ప్రభుత్వ అధికారులను కలుస్తారని, ఆ సమావేశంలో మంత్రి డాక్టర్ ఎస్. జైశంకర్ కూడా ఉంటారని తాము ఆశిస్తున్నామని అమెరికా రాయబారి సెర్గియో గోర్ చెప్పిన మరుసటి రోజున రాహుల్ ఈ వ్యాఖ్యలు వచ్చాయి.వచ్చే వారం భారత్‌లో పర్యటించనున్న రూబియో, గుజరాత్‌లోని జామ్‌నగర్‌లో ఉన్న రిలయన్స్ యూనిట్‌ను సందర్శించి, ఆ తర్వాత ముంబయిలో విదేశాంగ మంత్రిత్వ శాఖ అధికారులను కలుస్తారు. రూబియో భారత పర్యటనపై కాంగ్రెస్ గురువారం మోదీ ప్రభుత్వాన్ని విమర్శించింది. ముంబయిలో అమెరికా నాయకుడితో విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ జరుపుతున్న సమావేశంపై విదేశాంగ మంత్రిత్వ శాఖ ఎందుకు మౌనంగా ఉందని ప్రశ్నించింది. రూబియో ముంబయి పర్యటనకు సంబంధించి గోర్ మరిన్ని వివరాలు వెల్లడించడంలో ఆశ్చర్యం లేదని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరామ్ రమేష్ అన్నారు. 'రూబియో ముంబయిలో భారత ప్రభుత్వ అధికారులను కలుస్తారని ఆయన చెప్పడంలో కూడా పూర్తిగా ఆశ్చర్యం లేదు. కానీ మంత్రి డాక్టర్ జైశంకర్ ఇతర వ్యక్తులతో పాటు అక్కడ మాతో చేరతారని ఆశిస్తున్నామని ఆయన చేసిన ప్రకటన చాలా అసాధారణంగా ఉంది' అని రమేశ్ ఎక్స్‌లో పోస్టు చేశారు. భారత విదేశాంగ మంత్రి సమావేశాల ప్రకటనను విదేశాంగ మంత్రిత్వ శాఖ అధికార ప్రతినిధి కాకుండా వేరొకరికి ఎప్పటి నుంచి అప్పగించారని రమేష్ ప్రశ్నించారు.

భర్తను హతమార్చి పాముకాటుగా చిత్రీకరించిన

భార్య, ప్రియుడికి మరణశిక్ష!

లక్నో: భర్తను హత్య చేసిన భార్యకు, ఆమె ప్రియుడికి జిల్లా కోర్టు మరణశిక్ష విధించింది. ఈ మేరకు శుక్రవారం ఉత్తరప్రదేశ్‌లోని మీరట్ జిల్లా కోర్టులో అడిషనల్ జడ్జి 12 అయిన జైవీర్ సింగ్ నగర్ శిక్ష ఖరారు చేశారు. ఉత్తర ప్రదేశ్, మీరట్‌లో ఈ తరహా శిక్ష ఖరారు కావడం రెండు రోజుల్లో ఇది రెండోది. మొదటి కేసులో కూడా భర్తను హత్య చేసినందుకు భార్య, ఆమె ప్రియుడికి మరణశిక్ష విధించింది మీరట్ జిల్లా కోర్టు. తాజా కేసులో మృతుడు అమిత్ కశ్యప్ కాగా.. అతడిని భార్య రవిత, ఆమె ప్రియుడు అమర్‌దీప్ కలిసి హత్య చేశారు. గత ఏడాది ఏప్రిల్ 17న అమిత్ కశ్యప్‌ను అతడి భార్య రవిత, ఆమె ప్రియుడు అమర్‌దీప్ కలిసి గొంతు నులిమి హత్య చేశారు. అనంతరం అతడిని పాము కరవడం వల్లే చనిపోయాడని నమ్మించారు. ఈ విషయం అందరూ నమ్మేలా బెడ్ పక్కన ఒక పామును కూడా వదిలిపెట్టారు. అయితే, అతడు పాముకాటు వల్ల చావలేదని పోస్టుమార్టంలో తేలింది. అతడి ఒంటిపై పాము కాటు గాయాల్లేవని వైద్యులు అన్నారు. గొంతు నులమడం వల్లే అతడు మరణించాడని కూడా వైద్యులు ధృవీకరించారు. దీంతో పోలీసులు హత్య కేసుగా నమోదు చేసి విచారణ జరపగా.. రవిత, అమర్‌దీప్ వ్యవహారం బయటపడింది. వారే హత్య చేసినట్లుగా తేలింది. దీనిపై స్థానిక జిల్లా అడిషన్ కోర్టు12లో విచారణ జరిగింది. దీనిపై విచారణ జరిపిన పోలీసులు 60 రోజుల్లోనే చార్జిషీటు దాఖలు చేశారు. ఇంతకాలం కోర్టులో విచారణ జరగగా.. పలువురు సాక్షులను విచారించి, ఇద్దరూ హత్యకు పాల్పడ్డట్లు గుర్తించారు. దీనిపై శుక్రవారం కోర్టు తీర్పు వెల్లడించింది. నిందితులు ఇద్దరూ వేర్వేరు జైళ్ల నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా విచారణలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జడ్జి వారి నేరం, శిక్ష గురించి ప్రశ్నించారు. తాము చేసిన పనికి పశ్చాత్తాప పడుతున్నామని చెప్పారు. కోర్టు ఏ శిక్ష వేసినా చట్టపరంగా అనుభవించడానికి తాను సిద్ధమేనని రవిత తెలిపింది. తనకు ముగ్గురు పిల్లలు ఉన్నారని, వారి బాధ్యతను ఇతరులు చూసుకుంటారని కోర్టుకు తెలిపింది. అమర్‌దీప్ మాత్రం తనకు వృద్ధ తల్లిదండ్రులు ఉన్నారని, వారి సంక్షేమం చూసుకునే విషయంలో ఇబ్బంది రాకుండా చూడాలని విజ్ఞప్తి చేశాడు. అనంతరం ఇద్దరూ కన్నీళ్లు పెట్టుకున్నారు. అనంతరం వారికి మరణశిక్ష విధిస్తూ కోర్టు తీర్పు వెల్లడించింది. రెండు రోజుల క్రితమే మీరట్, బ్లూ డ్రమ్ మర్డర్ కేసులో నిందితులు రస్తోగి, ఆమె ప్రియుడు సాహిల్ శుక్లాకు కూడా మరణశిక్ష విధించిన సంగతి తెలిసిందే.

భారత నౌకాదళంలోకి...

స్వదేశీ బహుళార్థక సాధక యుద్ధనౌక 'సమర్థక్'

కార్వార్ (కర్ణాటక) : ఒక ప్రైవేట్ షిప్ యార్డ్ నిర్మించిన భారతదేశపు మొట్టమొదటి బహుళార్థక సాధక నౌక 'సమర్థక్' శుక్రవారం నావికాదళంలోకి ప్రవేశపెట్టబడింది. తద్వారా, యుద్ధ నౌకల నిర్మాణంలో దేశీ పరిశ్రమ పాత్రను విస్తరించడంలో ఇది ఒక ప్రధాన మైలురాయిగా నిలిచింది. కార్వార్‌లోని నౌకాదళ స్థావరంలో ఉప రాష్ట్రపతి సిపి.రాధాకృష్ణన్ సమక్షంలో శుక్రవారం జరిగిన ప్రారంభోత్సవ కార్యక్రమంలో నౌకా దళాధిపతి అడ్మిరల్ కృష్ణ స్వామినాథన్ మాట్లాడుతూ తమిళనాడులోని కట్టుపల్లి షిప్‌యార్డ్‌లో లార్సన్ అండ్ టూబ్రో (ఎల్ అండ్ టి) నిర్మించిన ఈ నౌకలో 75శాతానికి పైగా స్వదేశీ పరికరాలు ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమానికి కర్ణాటక కార్మిక శాఖ మంత్రి సంతోష్ లాడ్ కూడా హాజరయ్యారు. ఈ నౌకను ఎల్ అండ్ టి వారి లార్డ్‌షిప్ డిజైన్ సెంటర్, షిప్ యార్డ్‌లో పూర్తిగా అంతర్గతంగానే డిజైన్, ఇంజినీరింగ్ చేసి నిర్మించారని పేర్కొంటూ, దీనిని అధికారికంగా ప్రారంభించడం 'ఆత్మ నిర్భరత' (స్వయం సమృద్ధి) దిశగా ఒక ముఖ్యమైన ముందడుగు అని అడ్మిరల్ స్వామినాథన్ అభివర్ణించారు. భారత నౌకాదళంలోకి ప్రవేశపెట్టనున్న నాలుగు బహుళ ప్రయోజన నౌకలలో సమర్థక్ నౌక మొదటిది. దీనిని నౌకాదళంలోకి ప్రవేశ పెట్టడం, రక్షణ రంగంలో స్వావలంభన దిశగా భారతదేశం సాగిస్తున్న ప్రయాణంలో మరో ముఖ్యమైన మైలురాయిని సూచిస్తుంది. ఇది నౌకాదళ భవిష్యత్తులో ఒక ముఖ్యమైన భాగంగా ఉంటుంది. వ్యూహాత్మకంగా ముఖ్యమైన కార్యకలాపాలకు ఇది ఒక ఆదర్శవంతమైన యుటిలిటి నౌక. 'ఒక ప్రైవేట్ షిప్ యార్డ్‌తో ఒప్పందం కుదుర్చుకుని, వారిచే నిర్మించబడిన భారత నౌకాదళంలోకి ప్రవేశపెట్టబడిన ప్రధాన లేదా భారీ యుద్ధ నౌక 'సమర్థక్' అని ఆయన అన్నారు. స్వదేశీ ఆయుధాలు, సెన్సర్ల పరీక్షలు, మానవరహిత స్వయం ప్రతిపత్తి వ్యవస్థలతో కూడిన కార్యకలాపాలు, సముద్ర నిఘా, గస్తీ విధులు వంటి పలు రకాల కార్యాచరణ, సహాయక పాత్రలను చేపట్టేందుకు ఈ నౌకను రూపొందించారు. సమర్థక్ అత్యాధునిక డైనమిక్ పొజిషనింగ్ సిస్టమ్‌తో కూడి ఉందని, సముద్ర యుద్ధ నౌకా విన్యాసాలలో ఉపయోగించే లక్ష్యాలను ప్రయోగించగలదని, తిరిగి పొందగలదని అడ్మిరల్ స్వామినాథన్ వివరించారు.

వీలైనంత త్వరగా భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందం

కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్

న్యూఢిల్లీ: ప్రపంచ వాణిజ్యం, ఇరుదేశాల మధ్య ద్వైపాక్షిక ఆర్థిక సంబంధాల ప్రయోజనాల దృష్ట్యా భారత్–అమెరికా వాణిజ్య ఒప్పందం వీలైనంత త్వరగా కుదురుతుందని ఆశిస్తున్నట్లు శుక్రవారం కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు.'ఈ ఒప్పందంపై త్వరలోనే సంతకాలు జరగాలని తాము ఆకాంక్షిస్తున్నట్లు భారత వాణిజ్య శాఖ మంత్రి కూడా చెప్పారని నేను అనుకుంటున్నాను. ఈ విషయమై చర్చలు కొనసాగుతున్నాయి. అలాగే, భాగస్వాములైన భారత్–అమెరికాల మధ్య వాణిజ్య ప్రయోజనాల దృష్ట్యా ఈ వాణిజ్య ఒప్పందంపై వీలైనంత త్వరగా ఒప్పందం కుదురుతుందని నేను ఆశిస్తున్నాను' అని నిర్మలా సీతారామన్ చెప్పారు. భారత్–అమెరికా వాణిజ్య ఒప్పందం మొదటి దశ ఖరారైందని, ప్రస్తుతం దానికి చట్టపరమైన ముసాయిదా రూపొందుతోందని, వాణిజ్య పరిశ్రమల శాఖ మంత్రి పియూష్ గోయల్ గురువారం తెలిపారు. చైనాతో వాణిజ్యంపై నిర్మలా సీతారామన్ మాట్లాడుతూ బీజింగ్‌తో సంవత్సరాల తరబడి సంబంధాలు ఉన్నప్పటికీ, పెరుగుతున్న వాణిజ్య అసమతుల్యత, భారతీయ ఉత్పత్తుల మార్కెట్ ప్రవేశంపై నిరంతర ఆంక్షలు ప్రధాన ఆందోళనలుగా మిగిలిపోయాయని అన్నారు. జెనరిక్ మందులు, పశు మాంసం, కూరగాయలు, ఇతర త్వరగా పాడైపోయే వస్తువుల వంటి ఉత్పత్తుల కోసం భారతదేశం చైనాలో మార్కెట్ ప్రవేశం కోసం నిరంతరం ప్రయత్నిస్తూనే ఉందని, అయితే, సంవత్సరాల తరబడి సంప్రదింపులు జరిపినప్పటికీ పెద్దగా పురోగతి సాధించలేదని పేర్కొన్నారు. థాయ్‌లాండ్‌లోని బ్యాంకాక్‌లో జరిగిన ఐఎంఎఫ్–ప్రపంచ బ్యాంక్ వార్షి సమావేశాల సందర్భంగా అట్లాంటిక్ కౌన్సిల్‌తో జరిగిన సంభాషణలో ఆర్థిక మంత్రి సీతారామన్ ఈ విషయాన్ని వెల్లడించారు.'భారత్–చైనాల మధ్య వాణిజ్యంలో సుంకేతర అడ్డంకులే అతిపెద్ద అవరోధం' అని ఆమె అన్నారు. ఇలాంటి సమస్యలను పరిష్కరించడానికి చర్చలు. విచారణలకు అవకాశం ఉన్నప్పటికీ, చైనా పైటోశానిటరీ (మొక్కల ఆరోగ్యానికి సంబంధించిన) చర్యలను, ఇతర సుంకేతర ఆంక్షలను ఉపయోగించిందని పేర్కొన్నారు. భారీ వాణిజ్య అసమతుల్యతలను సరిదిద్దడానికి వాణిజ్య భాగస్వాములపై శిక్షాత్మక సుంకాలను విధించే విధానాన్ని భారతదేశం అవలంభించలేదని, బదులుగా ఆ ప్రక్రియ సమయం తీసుకునేదైనప్పటికీ, చర్చలనే కొనసాగించడానికి ప్రాధాన్యత ఇచ్చిందని ఆమె తెలిపారు. బ్రిక్స్ గురించి సీతారామన్ మాట్లాడుతూ, ఈ కూటమి కేవలం ప్రజల సంక్షేమాన్ని మెరుగుపరిచే లక్ష్యంతో కూడిన భాగస్వామ్యంగా చూడాలన్నారు. 'ఇతరులను ఎదుర్కోవాలనేది బ్రిక్స్ ఉద్దేశం అని నేను అనుకోవడం లేదు. బ్రిక్స్ ద్వారా భాగస్వామ్యాన్ని బలోపేతం చేయడమే దాని లక్ష్యం' అని మంత్రి సీతారామన్ వివరించారు.బ్రిక్స్ ప్రపంచ జనాభాలో 40శాతానికి ప్రాతినిధ్యం వహిస్తోందని, దాని సభ్య దేశాల మధ్య సహకారం వాణిజ్యాన్ని మెరుగుపరచగలదని, పరస్పర అవగాహనను మెరుగుపర్చగలదని, ఆర్థిక అవకాశాలను విస్తరించగలదని తెలిపారు. ఈ కూటమిలో కొత్త సభ్యులు చేరడంతో 11 నుంచి 12దేశాలు ఒకదానితో ఒకటి చురుకుగా వ్యవహరిస్తున్నాయని, ఇవి సమష్టిగా ప్రపంచ వాణిజ్యంలో 45శాతం వాటాను కలిగి ఉన్నాయని వివరించారు. భారతదేశ ఆర్థికవృద్ధిపై సీతారామన్ మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్త అంతరాయాలు ఉన్నప్పటికీ దేశం బలమైన వృద్ధిని కొనసాగించిందని చెప్పారు.ముఖ్యంగా కొవిడ్–19 మహమ్మారి తర్వాత గత నాలుగైదేళ్లుగా ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థికవ్యవస్థగా నిలిచిందని తెలియజేశారు. ప్రభుత్వ రుణాలు ప్రధానంగా మౌలిక సదుపాయాలకు అనుగుణంగానే ఉన్నాయని, రుణాల ద్వారా ఆస్తుల సృష్టి ఆర్థిక వ్యవస్థకు ప్రయోజనం చేకూరుస్తోందని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ వాదించారు.

తెలంగాణ ప్రభుత్వం
రెవెన్యూ (భూసేకరణ)శాఖ
ఫారం-VII
(చట్టం 30/2013 యొక్క సెక్షన్-19(1) మరియు రూల్-25 యొక్క సబ్‌రూల్ (1) ప్రకారం)
డిక్లరేషన్
భూ.సే.అ.&ఆర్.డి.ఓ., కోరుట్ల
ఫైల్.నెం.E/421/2025 తేది. .10.2026
జిల్లా కలెక్టర్, జగిత్యాల
ఫైల్ నెం. G1/754/2025 తేది. .10.2026
జగిత్యాల జిల్లా, కోరుట్ల డివిజన్,ఈ దిగువ షెడ్యూల్ నందు చూపబడిన కథలపూర్ మండలము కలికోట గ్రామంలోని భూమి విస్తీర్ణం ఎ.3.00గు. భూమి, ప్రజా ప్రయోజనార్థమై అనగారుద్రంగి ట్యాంక్ (కలికోట సూరమ్మ చెరువు), శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్ట్ స్టేజ్-II ఫేజ్-I కలికోట సూరమ్మ చెరువు కట్ట పొడిగింపు చేయుట కొరకు అవసరమున్నదని, తెలంగాణ ప్రభుత్వం/ జిల్లా కలెక్టర్, జగిత్యాల గారు భావిస్తున్నారు.
కావున జగిత్యాల జిల్లా కథలపూర్ మండలములోని కలికోట గ్రామ పరిధిలో ఉన్న భూమి విస్తీర్ణం మొత్తం ఎ.3.00గు. భూమి వివరములు, ఈ క్రింద చూపినవానిని భూసేకరణ పనులు ప్రారంభ నిమిత్తం పబ్లికేషన్ ఆఫ్ డిక్లరేషన్ జారీ చేయనైనది.
షెడ్యూల్
గ్రామము: కలికోట మండలం: కథలాపూర్ జిల్లా: జగిత్యాల

క్ర.సం.	సర్వే నెం.	పట్టా/ అసైన్డ్	భూమి రకం	విస్తీర్ణం	ఆసక్తిగల వ్యక్తుల పేరు & వివరాలు	సరిహద్దులు				సెట్టా/ నిర్మాణాలు
						తూర్పు	పడమర	ఉత్తరం	దక్షిణం	
1	2	3	4	5	6	7				8
1	129/4	పట్టా	ఖుష్కి	0.28	పులి సాయిలు తండ్రి పెద్ద బాలయ్య	128, 130, &131	138	138	138	
2	129/1	పట్టా	ఖుష్కి	0.02	అరెపెల్లి రాజ గంగారం తండ్రి లింగయ్య	128, 130, &131	138	138	138	
3	138-2/2	లావుణి పట్టా	ఖుష్కి	0.08	పులి సాయిలు తండ్రి పెద్ద బాలయ్య	127	129	236	290	గృహ
4	138-2/1	లావుణి పట్టా	ఖుష్కి	0.08	పులి రవీందర్ తండ్రి పెద్ద బాలయ్య	127	129	236	290	
5	138	ప్రభుత్వ భూమి	ఖుష్కి	1.34	ప్రభుత్వ భూమి					
మొత్తం విస్తీర్ణం : 3.00										

ప్రతిపాదిత భూసేకరణ చట్టం - 2013 (కేంద్ర చట్టం 30/2013) లోని సెక్షన్ 15(1) అంశాలపై భూసేకరణపై ఆసక్తిగల వ్యక్తుల నుండి ఎలాంటి అభ్యంతరాలు రానందున సెక్షన్ 19(1) ప్రకారం డిక్లరేషన్ జారీ చేయనైనది. ఇట్టి భూసేకరణవల్ల ఎవరు నిర్వాసితులు కాలేదు మరియు జీవనోపాధి కోల్పోలేదు. కావున పునరావాసం మరియు పునరుపాది కల్పన వర్తించదు.
భూసేకరణ తలపెట్టిన భూమిలో భోగ్గు, ఇనుము, స్టేట్ మరియు ఇతరత్రా ఖనిజములు ఇట్టి భూమిలో లేదా కొంత భాగములో లభ్యమైనచో ఆఖనిజాలు ప్రాజెక్ట్ నిర్మాణమునకు ఉపయోగమున్న పక్షములో వాటిని స్వీకరించబడును లేనిచో స్వీకరించబడవు.
పైన చూపిన భూసేకరణచేయు భూముల యొక్క ప్లాన్ మరియు వివరములు ఏదేని పనిదినములలో మరియు కార్యాలయ పనివేళలలో భూసేకరణ అధికారి మరియు రెవెన్యూ డివిజినల్ అధికారి, కోరుట్లవారి కార్యాలయములో పరిశీలించుకొను నిమిత్తం అందుబాటులో ఉంచనైనది.
సం/- భూసేకరణ అధికారి & రెవెన్యూ డివిజనల్ అధికారి కోరుట్ల
సం/- అదనపు కలెక్టర్ జగిత్యాల
సం/- జిల్లా కలెక్టర్ జగిత్యాల
DIPR RO NO. 1035/LA/PP/Advt/Pub/2026-27

గర్భిణీ జర్నలిస్టును రాహుల్‌గాంధీ తోసేశారన్న పిటిషన్‌పై..

26, 27 తేదీలలో విచారణకు 'సుప్రీం' ఓకె

న్యూఢిల్లీ : కాంగ్రెస్ ముఖ్యనేత రాహుల్‌గాంధీ ఇటీవల (అక్టోబరు 12న) సుప్రీంకోర్టు వరకు నిర్వహించిన పాదయాత్ర సందర్భంగా గర్భవతి అయిన ఒక జర్నలిస్ట్‌ను తోసేశారని ఆరోపిస్తూ దాఖలైన దరఖాస్తును విచారించేందుకు సుప్రీం కోర్టు శుక్రవారం అంగీకరించింది. ప్రధాన న్యాయమూర్తి సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మాల్యా బాగ్చీ నేతృత్వంలోని ధర్మాసనం ముందు ఈ దరఖాస్తు ప్రస్తావనకు రాగా, దీనిపై అక్టోబరు 26 లేదా అక్టోబరు 27 తేదీలలో విచారణ జరుపుతామని తెలిపింది. సీనియర్ అడ్వకేట్ గౌరవ్ భాటియా మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న ఒక పిటిషన్‌లో దరఖాస్తు దాఖలు చేసినట్లు చెప్పారు. కోర్టు ఆవరణలో ఒక మహిళా జర్నలిస్ట్‌పై దాడి జరిగిందని భాటియా అన్నారు. గురువారం ఓటర్ల జాబితాల ప్రత్యేక ముమ్మర సవరణ (ఎస్ఐఆర్), ఢిల్లీ నిరసనలు, అక్టోబరు 12న సుప్రీం కోర్టు వద్దకు జరిపిన పాదయాత్ర పాత్రికేయులు, న్యాయవాదులపై జరిగిన దాడి ఆరోపణలకు సంబంధించిన పలు పిటిషన్లను అత్యున్నత న్యాయస్థానం విచారించింది.జంతర్ మంతర్ సమీపంలో జరిగిన నిరసన సందర్భంగా తనపై కులపరమైన వ్యాఖ్యలు, బహిరంగ అవమానాలు చేశారని ఆరోపిస్తూ ఢిల్లీ పోలీస్ అధికారి ఒకరు దాఖలు చేసిన కేసు విషయంలో, ఒక మహిళా జర్నలిస్టుపై ఎటువంటి బలవంతపు చర్యలు తీసుకోకూడదని సుప్రీంకోర్టు ఆదేశించింది.అక్టోబరు 12న జరిగిన మార్చ్ సందర్భంగా సుప్రీంకోర్టు ప్రాంగణంలో రాహుల్ గాంధీ ఒక మహిళా జర్నస్టును తోసేశారు. ఆమె మూడు నెలల గర్భవతి కావడంతో, ఆసుపత్రిలో చేరాల్సి వచ్చింది' అని గౌరవ్ భాటియా వాదించారు. ఈ విషయాన్ని సుప్రీంకోర్టు సుమోటోగా స్వీకరించే అవకాశం ఉందని ఆయన తెలియజేశారు. ఈ విషయమై, పిటిషన్ దాఖలు చేయాలని, ఈ అంశాన్ని పరిశీలిస్తామని ధర్మాసనం న్యాయవాది భాటియాను కోరింది.అక్టోబరు 12న రాహుల్‌గాంధీ, పలువురు ప్రతిపక్ష నాయకులు తమ మద్దతుదారులతో కలిసి సుప్రీంకోర్టుకు చేరుకుని పిటిషన్ దాఖలు చేశారు. ఎన్నికల జాబితాల 'ఎస్ఐఆర్'లో పెద్దయెత్తున ఓటర్ల తొలగింపులు, అవకతవకలు చోటుచేసుకున్నాయన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్న నేపథ్యంలో ఈ పిటిషన్ దాఖలైంది.అక్టోబరు 12న జరిగిన మార్చ్‌కు వ్యతిరేకంగాదాఖలైన పిటిషన్‌పై సుప్రీంకోర్టు గురువారం కాంగ్రెస్ ముఖ్యనేత రాహుల్‌గాంధీ, కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున్ ఖర్గే, సమాజ్‌వాదీ పార్టీ (ఎస్‌పి) చీఫ్ అఖిలేష్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ, ఇతరులకు నోటీసులు జారీ చేసిన విషయం తెలిసిందే.

కేరళ మాజీ సిఎం విజయన్‌కు ఇడి సమన్లు

సిఎంఆర్ఎల్ మనీలాండరింగ్ కేసులో 23న విచారణకు హాజరు క

బకాయిలు చెల్లిస్తాం

(మొదటి పేజీ తరువాయి)

కార్మిక సంఘాల నాయకులు సమన్వయంతో చర్చించి, భవిష్యత్తులో సమస్యలు తలెత్తకుండా కార్యాచరణ రూపొందించాలని సూచించారు. ఆంధ్రప్రదేశ్‌లో విలీన ప్రక్రియ సందర్భంగా ఎదురైన సమస్యలు తెలంగాణలో పునరావృతం కాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

రిటైర్డ్ ఉద్యోగుల బకాయిల చెల్లింపునకు చర్యలు..

ఆర్‌టిసిలో పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు రావాల్సిన బకాయిలతో పాటు సిసిఎస్ బకాయిలు, ఇతర పెండింగ్ సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని పొన్నం ప్రభాకర్ హామీ ఇచ్చారు. గత ప్రభుత్వ హయాంలో పేరుకుపోయిన సిసిఎస్ బకాయిల చెల్లింపు బాధ్యతను కూడా ప్రస్తుత ప్రభుత్వం తీసుకుంటుందని తెలిపారు. ఇటీవల కోర్టు ఇచ్చిన తీర్పునకు అనుగుణంగా చట్టపరమైన చర్యలు చేపడతామని, ఈ అంశాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లినట్లు వెల్లడించారు. ప్రజాస్వామ్యంలో కార్మిక సంఘాల ఎన్నికల మాదిరిగానే విద్యార్థి సంఘాల ఎన్నికలు కూడా ముఖ్యమని మంత్రి పేర్కొన్నారు. విద్యార్థుల సమస్యల పరిష్కారానికి, హక్కుల పరిరక్షణకు ప్రజాస్వామ్యబద్ధమైన నాయకత్వం అవసరమని అన్నారు. తాను కూడా విద్యార్థి సంఘాల ఎన్నికల ద్వారానే రాజకీయాల్లోకి వచ్చానని గుర్తుచేశారు. కార్మికుల ప్రయోజనాలను కాపాడుతూనే ఆర్‌టిసిని మరింత బలోపేతం చేసేలా కార్మిక సంఘాల నాయకులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని మంత్రి పిలుపునిచ్చారు. ప్రభుత్వం కార్మికుల సమస్యల పరిష్కారానికి సహకరిస్తుందని, కార్మికులు ప్రయాణికులకు మెరుగైన సేవలు అందిస్తూ సంస్థ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు.

సిట్టింగ్ జడ్జితో విచారణ

(మొదటి పేజీ తరువాయి)

కుంభకోణాలను తాను ప్రజల ముందు పెడితే సిఎం రేవంత్ రెడ్డి అడ్డగోలుగా మాట్లాడారన్నారు. 70 మిలియన్ మెట్రిక్ టన్నుల బొగ్గు ఉత్పత్తి చేసిన సింగరేణి సంస్థను కాదని, విదేశీ బొగ్గును తీసుకొచ్చేందుకు కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో 24 గంటల పాటు కరెంట్ పోకుండా అండగా నిలబడిన సింగరేణి సంస్థను సిఎం బద్‌నామ్ చేస్తున్నారని మండిపడ్డారు. సింగరేణి సంస్థలో ఒక టన్ను బొగ్గు రూ 3,800లకు లభిస్తే, విదేశాలలో రూ. 10 లేదా రూ. 12 వేలు అని, ఇక్కడ కమీషన్ల కోసమే కుట్రకు పాల్పడుతున్నారని ఆరోపించారు. కాంగ్రెస్‌కు కట్టే ఇఎంఐల కోసమే ఇక్కడ ఎఐసిసి జనరల్ సెక్రటరీ ఉన్నారని, కమీషన్లు చెల్లించకపోతే రేవంత్ రెడ్డి సిఎం పదవిని ఆ ఎఐసిసి జనరల్ సెక్రటరీ గుంజి పడేస్తారన్నారు. కరెంట్ సరఫరా వ్యవస్థను పండబెట్టి, ప్రస్తుతం విద్యుత్‌కొనుగోలుచేద్దామంటే లేదని అవాస్తవాలు చెబుతున్నారని మండిపడ్డారు. ఒకనాడు 24 గంటల విద్యుత్ వచ్చిన తెలంగాణ రాష్ట్రంలోప్రస్తుతం కరెంట్ ఎందుకు లేదని ప్రశ్నించారు.కరెంట్ కొనుగోలు కోసం గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఛత్తీస్‌గఢ్‌తో ఒప్పందం చేసుకుని, రూ.3. 90 పైసలకు విద్యుత్ కొనుగోలు చేస్తే కుంభకోణమని ఆరోపించారని, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం రూ. 15లతో విద్యుత్ కొనుగోలు చేసేందకు చేసే యత్నాన్ని ఏమనాలని కెటిఆర్ ప్రశ్నించారు. సాగునీటి ప్రాజెక్ట్‌కు కరెంట్ కావాలని, తెలంగాణ రైతులకు కరెంట్ ఇవ్వాలని, విద్యుత్ పై ఆధారపడిన కుటీర పరిశ్రమలు, పరిశ్రమలకు విద్యుత్ ఇవ్వాలని, అందుకే ఆనాడు అన్ని ప్రయత్నాలు చేసి 24 గంటల కరెంట్ ఇచ్చామని కెటిఆర్ వివరించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో వృదాగా కిందకు పోతున్న నీటిని ఎత్తిపోయలేదని, ఇప్పుడు ఎల్‌నీనో పేరుతో చేతులెత్తేశారని, కన్నెపల్లి పంప్ హౌస్ నుంచి నీళ్లు ఎత్తమంటే సిఎం రేవంత్ రెడ్డి ఎత్తలేదని కెటిఆర్ అన్నారు. రానున్న గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థుల విజయానికి పార్టీ శ్రేణులందరూ సమిష్టిగా కృషి చేయాలని కెటిఆర్ పిలుపునిచ్చారు. సింగరేణి పరిరక్షణ, విద్యుత్ సంక్షోభం, సాగునీటి సమస్యలు, రైతుల ఇబ్బందులు వంటి అంశాలపై కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీస్తూ ప్రజల పక్షాన పోరాటాన్ని కొనసాగిస్తామని కెటిఆర్ అన్నారు.

వెస్ట్ బ్యాంక్‌లో పాలస్తీనియన్లపై దాడులు

- స్థానికంగా స్థిరపడిన ఇజ్రాయెలీల దుశ్చర్య

దుబాయ్: ఆక్రమిత వెస్ట్ బ్యాంక్‌లో శుక్రవారం ఆలివ్ పంట కోత సమయంలో ఘర్షణలు చెలరేగాయి. పాలస్తీనియన్లపై పలు గ్రామాల్లో స్థిరపడిన ఇజ్రాయెలీలు దాడులకు పాల్పడ్డారు. కార్లు, చెట్లకు నిప్పంటించారు. స్థానిక అధికారులు, పాలస్తీనా రెడ్ క్రెసెంట్ సొసైటీ అత్యవసర సహాయక సిబ్బంది తెలిపిన వివరాల ప్రకారం, వెస్ట్ బ్యాంక్‌లోని పలు గ్రామాల్లో స్థిరనివాసం ఏర్పరచుకున్న ఇజ్రాయెలీలు సులు దాడులు చేసి, పాలస్తీనియన్ల ఆస్తులకు నష్టం కలిగించారు. రమల్లాకు సమీపంలోని అబూ ఫలాహ్ పట్టణంలో జరిగిన రెండు దాడుల్లో ఆరుగురు గాయపడినట్లు పాలస్తీనా రెడ్ క్రెసెంట్ సొసైటీ వెల్లడించింది. దాడిలో గాయపడిన 63 ఏళ్ల మహిళ, 40 ఏళ్ల వ్యక్తిని ఆసుపత్రికి తరలించినట్లు తెలిపింది. ఈ ఏడాది ఆలివ్ పంట కోతకు సంబంధించి ఇజ్రాయెల్ కొత్త నిబంధనలు విధించింది. ఇజ్రాయెల్ భద్రతా నియంత్రణలో ఉన్న 'ఏరియా సీ'లో పాలస్తీనియన్లు వ్యవసాయ పనులు చేయడాన్ని నిషేధించింది. ఈ ప్రాంతంలో భూభాగంలోని అధిక భాగం వ్యవసాయ భూములే ఉన్నాయి. ఈ నెల ప్రారంభంలో పంట కోత సీజన్ మొదలైనప్పటి నుంచి కనీసం నలుగురు పాలస్తీనియన్లు మరణించగా, 100 మందికి పైగా గాయపడ్డారని పాలస్తీనా అధికారులు తెలిపారు. వేలాది చెట్లు దెబ్బతిన్నాయని, రైతులకు లక్షల డాలర్ల నష్టం వాటిల్లిందని పేర్కొన్నారు. ఈ దాడులపై ఇజ్రాయెల్ పోలీసులు, సైన్యం వెంటనే స్పందించలేదు.

యెమెన్‌లో దాడులు.. ఐదుగురు మృతి

ఇలావుంటే, యెమెన్ దక్షిణ తీర నగరమైన ఏడెన్‌లోని మాషిక్ ప్యాలెస్ సమీపంలో జరిగిన దాడుల్లో కనీసం ఐదుగురు మరణించగా, మరో డజనుకు పైగా గాయపడ్డారని ప్రభుత్వ అధికారులు తెలిపారు. మరణించిన వారిలో భద్రతా సిబ్బంది, ఇతర ఉద్యోగులు ఉన్నారని ఆరోగ్య మంత్రి ఖాసెమ్ బుహైబెహ్ తన ఫేస్‌బుక్ పోస్ట్‌లో పేర్కొన్నారు. 2015 నుంచి ఏడెన్ యెమెన్ ప్రభుత్వ కేంద్రంగా కొనసాగుతోంది. సౌదీ దళాలకు సంబంధించిన సైనిక కార్యకలాపాల ప్రధాన కార్యాలయాన్ని లక్ష్యంగా చేసుకున్నామని ఇరాన్ మద్దతు ఉన్న హౌతీ తిరుగుబాటుదారులు ప్రకటించారు. యెమెన్ ప్రభుత్వానికి సౌదీ అరేబియా మద్దతు ఇస్తుండగా, హౌతీలకు ఇరాన్ మద్దతు ఉన్న ఉంది.

మధ్యప్రాచ్య పరిస్థితి ఆందోళనకరం

యుఎన్ భద్రతా మండలిలో భారత్

ఐక్యరాజ్యసమితి : మధ్యప్రాచ్య పరిస్థితి ఆందోళనకరంగా ఉందని భారత్ పేర్కొంది. అక్కడ ఘర్షణలు తీవ్రతరం కావడం ప్రమాద ఘంటికలు మోగిస్తున్నదని హెచ్చరించింది. సౌదీ అరేబియా విమానాశ్రయాలు సహా పౌర మౌలిక సదుపాయాలు, వాణిజ్య నౌకలు, భారతీయ నావికులపై జరుగుతున్న దాడులను తీవ్రంగా ఖండించింది. తక్షణమే ఉద్రిక్తతలు తగ్గించి, చర్చలు, దౌత్య మార్గాల ద్వారా సమస్యలను పరిష్కరించాలని పిలుపునిచ్చింది. ఐక్యరాజ్య సమితి (యుఎన్) భద్రతా మండలిలో జరిగిన సమావేశంలో భారత శాశ్వత ప్రతినిధి హరీశ్ పర్వతనేని మాట్లాడుతూ, మధ్యప్రాచ్య భద్రత, స్థిరత్వం భారత్‌కు ఎంతో కీలకమని అన్నారు. రియాద్‌లో జరిగిన దాడుల్లో భారతీయుడు మహమ్మద్ యూసుఫ్ అలీ మరణించడంపై విచారం వ్యక్తం చేశారు. సౌదీ అరేబియా సార్వభౌమత్వాన్ని కాపాడే విషయంలో ఆ దేశ ప్రభుత్వానికి, ప్రజలకు భారత్ అండగా ఉంటుందని తెలిపారు. ఇటీవల భారత జెండాతో ప్రయాణిస్తున్న ఎంవి డిపి వరల్డ్ కావేరి సహా పలు వాణిజ్య నౌకలపై జరిగిన దాడులు ఆందోళన కలిగిస్తున్నాయని పేర్కొన్నారు. నావికుల భద్రత ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యమని, అంతర్జాతీయ జలమార్గాల్లో నౌకాయాన స్వేచ్ఛను, వాణిజ్య రవాణాను అంతర్జాతీయ చట్టాల ప్రకారం పరిరక్షించాలని అన్నారు. భారతీయ నావికుల రక్షణకు సహకరించిన ఒమన్, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యుఎఇ) అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. నౌకలు, కలిసి 'గ్రూప్ ఆఫ్ ఫ్రెండ్స్' వేదికను ప్రారంభించాయని వెల్లడించారు. ఇందులో 23 దేశాలు చేరాయని తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో నావికులకు సహాయం అందించేందుకు ప్రత్యేక సహాయక వ్యవస్థను ఏర్పాటు చేయాలన్న ప్రధాని నరేంద్ర మోదీ ప్రతిపాదనను కూడా ప్రస్తావించారు. యెమెన్ ఐక్యత, సార్వభౌమత్వం, ప్రాదేశిక సమగ్రతకు భారత్ మద్దతు తెలిపింది. బాబ్ అల్ మందెబ్ జలసంధి, దక్షిణ ఎర్ర సముద్రంలో నౌకాయాన భద్రత అంతర్జాతీయ బాధ్యత అని పేర్కొంది. అదే సమయంలో, హోర్ముజ్ జలసంధి, వాణిజ్య నౌకల సమస్యలపై ప్రపంచ దృష్టి గాజాలోని మానవతా సంక్షోభం నుంచి మళ్లకూడదని భారత్ స్పష్టం చేసింది. ఉగ్రవాదానికి ఎక్కడా సమర్థన లేదని, 2023 అక్టోబర్ 7నాటి దాడులను భారత్ ఖండించిందని గుర్తుచేసింది. గాజాలో మానవతా సహాయం, చర్చలు, దౌత్యం, రెండు దేశాల పరిష్కారానికి కట్టుబడి ఉందని తెలిపింది. లెబనాన్‌లో యుఎన్ శాంతి పరిరక్షకులపై దాడులను కూడా తీవ్రంగా ఖండించింది.

మా దేశాన్ని స్వాధీనం చేసుకోవడానికి అమెరికా కుట్రలు

కెనడా ప్రధాని కార్నీ ఆరోపణ

కాల్గరీ (కెనడా): తమ దేశాన్ని స్వాధీనం చేసుకునేందుకు అమెరికా కుట్రలు చేస్తున్నదని, అందులో భాగంగానే దేశాన్ని విచ్ఛిన్నం చేయాలని చూస్తున్నదని కెనడా ప్రధాని మార్క్ కార్నీ ఆరోపించారు. వేర్పాటువాదంపై సోమవారం జరగనున్న ప్రజాభిప్రాయ సేకరణలో అల్బెర్టా ప్రజలు కెనడాలోనే కొనసాగేందుకు మద్దతు ఇవ్వాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రపంచంలో నాలుగో అతిపెద్ద చమురు నిల్వలు కలిగిన అల్బెర్టా ప్రావిన్స్‌లో జరగనున్న ఓటింగ్ అత్యంత ప్రాధాన్యతను సంతరించుకుంది. ఇందులో ప్రజలు కెనడా నుంచి విడిపోయే అంశంపై భవిష్యత్తులో ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించేందుకు చట్టపరమైన ప్రక్రియను ప్రారంభించాలా? వద్దా? అనే విషయంపై నిర్ణయం తీసుకుంటారు. కాగా, ప్రజాభిప్రాయ సేకరణ జరగనున్న నేపథ్యం లో కాల్గరీలో జరిగిన కెనడా అనుకూల సభలో కార్నీ మాట్లాడుతూ, ప్రపంచం మరింత ప్రమాదకరంగా, విభజనకు గురవుతోందని అన్నారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్ ట్రంప్ వాణిజ్యపోరు, కెనడాను అమెరికాలో 51వ రాష్ట్రంగా మార్చాలన్న ఆయన వ్యాఖ్యల నేపథ్యంలో కార్నీ ఈ హెచ్చరికలు చేశారు. అమెరికాపై ఆర్థికంగా ఆధారపడటాన్ని తగ్గించుకోవాలని ఆయన గతంలోనూ పేర్కొన్నారు. అల్బెర్టా ప్రజల అసంతృప్తి నిజమేనని అంగీకరించిన కార్నీ, ప్రావిన్స్ వనరులపై స్థానికులకు నియంత్రణ లేదనే భావన గతంలో ఏర్పడిందని చెప్పారు. అయితే, విడిపోవడానికి అనుకూలంగా ఓటు వేయడం దీర్ఘకాలిక విభేదాలు, అనిశ్చితికి దారితీయవచ్చని హెచ్చరించారు. అల్బెర్టా ముఖ్యమంత్రి డేనియేలా స్మిత్ తాము కెనడాలోనే కొనసాగడానికి మద్దతు ఇస్తున్నారు. అయితే, ఒట్టావాతో సంబంధాల్లో మార్పులు అవసరమని ఆమె స్పష్టం చేస్తున్నారు. వేర్పాటువాద నాయకులు కేంద్ర ప్రభుత్వ విధానాలు అల్బెర్టాకు నష్టం కలిగించాయన్నది ఆమె ఆరోపణ. ఈ అంశాలను దృష్టిలో ఉంచుకున్న కార్నీ, అమెరికాపై ఆధారపడటాన్ని తగ్గించి, ఉద్యోగాలు సృష్టించేందుకు పసిఫిక్ తీరానికి కొత్త చమురు పైప్‌లైన్ నిర్మాణాన్ని వేగవంతం చేస్తున్నామని హామీ ఇచ్చారు.

టీనేజర్ కాల్పుల్లో నలుగురు మృతి

ఒరెగాన్ ప్రాథమిక పాఠశాలలో ఘటన

బెండ్ (ఒరెగాన్) : అమెరికాలోని ఒరెగాన్ రాష్ట్రం బెండ్ నగరంలో ఓ ప్రాథమిక పాఠశాలలో జరిగిన కాల్పుల్లో ముగ్గురు చిన్నారులు, ఒక ఉపాధ్యాయుడు ప్రాణాలు కోల్పోయారు. 16 ఏళ్ల యువకుడు తుపాకీతో పాఠశాలలోకి చొరబడి కాల్పులకు తెగబడగా, అక్కడే ఉన్న ఓ వ్యక్తి అతడిని కాల్చినట్టు అధికారులు తెలిపారు. సిల్వర్ రైల్ ఎలిమెంటరీ పాఠశాలలో కాల్పులు జరిగినట్లు తొలి అత్యవసర ఫోన్ కాల్ వచ్చిందని బెండ్ పోలీస్ చీఫ్ మైక్ క్రాంట్జ్ వెల్లడించారు. 'పాఠశాల బయట వాహనంలో ఉన్న వ్యక్తిపై ఒక పొడవైన తుపాకీతో కాల్పులు జరిపినట్లు ఆ కాల్ ద్వారా సమాచారం అందింది. అనంతరం పాఠశాల లోపలి నుంచి కూడా ఎమర్జెన్సీ కాల్స్ వచ్చాయి. పోలీసులు నిమిషాల వ్యవధిలో ఘటనా స్థలానికి చేరుకున్నారు. తాళాలు వేసి ఉన్న తలుపుల గుండా కాల్పులు జరుపుతూ లోపలికి ప్రవేశించిన నిందితుడు, పోలీసుల రాక తర్వాత కొద్దిసేపటికే ఎదురు కాల్పుల్లో కుప్పకూలాడు' అని వివరించారు. అనంతరం పాఠశాలలోనే అతడి మృతదేహాన్ని గుర్తించినట్లు అధికారులు తెలిపారు. మృతిచెందిన చిన్నారుల వయసులు ఐదు, ఎనిమిది, 11 సంవత్సరాలు. మరో ఏడేళ్ల చిన్నారి, 54 ఏళ్ల ఉపాధ్యాయుడు తీవ్రంగా గాయపడ్డారు. వారిని ఆసుపత్రికి తరలించారు. నిందితుడిని బెండ్ నగర నివాసిగా పోలీసులు గుర్తించారు. అతడికి పాఠశాలలో చదువుతున్న పిల్లలతో పరిచయం ఉందా? గతంలో అక్కడ చదివాడా? అనే విషయాలు తెలియరాలేదు.

ప్రత్యేక భేటీ!

(మొదటి పేజీ తరువాయి)

అవసరమైన మ్యాజికల్ మూడింట రెండు వంతుల సంఖ్యను అది సాధించలేదు. లోక్‌సభ ప్రస్తుత బలం 540. కాగా, 20 మంది తృణమూల్ ఎంపిలు, ఆరుగురు శివసేన (యుబిటి) ఎంపిలు అధికార పక్షంలోకి ఫిరాయించారు. అన్ని వర్గాలకూ 50% సీట్ల పెంపును బిల్లులో భాగంగా చేస్తామని హామీ ఇచ్చిన తర్వాత, ఎనిమిది మంది ఎంపిలు ఉన్న ఎన్‌సిపి (ఎస్‌పి) వంటి ఇతర పార్టీల నుంచి కూడా ప్రభుత్వం మద్దతు ఆశిస్తున్నట్లు వర్గాలు తెలిపాయి.

'50 శాతం పెంపునకు హామీ ఇస్తే చర్చలకు సిద్ధం' అని ఆ పార్టీ నాయకురాలు సుప్రియా సూలే గతంలోనే సూచించారు.

సమ్మెట పోటు

(మొదటి పేజీ తరువాయి)

వాపోతున్నారు. మిర్చి పంటది అదే పరిస్థితి. వేసిన మొక్కలు వేసినట్లుగానే ఉంటున్నాయని ఆశించినవిధంగా నీటి తడులు అందించ లేకపోవడం పైరు పెరుగుదలకు వాతావరణం సహకరించకపోవడంతో మిర్చి రైతుల గుండెల్లో ఆందోళన మొదలైంది. ప్రధాన ఆహార పంట వరితో పాటు ప్రధాన వాణిజ్య పంటలైన మిర్చి , పత్తిపై ఎల్‌నినో తీవ్ర ప్రభావం చూపింది. మిగిలిన పంటల పరిస్థితి సైతం ఇందుకు భిన్నంగా లేదు. చివరకు ఉద్యానవన పంటలు కూడా దెబ్బతింటున్నాయి. గడిచిన దశాబ్ద కాలంగా ఒక ఏడాది కలిసి వస్తే రెండేళ్లు నష్టపోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. కాస్త కాలం కలిసి వచ్చి పంట పండిందనుకుంటే మరుసటి ఏడాది కోలుకోలేని దెబ్బ తగులుతుంది. సాగు పరిస్థితి నానాటికి తీసికట్టు నానం బొట్టు అన్న చందంగా తయారైంది. పంట పండదు పండిన పంటకు గిట్టుబాటు ధర లభించదు. అనేక దశాబ్దాలుగా రైతాంగం పెట్టుబడి ఆధారంగా గిట్టుబాటు ధర నిర్ణయించాలని ఆందోళనలు చేస్తున్నా పాలకులు పట్టించుకోరు. వ్యవసాయాన్ని పరిశ్రమగా గుర్తించి పెట్టుబడి ఆధారంగా మద్దతు ధరను నిర్ణయిస్తే వ్యవసాయ రంగం పరిస్థితి ఈవిధంగా ఉండేది కాదు. వ్యవసాయ రంగాన్ని నమ్ముకున్న రైతులు అప్పుల ఊబిలోకి కూరుకుపోతున్నారు. పారిశ్రామిక వేత్తలకు లక్షల కోట్ల రూపాయల రుణాలను రద్దు చేసే పాలకులు రైతాంగ రుణాలను మాత్రం ముక్కుపిండి మరి వసూలు చేస్తున్నారు. సంపన్నులైన పారిశ్రామిక వేత్తల పట్ల ఒక రీతి నిత్యం కష్టపడి సాగు చేసే రైతుల పట్ల మరో రీతిని పాలకులు ప్రదర్శిస్తున్నారు. ఎల్‌నినో ప్రభావం కారణంగా నష్టపోయిన పంటలను అంచనా వేసి పరిహారం అందిస్తారన్న ఆశతో రైతులు ఎదురు చూస్తున్నారు. ప్రభుత్వం ఆదుకోకపోతే మరో నాలుగేళ్ల వరకు రైతులు కోలుకునే పరిస్థితి లేదు. వానా కాలం పంటలపై ఇప్పటికే ఒక్కో ఎకరాకు వేలాది రూపాయలు పెట్టుబడులు పెట్టారు. రబీకి అవకాశం లేదని నీటి అవసరం ఉన్న పంటలను సాగు చేయవద్దని ప్రభుత్వం ప్రకటించింది. ఈ నేపథ్యంలో సాగు చేసే అవకాశం లేకపోవడంతో రైతులు భృతిని కూడా కోల్పోయే ప్రమాదం ఉంది. వ్యవసాయ రంగంపై ఆధారపడిన కోట్లాది మంది శ్రమజీవులు ఈ ఎల్‌నినో ప్రభావంతో తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకుపోయారు. ప్రభుత్వం ఎల్‌నినో ప్రభావంపై ప్రకటనలు జారీ చేయడానికే పరిమితం కాకుండా సహాయక చర్యలను ముమ్మరం చేయాలి. ముఖ్యంగా ఎల్‌నినో ప్రభావం కారణంగా నష్టపోయిన పంటలను అంచనా వేసి ప్రతి రైతు కుటుంబానికి ఆర్థిక సాయం ప్రకటించాలి. వ్యవసాయ కూలీలకు ప్రత్యేక ఉపాధి కార్యక్రమాలను చేపట్టాలి. ఎల్‌నినో ప్రభావాన్ని కేవలం వాతావరణ సమస్యగా మాత్రమే కాకుండా అత్యయక పరిస్థితిగా పరిగణలోకి తీసుకోవాలని, సహక చర్యలు చేపట్టాలని రైతాంగం కోరుతుంది.

నిరసనల్లో ఉద్రిక్తం

(మొదటి పేజీ తరువాయి)

ఎంపిలు జాతీయ జెండాలతో ప్రదర్శనగా వెళ్లారు. ఎఐవైఎఫ్ జాతీయ అధ్యక్షుడు రౌషన్ కుమార్ సిన్హా, ఎఐవైఎఫ్ ప్రధాన కార్యదర్శి సుఖ్జిందర్ మహేసరి, ఎఐఎస్ఎఫ్ జాతీయ అధ్యక్షుడు విరాజ్ దేవాంగ్, డివైఎఫ్ఐ ప్రధాన కార్యదర్శి హిమఘ్నరాజ్ భట్టాచార్య, ఎస్ఎఫ్ఐ అధ్యక్షుడు ఆదర్శ్ ఎం. సాజి, ఎస్ఎఫ్ఐ ప్రధాన కార్యదర్శి సృజన్ భట్టాచార్యల నేతృత్వంలో ఎఐఎస్ఎఫ్క్షఐవైఎఫ్, ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ కార్యకర్తలు ఫిరోజ్‌షా రోడ్ నుండి కన్నాట్ ప్లేస్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జాతీయ కార్యదర్శి పి. సందోష్ కుమార్, సిపిఐ ఢిల్లీ కార్యదర్శి, జాతీయ కార్యవర్గ సభ్యుడు ప్రొఫెసర్ దినేష్ వర్ష్ణే, సిపిఐ(ఎం) ఎంపిలు జాన్ బ్రిట్టాస్, వి. శివదాసన్, ఎ. ఎ. రహీం పాల్గొన్నారు. అయితే పోలీసులు తనను అరెస్ట్ చేయడంపై దీప్కే తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏ చట్టాన్ని ఉల్లంఘించినందుకు తనను నిర్బంధించారో చెప్పాలని ప్రశ్నించారు. వారం రోజుల్లో దీప్కేను అదుపులోకి తీసుకోవడం ఇది రెండోసారి. ఈ అరెస్టుల కారణంగా యువత, విద్యార్థి సంఘాల నేతలు, కెమెరా సిబ్బంది, భద్రతా సిబ్బంది మధ్య తోపులాటలు చోటుచేసుకున్నాయి. అదుపులోకి తీసుకున్న అనంతరం దీప్కేను జాఫర్‌పూర్ కలాన్ పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్లినట్లు పోలీసు వర్గాలు తెలిపాయి. భారీ పోలీసు బందోబస్తు మధ్య, శుక్రవారం సాయంత్రం సెంట్రల్ ఢిల్లీలోని కన్నాట్ ప్లేస్, మండి హౌస్‌లోని పలు ప్రాంతాలలో వందలాది మంది కాక్రోచ్ జనతా పార్టీ మద్దతుదారులు, విద్యార్థి సంఘాల సభ్యులు జాతీయ జెండాలను చేతబట్టుకుని ఆకస్మిక నిరసనలు చేపట్టారు. నిరసనకారులు కన్నాట్ ప్లేస్ లోపలి వలయం గుండా నడుస్తూ, మధ్యమధ్యలో 'జై హింద్' నినాదాలు చేస్తూ, చెల్లాచెదురై వేర్వేరు ప్రదేశాలలో తిరిగి ఏకమయ్యారు. వారిలో కొందరు జాతీయ గీతాన్ని కూడా ఆలపించారు. ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని, ఓటర్ల జాబితాల ప్రత్యేక ముమ్మర సవరణ (సర్)ను వెనక్కి తీసుకోవాలని, 2023 ఎన్నికల కమిషనర్ నియామక చట్టాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ, విద్యార్థులు, అఖిల భారత విద్యార్థుల సంఘం (ఐసా) కార్యకర్తలు శుక్రవారం మండి హౌస్ వద్ద నిరసన చేపట్టారు. కాగా, తాము దీప్కే, బోరాలను అదుపులోకి తీసుకున్నామని, పరిస్థితి చాలా ప్రశాంతంగా ఉందని, కొంతమంది నిరసనకారులు కన్నాట్ ప్లేస్‌కు చేరుకున్నారని, వారిని అక్కడి నుంచి తరలిస్తామని, శాంతిభద్రతలను కాపాడటం, ట్రాఫిక్ సజావుగా సాగేలా చూడటమేతమ ప్రధాన లక్ష్యమని ఒక సీనియర్ పోలీస్ అధికారి తెలిపారు. భద్రతా సిబ్బంది కన్నాట్ ప్లేస్‌లోని సెంట్రల్ పార్క్‌ను దిగ్బంధించి, దాని మెటల్ రెయిలింగ్‌ల వెంబడి మానవహారాన్ని ఏర్పాటు చేశారు. పార్క్ వెలుపల ఒక టియర్ గ్యాస్ వాహనం, ఒక వజ్ర వాహనాన్ని ఉంచగా, లోపల రాపిడ్ యాక్షన్ ఫోర్స్ సిబ్బందిని మోహరించారు.

దీప్కేకు నోటీసులు

అంతకు ముందు ఢిల్లీలోని కన్నాట్ ప్లేస్‌లో నిరసన ప్రదర్శన నిర్వహించకుండా నిషేధిస్తూ సిజెపి వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కేకు పోలీసులు నోటీసు జారీ చేశారు. ట్రాఫిక్‌కు అంతరాయం, తొక్కిసలాట, ప్రజా భద్రతకు ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందని పేర్కొంటూ, సిజెపి శుక్రవారం నిర్వహించతలపెట్టిన మార్చ్‌కు కొన్ని గంటల ముందు, 20 మందికి పైగా ఢిల్లీ పోలీసు సిబ్బంది అభిజీత్ దీప్కే నివాసానికి వెళ్లి నోటీసులు అందించారు. ఏ విధమైన శాంతిభద్రతల సమస్య తలెత్తకుండా నివారించడానికి, పోలీసులు న్యూఢిల్లీ ప్రాంతంలో 6,000 మందికి పైగా సిబ్బందిని, ఒక్కో కంపెనీలో 100 మంది చొప్పున ఉన్న 220 కంపెనీల సెంట్రల్ ఆర్మ్డ్ పోలీస్ ఫోర్సెస్ (సిఎఎఫ్)ను మోహరించిన నేపథ్యంలో ఈ నోటీసు జారీ అయింది. కన్నాట్ ప్లేస్, దాని పరిసర ప్రాంతాలలో సామూహిక సమావేశాలను నిషేధించే భారతీయ నాగరిక్ సురక్షా సంహిత (బిఎన్ఎస్ఎస్)లోని సెక్షన్ 163 కింద నిషేధాజ్ఞలు ఉన్నాయని పేర్కొంటూ, పోలీసులు ఈ మార్చ్‌కు అనుమతి ఇవ్వలేదు. ఎంపిక చేసిన కొద్దిమంది నిరసనకారులకు ప్రత్యామ్నాయ ప్రదేశంలో జాతీయ జెండాను ఎగురవేయడానికి సౌకర్యం కల్పిస్తామని చెప్పారు. పరిపాలనా కారణాల దృష్ట్యా సెంట్రల్ పార్క్ శుక్ర, శనివారాల్లో ప్రజల సందర్శనార్థం మూసివేయబడుతుందని న్యూఢిల్లీ మున్సిపల్ కౌన్సిల్ (ఎన్‌డిఎంసి) కూడా ప్రకటించింది.

6,000 మందికి పైగా పోలీసుల మోహరింపు

శుక్రవారం కన్నాట్ ప్లేస్‌లోని సెంట్రల్ పార్క్ వద్ద 'కాక్రోచ్ జనతా పార్టీ' ప్రతిపాదించిన 'లెహ్రా దో త్రిరంగా' మార్చ్‌కు ముందు, న్యూఢిల్లీ ప్రాంతంలో 6,000 మందికి పైగా ఢిల్లీ పోలీసు సిబ్బంది, 220 కంపెనీల కేంద్ర సాయుధ పోలీసు బలగాలు, సీసీటీవీ కెమెరా నెట్‌వర్క్‌ను రంగంలోకి దించారు. ఎలాంటి శాంతిభద్రతల సమస్య తలెత్తకుండా నిరోధించడానికి, కన్నాట్ ప్లేస్, రాజీవ్ చౌక్, సెంట్రల్ పార్క్, జంతర్ మంతర్, పాలికా బజార్, సమీప మెట్రో స్టేషన్లు, లూటియన్స్ ఢిల్లీలోని ఇతర సున్నితమైన ప్రదేశాలలో విస్తృతమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. ఇతర జిల్లాల నుండి కూడా అదనపు సిబ్బందిని సమీకరించారు. పోలీసులు కన్నాట్ ప్లేస్, పటేల్ చౌక్, ఐటిఒ, సంసద్ మార్గ్‌తో సహా పలు చోట్ల బారికేడ్లను కూడా ఏర్పాటు చేశారు. ప్రజల రాకపోకలకు అంతరాయం కలిగించకుండా, ఈ విశాలమైన వాణిజ్య జిల్లాలోని పలు ప్రవేశ, నిష్క్రమణ మార్గాలను భద్రపరచడంపై దృష్టి సారించినట్లు అధికారులు తెలిపారు. మోహరింపును బలోపేతం చేయడానికి ఇతర జిల్లాల నుండి 5,000 మంది అదనపు సిబ్బందిని రిజర్వ్ చేసినట్లు ఒక సీనియర్ పోలీసు అధికారి తెలిపారు. న్యూఢిల్లీ కోసం కేటాయించిన 220 సిఎపిఎఫ్ కంపెనీల మోహరింపుతో ఈ ఏర్పాట్లను సమన్వయం చేస్తున్నారు.

తెలం

గాయపడ్డ అర్షదీప్.. టీమ్‌లోకి భువనేశ్వర్

వెస్టిండీస్‌తో ఐదో టి–20కి ముందు టీమిండియాలో కీలక మార్పు చోటు చేసుకుంది. టీమిండియా స్టార్ పేసర్ అర్షదీప్ సింగ్ గాయంతో దూరం కాగా.. అతని స్థానంలో భువనేశ్వర్ కుమార్ జట్టులోకి వచ్చాడు. ఈ విషయాన్ని బిసిసిఐ శుక్రవారం ఓ అధికారిక ప్రకటనలో వెల్లడించింది. ఉప్పల్ వేదికగా జరిగిన నాలుగో టి–20లో అర్షదీప్ సింగ్ భుజానికి గాయమైన సంగతి తెలిసిందే. గాయం తీవ్రత పెద్దగా లేకున్నా.. ముందస్తు చర్యల్లో భాగంగా ఆఖరి టి–20 నుంచి అర్షదీప్ సింగ్‌కు విశ్రాంతి ఇచ్చినట్లు బిసిసిఐ తమ ప్రకటనలో పేర్కొంది. దాంతో బెంగళూరు వేదికగా శనివారం జరిగే ఆఖరి టి–20లో భువనేశ్వర్ కుమార్ బరిలోకి దిగనున్నాడు. ఇప్పటికే న్యూజిలాండ్ పర్యటనకు ఎంపిక చేసిన భారత టి–20 జట్టులోకి భువనేశ్వర్ కుమార్‌ను తీసుకున్న సంగతి తెలిసిందే.

ఈ ఐదు టి–20ల సిరీస్‌లో భారత యువ బౌలర్లు తేలిపోవడంతో సర్వత్రా విమర్శలు వ్యక్తమయ్యాయి. తాజాగా అర్షదీప్ సింగ్ కూడా దూరమవడంతో భారత బౌలింగ్ విభాగం మరింత బలహీనం అవుతుందని భావించిన సెలెక్టర్లు.. భువనేశ్వర్ కుమార్‌ను జట్టులోకి తీసుకున్నారు. అంతే కాకుండా బెంగళూరు వికెట్‌పై అతనికి మంచి రికార్డ్ ఉంది.

సిరీస్ గెలుపే లక్ష్యంగా... వరుసగా రెండు ఐపిఎల్ సీజన్‌లలో ఆర్‌సిబి టైటిల్ గెలవడంలో భువనేశ్వర్ కుమార్ సత్తా చాటాడు. ఆర్‌సిబి హోమ్ గ్రౌండ్ అయిన చిన్నస్వామిలో భువనేశ్వర్ కుమార్ సత్తా చాటాడు. దాంతోనే అతడిని ఈ మ్యాచ్‌కు ఎంపిక చేసినట్లు అర్థమవుతోంది. ఈ మ్యాచ్‌కు భువీని ఎంపిక చేయడం ద్వారా.. భారత బౌలింగ్ విభాగం పటిష్టంగా మారడంతో పాటు న్యూజిలాండ్ పర్యటనకు ముందు అతనికి మ్యాచ్ ప్రాక్టీస్ లభిస్తుందని సెలెక్టర్లు భావించినట్లు సమాచారం. భువనేశ్వర్ కుమార్ చివరిసారిగా 2022లో న్యూజిలాండ్‌తో అంతర్జాతీయ మ్యాచ్ ఆడాడు. గత రెండు ఐపిఎల్ సీజన్లలో అతను 48 వికెట్లు పడగొట్టాడు. భారీ స్కోర్లు నమోదైన ఈ ఐదు టి–20ల సిరీస్‌లలో ఇరు జట్లు రెండేసి విజయాలతో 2–2తో సమంగా నిలిచాయి. దాంతో ఈ ఆఖరి టి–20 సిరీస్ డిసైడర్‌గా మారింది. ఈ క్రమంలోనే సిరీస్ గెలవడమే లక్ష్యంగా భువీని సెలెక్టర్లు బరిలోకి దించారు.

భారత జట్టు: శ్రేయాస్ అయ్యర్(కెప్టెన్), వైభవ్ సూర్యవంశీ, ఇషాన్ కిషన్, సంజూ శాంసన్, తిలక్ వర్మ(వైస్ కెప్టెన్), శివం దూబే, కుల్దీప్ యాదవ్, అక్షర్ పటేల్, రవి బిష్ణోయ్, నితీశ్ కుమార్ రెడ్డి, అర్షదీప్ సింగ్, ప్రిన్స్ యాదవ్, మయాంక్ యాదవ్, నమన్ ధీర్, భువనేశ్వర్ కుమార్.

భారత్, వెస్టిండీస్ ఆఖరి టి–20కి వర్షం ముప్పు

ఐదు టి–20ల సిరీస్‌లో భాగంగా భారత్, వెస్టిండీస్ మధ్య జరగాల్సిన ఆఖరి టి–20కి భారీ అడ్డంకి ఏర్పడింది. బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియం వేదికగా శనివారం జరగాల్సిన ఈ మ్యాచ్‌కు వర్షం ముప్పు పొంచి ఉంది. మ్యాచ్ నిర్వహణ కష్టమనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. శనివారం సాయంత్ర వర్షం పడే సూచనలు ఉన్నాయని అంచనా వేసింది. వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో ఈ హైఓల్టేజ్ ఫైనల్ మ్యాచ్ రద్దవుతుందనే ఆందోళన నెలకొంది. ఒక వేళ మ్యాచ్ పాక్షికంగా జరిగినా.. డక్వర్త్ లూయిస్ ప్రకారం ఫలితాన్ని నిర్దేశిస్తారు. అదే జరిగితే ఒక జట్టు తీవ్రంగా నష్టపోనుంది. కనీసం ఇరు జట్ల మధ్య 5 ఓవర్ల ఆట సాధ్యమైతేనే డక్వర్త్ లూయిస్ ప్రకారం ఫలితాన్ని తేల్చుతారు. చిన్నదైన చిన్నస్వామి స్టేడియంలో 5 ఓవర్ల మ్యాచ్ భారత్‌కు నష్టం చేసే అవకాశం ఉంది. ఈ క్రమంలోనే పూర్తి మ్యాచ్ జరగాలని ఫ్యాన్స్ కోరుకుంటున్నారు. చిన్నస్వామి స్టేడియంలో అత్యాధునాతన డ్రైనేజీ సిస్టమ్ ఉండటం కలిసొచ్చే అంశం. వర్షం కాస్త ఆగితే క్షణాల్లో మైదానాన్ని సిద్ధం చేయగలరు. కానీ వర్షం ఆగకుంటే మాత్రం మ్యాచ్ బంతి పడకుండానే తుడిచిపెట్టుకుపోయే ప్రమాదం ఉంది. భారీ స్కోర్లు నమోదైన ఈ సిరీస్‌లో ఇరు జట్లు రెండేసి విజయాలతో 2–2తో సమంగా నిలిచాయి. దాంతో ఆఖరి టి–20 సిరీస్ డిసైడర్‌గా మారింది. ఈ మ్యాచ్‌లో గెలిచిన జట్టే సిరీస్‌ను కైవసం చేసుకోనుంది. ఇలాంటి పరిస్థితుల్లో వర్షం ముప్పు అనే వార్తలను ఇరు జట్లతో పాటు అభిమానులను ఆందోళనకు గురి చేస్తున్నాయి. ఒకవేళ మ్యాచ్ సజావుగా సాగితే టీమిండియా భిన్నమైన కాంబినేషన్‌తో బరిలోకి దిగనుంది. సీనియర్ స్పిన్నర్ కుల్దీప్ యాదవ్ తుది జట్టులోకి తిరిగి రానుండగా.. ప్రిన్స్ యాదవ్, మయాంక్ యాదవ్‌లలో ఒకరు బెంచ్‌కే పరిమితం కానున్నారు. టీనేజ్ సెన్సేషన్ వైభవ్ సూర్యవంశీకి అవకాశం ఇస్తారా? లేదా? అనేది మిలియన్ డాలర్ల ప్రశ్నగా మారింది. గత నాలుగు మ్యాచ్‌ల్లో అతను బెంచ్‌కే పరిమితమయ్యాడు. ఈ నాలుగు మ్యాచుల్లో సంజూ, అభిషేక్ చెరో రెండు మ్యాచ్‌లల్లో రాణించారు. భారత్ సిరీస్ కూడా గెలవకపోవడంతో వైభవ్‌కు అవకాశం ఇస్తారా? లేక బెంచ్‌కే పరిమితం చేస్తారా? అనేది సందేహంగా మారింది. అభిషేక్ శర్మకు రెస్ట్ ఇచ్చి వైభవ్‌ను ఆడించాలనే వాదన వినిపిస్తోంది. కానీ గౌతమ్ గంభీర్ ఏ నిర్ణయం తీసుకుంటాడో చూడాలి.

సైన్స్

మంచులేని అంటార్కిటికా!

అంటార్కిటికా చుట్టూ సముద్ర మంచులో ఈ ఏడాది శీతాకాలంలో అసాధారణంగా పెద్ద ప్రాంతం మంచు లేకుండా కనిపించింది. శాస్త్రవేత్తలు దీనిని ముఖ్యమైన వాతావరణ సమస్యగా భావిస్తున్నారు. ఈ మంచు లేని ప్రాంతం విస్తీర్ణం దాదాపు పోర్చుగల్ దేశంతో సమానమని నివేదికలు పేర్కొంటున్నాయి. పరిశోధన ప్రకారం, ఆకాశంలో నదులుగా పిలిచే భారీ వాతావరణ తేమ ప్రవాహాలు ఈ ప్రాంతంలో మంచు ఏర్పడకుండా చేయడంలో పాత్ర పోషించాయి. సముద్ర ఉపరితలంపై ఏర్పడే మంచు కేవలం ధ్రువ ప్రాంతాల దృశ్యానికి సంబంధించిన విషయం కాదు. అది సూర్యకాంతిని అంతరిక్షంలోకి ప్రతిఫలించడం ద్వారా భూమి ఉష్ణోగ్రత నియంత్రణలో సహాయపడుతుంది. గత దశాబ్దంలో అంటార్కిటిక్ సముద్ర మంచు స్థాయుల్లో గణనీయమైన మార్పులు కనిపిస్తున్నాయి. సహజ వాతావరణ మార్పులతో పాటు మానవ కార్యకలాపాల వల్ల ప్రపంచ వ్యాప్తంగా పెరుగుతున్న ఉష్ణోగ్రతలు కూడా ఈ పరిణామాల్లో పాత్ర పోషిస్తున్నాయి. ఒకే సంఘటనను చూసి మొత్తం వాతావరణ మార్పుకు కారణం నిర్ణయించలేము. కానీ ఇలాంటి అసాధారణ ఘటనలు ధ్రువ ప్రాంతాల మారుతున్న పరిస్థితులను అర్థం చేసుకోవడానికి శాస్త్రవేత్తలకు విలువైన సమాచారాన్ని అందిస్తున్నాయి.

కనిష్ఠ స్థాయికి ఆర్కిటిక్ సముద్ర మంచు

ఉత్తర ధ్రువ ప్రాంతంలో సముద్ర మంచు పరిమాణాన్ని ఉపగ్రహాల ద్వారా నిరంతరం పరిశీలిస్తున్నారు. ఈ ఏడాది ఆర్కిటిక్ సముద్ర మంచు విస్తీర్ణం సంవత్సరం లోని కనిష్ఠ స్థాయికి చేరినట్లు 'నాసా' నివేదించింది. సెప్టెంబర్ 12న ఈ వార్షిక కనిష్ఠ స్థాయి నమోదైనట్టు తెలిపింది. ఆర్కిటిక్ సముద్ర మంచు భూమి వాతావరణ వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తుంది. తెల్లటి మంచు సూర్యకాంతిలో ఎక్కువ భాగాన్ని తిరిగి అంతరిక్షంలోకి ప్రతిఫలిస్తుంది. మంచు తగ్గి, దాని స్థానంలో ముదురు సముద్రజలం కనిపిస్తే, అది ఎక్కువ సౌరశక్తిని గ్రహిస్తుంది. దీనివల్ల స్థానికంగా మరింత వేడెక్కే అవకాశం ఉంటుంది. ఈ ఏడాది నమోదైన పరిస్థితులను అర్థం చేసుకోవడానికి శాస్త్రవేత్తలు అనేక సంవత్సరాల ఉపగ్రహ రికార్డులను పోల్చుతున్నారు. 'నాసా' సమాచారం ప్రకారం, ఆర్కిటిక్ సముద్ర మంచు శీతాకాలం, వేసవి రెండింటిలోనూ దీర్ఘకాలిక మార్పులను చూపుతోంది. ఇలాంటి మార్పులు కేవలం ధ్రువ ప్రాంతాలకే పరిమితం కావు. సముద్ర ప్రవాహాలు, వాతావరణ వ్యవస్థలు, జీవవైవిధ్యం, సముద్ర మట్టాలు వంటి అనేక అంశాలతో ధ్రువ మంచు పరిస్థితులకు సంబంధం ఉంది. అందుకే ఉపగ్రహాల ద్వారా దీన్ని నిరంతరం పర్యవేక్షించడం భవిష్యత్ వాతావరణ అంచనాలకు అత్యంత అవసరం.

తొలిసారిగా పనిచేసే న్యూక్లియర్ గడియారాలు



సాంప్రదాయ అణు గడియారాల కంటే మరింత ఖచ్చితమైన సమయాన్ని కొలిచే అవకాశం ఉన్న 'న్యూక్లియర్ క్లాక్స్'ను ఆస్ట్రియా, చైనాకు చెందిన శాస్త్రవేత్తలు అభివృద్ధి చేశారు. ఈ నెలలో, ఇవి పనిచేయడం ప్రారంభమైంది. సాధారణ అణు గడియారాలు పరమాణువులోని ఎలక్ట్రాన్లు ఒక శక్తి స్థాయి నుంచి మరొకదానికి మారే సమయంలో ఉత్పత్తయ్యే మార్పులను ఉపయోగిస్తాయి. అయితే న్యూక్లియర్ క్లాక్‌లో పరమాణువుకు చెందిన కేంద్రకంలో జరిగే మార్పును సమయ కొలతకు ఉపయోగిస్తారు. ఈ పరిశోధనలో థోరియం 229 కేంద్రకాలను కాల్షియం ఫ్లోరైడ్ స్ఫటికాల్లో ఉపయోగించారు. లేజర్ కాంతి ద్వారా కేంద్రకంలోని అత్యంత సూక్ష్మమైన శక్తి మార్పును గుర్తించడం ద్వారా సమయాన్ని కొలుస్తారు. ఇవి అత్యంత ఖచ్చితమైన అణు గడియారాలను భర్తీ చేస్తాయన్న అంచనా ప్రస్తుతానికి లేదు. అయినప్పటికీ, భవిష్యత్తులో నావిగేషన్, ఉపగ్రహ వ్యవస్థలు, టెలికమ్యూనికేషన్లు, కంప్యూటర్ నెట్‌వర్క్స్ సమయ సమన్వయం వంటి రంగాల్లో విప్లవాత్మక మార్పులు తీసుకురావచ్చు. అంతేకాకుండా,డార్క్ మ్యాటర్ వంటి విశ్వంలోని రహస్యాలను పరిశోధించడానికి కూడా ఇవి ఉపయోగపడే అవకాశం ఉంది.

బిఎల్‌ఒలకు గౌరవ వేతనం విడుదలలో కాలయాపన తగదు

ఎఐటియుసి రాష్ట్ర కార్యదర్శి మేకల శ్రీనివాసరావు

ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్ : సర్ ప్రక్రియలో భాగంగా ఓటర్ లిస్ట్ వెరిఫికేషన్‌లో అంగన్‌వాడీ టీచర్లను బిఎల్‌ఒలుగా నియమించి వారికి రావల్సిన గౌరవ వేతనాన్ని ఇవ్వకుండా ప్రభుత్వ కాలయాన చేస్తుందని వెంటనే విడుదల చేయాలని ఎఐటియుసి రాష్ట్ర కార్యదర్శి మేకల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. శుక్రవారం సూర్యాపేట జిల్లాలో పనిచేస్తున్న వివిధ మండలాల బిఎల్‌ఒలతో కలిసి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో డిఆర్‌ఒ ప్రేమ్‌రాజుకి వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అంగన్‌వాడీలకు ఇచ్చేది అరకొర జీతమని, వారికిచ్చే గౌరవ వేతనాన్ని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అంగన్‌వాడీ టీచర్లను బిఎల్‌ఒ డ్యూటీల నుంచి మినహాయింపు ఇవ్వాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ఎఐటియుసి జిల్లా గౌరవ సలహాదారులు చామల అశోక్, దంతాల రాంబాబు, సిపిఐ పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు, అంగన్‌వాడీ టీచర్ల యూనియన్ జిల్లా నాయకురాల్లు ఆర్.స్వప్న, అశ్విని, అనిత, పుష్ప, హేమలత, భాగ్య, సాయిబాబా తదితరులు పాల్గొన్నారు.

కరెంట్ చార్జీల పెంపు యోచనను ప్రభుత్వం విరమించుకోవాలి

సిపిఐ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం

ప్రజాపక్షం/పెద్దపల్లి : నవంబర్ నెల నుంచి రాష్ట్రంలో ట్రూ అప్ చార్జీల రూపంలో కరెంట్ చార్జీలు పెంచాలని రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న యోచనను వెంటనే విరమించుకోవాలని సిపిఐ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం డిమాండ్ చేశారు. శుక్రవారం గోదావరిఖని భాస్కర్ రావు భవన్ లో జరిగిన సిపిఐ రామగుండం నగర కార్యవర్గ సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. నవంబర్ నెల నుంచి ప్రతి యూనిట్ విద్యుత్ వినియోగంపై అదనంగా 30 పైసలు వసూలు చేయాలని ప్రభుత్వం చూస్తున్నదన్నారు. డిసెంబర్ నుంచి 50పైసలు అదనంగా వసూలు చేయాలని చూడడం హేయమైన చర్య అని ఆయన ఆరోపించారు. ట్రూ అప్ మొత్తం 7,635 కోట్ల రూపాయల భారాన్ని ప్రజలపై మోపాలని చూస్తే సిపిఐ చూస్తూ ఊరుకోదని ఆయన హెచ్చరించారు. శనిగరపు చంద్ర శేఖర్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో స్థానిక ప్రజా సమస్యలపై పోరాటాలు చేపట్టాలని తీర్మానించారు. సమావేశంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి గోసిక మోహన్, నగర కార్యదర్శి కె.కనకరాజ్, కార్పొరేటర్ మార్కాపురి సూర్య, నగర కార్యవర్గ సభ్యులు తాల్లపెల్లి మల్లయ్య, మాటేటి శంకర్, రంగు శ్రీను, పడాల కనకరాజు, రేణికుంట్ల ప్రీతం, సంకె అశోక్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులను గుర్తించని పాలకులు

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై జాతీయ ఆరోగ్య మిషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా ఆగ్రహం

సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్

ఉద్యోగుల సమ్మెకు ఎఐటియుసి సంఘీభావం

ప్రజాపక్షం/హనుమకొండ : నేషనల్ హెల్త్ మిషన్‌లో పనిచేస్తున్న ఉద్యోగులతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గుర్తించడం లేదని, వారి సమస్యలను పరిష్కరించడం లేదని జాతీయ ఆరోగ్య మిషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా ఆవేదన వ్యక్తం చేశారు. నేషనల్ హెల్త్ మిషన్‌లో పనిచేస్తున్న 78 క్యాడర్ ఉద్యోగులందరినీ తక్షణమే రెగ్యులరైజ్ చేయాలని, సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. శుక్రవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ఎదుట ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులు చేస్తున్న నిరవధిక సమ్మె నాలుగో రోజుకు చేరింది. సమ్మెకు సంఘీభావం తెలిపి రామ రాజేష్‌ఖన్నా మాట్లాడుతూ ఈనెల 13నుంచి రాష్ట్రవ్యాప్తంగా ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులు నిరవధిక సమ్మె చేపట్టినట్లు తెలిపారు, ప్రభుత్వ ఉద్యోగులకు దీటుగా ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులు పనిచేస్తున్నా ప్రభుత్వం గుర్తించడం లేదన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 17వేల మంది ఉద్యోగులు ఎన్‌హెచ్‌ఎంలో పనిచేస్తున్నారన్నారు. వారిని తక్షణమే రెగ్యులర్ చేయాలని, ప్రభుత్వం హక్కులు కల్పిస్తూ సమాన పనికి సమాన వేతనం ఆరోగ్య భద్రత కల్పించాలని కోరారు. మహిళ ఉద్యోగులకు 180 రోజులు జీతంతో కూడిన ప్రసూతి సెలవులు ఇవ్వాలని, ఉద్యోగ భద్రత, ఆరోగ్య బీమా ప్రతి ఉద్యోగికి కల్పించాలన్నారు. కార్యక్రమంలో ఎఐటియుసి హనుమకొండ జిల్లా అధ్యక్షుడు వేల్పుల సారంగపాణి యాదవ్, ఎన్‌హెచ్‌ఎం జెఎసి స్టేట్ జనరల్ సెక్రెటరీ రుక్కుద్దిన్, కోశాధికారి మొగిలి నరేష్, జెఎసి హనుమకొండ జిల్లా వర్కింగ్‌ప్రెసిడెంట్ రాజేంద్రప్రసాద్, ఎన్‌హెచ్‌ఎం (ఎఐటియుసి అనుబంధం) రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బద్రి వేణు, ఉద్యోగులు, శ్యామ్, రాజేష్ గౌడ్, వెంకటేష్, రాకేష్, యాదవ్, అన్వేష్, సువర్ణ,వనజ, బైరి అశోక్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

వరంగల్ : ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులు రెగ్యులరైజేషన్ చేయాలని ఎఐటియుసి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గన్నారపు రమేష్ డిమాండ్ చేశారు. సమాన పనికి సమాన వేతనం కల్పించాలని డిమాండ్ చేస్తూ జాతీయ ఆరోగ్య మిషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా ఆధ్వర్యంలో ఉద్యోగులు చేస్తున్న సమ్మె శుక్రవారం 4వ రోజు భాగంలో మోకాళ్ల పై నిలబడి నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎన్‌హెచ్‌ఎం జెఎసి స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ టి.భరత్ కుమార్, డాక్టర్ రమ్య, డాక్టర్. యశస్విని, మెరుగు అనిల్ కుమార్, ఎన్‌హెచ్‌ఎం రాష్ట్ర వైస్‌ప్రెసిడెంట్ ఆచంట అభిషేక్, సంజీవ్, వరంగల్ జిల్లా అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ ఫార్మసి ఆఫీసర్ తీగల సతీష్ కుమార్, నర్సింగ్ ఆఫీసర్స్ మంజుల, వాణి, యాప్ టెక్నీషియన్ శోభ, ఏఎన్‌ఎంలు చంద్రకళ, జ్యోతి, విజయ, సంధ్య, ఎమ్‌ఎన్‌ఒలు, ఏకుల చిరంజీవి, విజయ నాయక్ పాల్గొన్నారు.

నాగర్‌కర్నూల్: ఎన్నికల ముందు ఇచ్చిన హామీని నిలబెట్టుకుని ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులను క్రమబద్ధీకరించి పర్మినెంట్ చేయాలని ఎఐటియుసి నాగర్‌కర్నూల్ జిల్లా ప్రధాన కార్యదర్శి మారేడు శివశంకర్ డిమాండ్ చేశారు. జిల్లా కలెక్టరేట్ ఎదుట ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులు చేస్తున్న నాలుగో రోజులో సమ్మెకు ఆయన సంఘీభావం తెలిపి మాట్లాడారు. కార్యక్రమంలో ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగుల జెఎసి అధ్యక్షుడు డా.బాలకృష్ణ, డాక్టర్ డి.కుమార్, డా.ప్రవీణ్ కుమార్, డా.జగన్, డా.మహతి, డా.సంధ్యారాణి, హైమావతి తదితరులు పాల్గొన్నారు.

నల్లగొండ : ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించి, వారిని పర్మినెంట్ చేయాలని ఎఐటియుసి రాష్ట్ర డిప్యూటీ ప్రధాన కార్యదర్శి పల్లా దేవేందర్‌రెడ్డి డిమాండ్ చేశారు. నల్లగొండ జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ఎదుట ఎన్‌హెచ్‌ఎం అన్ని క్యాడర్ల ఉద్యోగులు తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం నాలుగు రోజులుగా నిర్వహిస్తున్న సమ్మెకు శుక్రవారం ఆయన సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా దేవేందర్‌రెడ్డి మాట్లాడుతూ ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులందరినీ రెగ్యులరైజ్ చేయాలని కోరారు. పెండింగ్ ఇంక్రిమెంట్లు, బోనస్, పీఆర్సీ బకాయిలను విడుదల చేయాలని, ఉద్యోగ భద్రత, ఇన్సూరెన్స్, ఇహెచ్‌ఎస్, ఇఎస్‌ఐ సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. నాలుగు రోజులుగా రాష్ట్ర వ్యాప్తంగా సమ్మె చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ప్రభుత్వం వెంటనే చర్చలకు పిలిచి సమస్యలు పరిష్కరించాలని, ఉద్యోగుల పోరాటానికి ఎఐటియుసి సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో ఎఐటియుసి వర్కింగ్ ప్రెసిడెంట్ కెఎస్.రెడ్డి, సహాయ కార్యదర్శి ఎండి జానీ, ఎన్‌హెచ్‌ఎం జెఎసి నాయకులు డాక్టర్ హరిప్రియ, దయానంద్, సైదయ్య, సురేష్, ఉపేందర్, గణేష్, ప్రియాంక, ధనలక్ష్మి, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

సబ్సిడీతో నాణ్యమైన విత్తనాలు అందించాలి

సిపిఐ నిజామాబాద్ జిల్లా కార్యదర్శి సుధాకర్

ప్రజాపక్షం/నిజామాబాద్ : పంట మార్పిడి కోసం ఆరుతడి పంటల విత్తనాలను సబ్సిడీతో రైతాంగానికి అందించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని సిపిఐ నిజమాబాద్ జిల్లా కార్యదర్శి పి.సుధాకర్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఎల్ నినో ప్రభావం ఉండబోతుందని యాసంగి వరి సాగును వేయొద్దని చెబుతున్న సిఎం రేవంత్‌రెడ్డి అందుకు అనుగుణంగా రైతులను ఆదుకోవాలని కోరారు. పంట మార్పిడి కోసం ఎండలకు తట్టుకునేలా ఉండే ఆరుతడి పంటల విత్తనాలను రాష్ట్ర ప్రభుత్వం నాణ్యమైన విత్తనాలను సబ్సిడీతో వ్యవసాయశాఖ ద్వారా మొక్కజొన్న, నువ్వులు, పొద్దుతిరుగు పువ్వు, కుసుమ, తదితర పప్పు దినుసుల విత్తనాలను మధ్య దళారుల ప్రమేయం లేకుండా సబ్సిడీతో అందించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. సమావేశంలో పార్టీ ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

ప్రీ ప్రైమరీ టీచర్ల పెండింగ్ వేతనాలు ఇవ్వండి

ఎఐటియుసి నేత బోయిని డిమాండ్

ప్రజాపక్షం/హన్మకొండ : ప్రీప్రైమరీ టీచర్ల ఆయాల పెండింగ్ వేతనాలు చెల్లించాలని ఎఐటియుసి సంగారెడ్డి జిల్లా వర్కింగ్ ప్రెసిడంట్ బోయిని ప్రసాద్ కోరారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రీ ప్రైమరీ స్కూల్ ఇన్‌స్పెక్టర్, ఆయాల పెండింగ్ వేతనాల బడ్జెట్ రాష్ట్రవ్యాప్తంగా జిల్లాలు వారీగా విడుదల అయినప్పటికీ వారి బ్యాంకు ఖాతాలలోని గాని చేతిరూపంగానే తీసుకోలేన దౌర్భాగ్యం పరిస్థితి ఏర్పడిందన్నారు. జిల్లా అధికారులకు స్పందించి , బతుకమ్మ, దసరా పండులను దృష్టిలో పెట్టుకొని పెండింగ్‌లో ఉన్న వేతనాలు చెల్లించాలన్నారు. జిల్లా విద్యాధికారి జోక్యం చేసుకొని తక్షణమే టీచర్, ఆయాలకు పెండింగ్ వేతనాలు ఇప్పించాలని ఆయన కోరారు. సమావేశంలో ఎఐటియుసి నాయకులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయమే లక్ష్యం

మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

ప్రజాపక్షం/ మిర్యాలగూడ: పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించడమే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఆయన ఆధ్వర్యంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో కౌన్సిలర్లు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు, ఇన్‌చార్జీలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు విశేషంగా పాల్గొని రాబోయే ఎన్నికల వ్యూహాలు, ప్రచార సరళిపై సుదీర్ఘంగా చర్చించారు.ఎన్నికల నేపథ్యంలో పార్టీ శ్రేణులు, ప్రజాప్రతినిధులు పరస్పర సమన్వయంతో క్షేత్రస్థాయిలో పనిచేయాలని బత్తుల లక్ష్మి రెడ్డి సూచించారు. నల్గొండ ఖమ్మం వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ కాంగ్రెస్ అభ్యర్థి రాంరెడ్డి సర్వోత్తంరెడ్డి విజయానికి ప్రతి ఒక్కరూ బాధ్యతగా పనిచేయాలని, ఎన్నికల కార్యాచరణను గ్రామ స్థాయి వరకు సమర్థవంతంగా తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ప్రచారాన్ని వేగవంతం చేసి పట్టభద్రుల ఓటర్లను నేరుగా కలవాలని దిశానిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

డిండి రైతులకు అదనపు ట్రాన్స్‌ఫార్మర్లు...సిఎండి హామీ..

పెండింగ్ డిటిఆర్‌ల విడుదలకు విజ్ఞప్తి....తాత్కాలిక ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటుకు హామీ

ప్రజాపక్షం/డిండి : డిండి రిజర్వాయర్‌లో నీటి నిల్వలు తగ్గడంతో పంటలను కాపాడుకునేందుకు వ్యవసాయ బోర్లపై ఆధారపడుతున్న రైతులకు విద్యుత్ సమస్యలు తలెత్తకుండా దేవరకొండ ఎంఎల్‌ఏ నేనావత్ బాలునాయక్ ప్రత్యేక చొరవ తీసుకున్నారు. శుక్రవారం రైతుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ టిజిఎస్‌పిడిసిఎల్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ (సిఎండి)కి విజ్ఞప్తి చేశారు. ఎంఎల్‌ఏ విజ్ఞప్తిపై స్పందించిన సిఎండి అవసరమైన ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. డిమాండ్ డ్రాప్ట్‌లు (డిడి)లు చెల్లించి ఇప్పటికే దరఖాస్తు చేసుకున్న రైతులకు పెండింగ్‌లో ఉన్న డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్లను వెంటనే విడుదల చేసి ఏర్పాటు చేయాలని ఎంఎల్‌ఏ కోరారు. ప్రస్తుతం సాగులో ఉన్న పంటలను కాపాడుకునేందుకు అత్యవసరంగా అదనపు ట్రాన్స్‌ఫార్మర్లను తాత్కాలిక ప్రాతిపాదికన ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఎంఎల్‌ఏ బాలునాయక్ విజ్ఞప్తిపై సిఎండి సానుకూలంగా స్పందిస్తూ, రైతుల అవసరాలను పరిశీలించి అవసరమైన ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. రైతుల పంటలను కాపాడేందుకు విద్యుత్ శాఖ అధికారులు ప్రాధాన్యతతో పనిచేయాలని ఎంఎల్‌ఏ కోరారు. ఈ కార్యక్రమంలో డిండి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొంతినేని వెంకటేశ్వర్‌రావు పాల్గొన్నారు.

'ఎల్‌నినో'తో ఇబ్బందులు రాకుండా ప్రణాళికలు

సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్ : జిల్లాలో ఎల్‌నినో ప్రభావం దృష్ట్యా త్రాగునీరు, తాగునీటికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందని, ఇందులో భాగంగా రానున్న జులై నెల వరకు ప్రతి గ్రామానికి, ప్రతి ఇంటికి తాగునీరు ఇచ్చేలా సూక్ష్మ స్థాయి ప్రణాళికలు రూపొందించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో సమావేశ మందిరంలో ఎల్‌నినో ప్రభావం వల్ల జిల్లాలో ప్రస్తుతం వ్యవసాయ పంటల పరిస్థితి, సాగునీరు, తాగునీరు, విద్యుత్, విబిజిరాంజీ ఉపాధి హామీ పనులు, భూగర్భ జలాలపై ఆర్‌డిఓలు, తహశీల్దార్లు, ఎంపిడిఓలు, ఎంఏఓలు, ఎంపిఓలు, మున్సిపల్ కమీషనర్లు, అగ్రికల్చర్, విద్యుత్, ఇరిగేషన్, ఆర్టికల్చర్, పశుసంవర్ధక సంబంధిత శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాతావరణ శాఖ అంచనా ప్రకారం జిల్లా వ్యాప్తంగా 19 మండలాల్లో సాధారణంగా 572మీ.మీ. ఉండాల్సిన వర్షపాతం 438మీ.మీ. వర్షపాతం నమోదైందన్నారు. గత ఏడాది ఇదే నెలలో 719 మీ.మీ. వర్షపాతం జిల్లా వ్యాప్తంగా నమోదైందన్నారు. నాలుగు మండలాల్లో తిరుమలగిరి, మద్దిరాల, మట్టపల్లి, మేళ్లచెరువులో మాత్రమే సాధారణ వర్షపాతం ఉందని, ఎల్‌నినో వల్ల భూగర్భ జలాలు, తాగునీరు, వ్యవసాయంపై ప్రభావం ఎక్కువగా ఉందని, రైతుల వరివేయకుండా ఉద్యాన పంటలు, పెసర్లు, కందులు వేసేలా అవగాహన కల్పించాలని, రబీలో పెసర్లు, ఉలవలు వంటివి పండించేందుకు ప్రణాళికలు రూపొందించాలని ఈ విషయంపై రైతులకు అవగాహన కల్పించాలన్నారు. ఈ సమీక్షా సమావేశంలో అదనపు కలెక్టర్ బి. హరిసింగ్, డిఆర్‌ఓ ప్రేమ్‌రాజ్, జడ్‌పి సిఈఓ శిరీష, డిఆర్‌డిఓ సన్యాసయ్య, డిఏఓ శ్రీధర్ రెడ్డి, ఇరిగేషన్ అధికారులు, ఎలక్ట్రిసిటి ఎస్‌సి, డిఎంఅండ్‌హెచ్‌ఓ వెంకటరమణ, డిఈఓ శ్రీనివాస్, మిషన్ భగీరథ, పబ్లిక్ హెల్త్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

ఎల్‌నినోను ఎదుర్కోవాలంటే జలసిరి పనులే కీలకం

ప్రజాపక్షం/నకిరేకల్ : రాబోయే రోజుల్లో ఎదురయ్యే ఎల్ నినో ప్రభావం, నీటి ఎద్దడి ముప్పును సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం జలసిరి పనులు ఒక్కటే కిలకమని అడిషనల్ కలెక్టర్ ప్రేమ్ కరణ్ రెడ్డి స్పష్టం చేశారు. శుక్రవారం మండలంలోని నెల్లిబండ గ్రామంలో నీటి సంరక్షణ ప్రాముఖ్యతపై ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా తమ పొలాల్లో పంట గుంటలు తవ్వుకున్న రైతులందరికీ జీవనోపాధిని మెరుగుపరిచేందుకు ప్రత్యేక సబ్సిడీ లోన్లు ఇప్పిస్తామని తెలిపారు. ఎంపిడిఒ జి.బ్రహ్మచారి మాట్లాడుతూ అర్హులైన రైతులు బర్లు,గొర్రెలు,కోళ్ల షేడ్స్ వంటి జీవనోపాధి యూనిట్ల ఏర్పాటుకు ప్రభుత్వం నుండి అందే సబ్సిడీ రుణాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. భవిష్యత్తులో నీటి కొరత రాకుండా ప్రతి ఒక్కరూ ఇంటికి ఇంకుడు గుంత, పొలానికి పంట గుంత, ఊరికి ఊట గుంట ఏర్పాటు చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఆడెపు రాఘవులు,ఉపసర్పంచ్ యానాల సరిత,ఏపీఓ రమణయ్య, టెక్నికల్ అసిస్టెంట్ సూరయ్య,గ్రామ కార్యదర్శి స్వాతి,వార్డు సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.

'ఆక్సీ నో' గ్యాస్ కంపెనీలో పేలుడు

ఒకరు మృతి, ఇద్దరికి తీవ్ర గాయాలు, చికిత్స కోసం తరలింపు

కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు

ప్రజాపక్షం/చౌటుప్పల్ : యాదాద్రిభువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం దండుమల్కాపురం గ్రామ పరిధిలోని గ్రీన్ ఇండస్ట్రియల్ పార్క్‌లో శుక్రవారం ఘోర ప్రమాదం జరిగింది.పార్క్‌లోని ఆక్సి నో మెడికల్ , పరిశ్రమ గ్యాస్ కంపెనీలో సిలిండర్‌ల లోకి గ్యాస్ రిపిల్లింగ్ చేస్తుండగా గ్యాస్ లీక్ అయ్యి ఒక్కసారిగా పేలుడు సంబవించింది.ఈ ప్రమాదంలో ఒక కార్మికుడు మృతి చెందగా,ఇద్దరు కార్మికులు తీవ్రంగా గాయపడ్డారు.కార్మికులు తెలిపిన వివరాల ప్రకారం ఆక్సి నో మెడికల్ మరియు పరిశ్రమ గ్యాస్ కంపెనీ శుక్రవారం మధ్యాహ్నం 1:30 గంటలకు సిలిండర్లలో గ్యాస్ రిపిల్లింగ్ చేస్తుండగా గ్యాస్ లీక్ అయ్యింది.కార్మికులు అప్రమత్తం అయ్యేలోపల భారీ పేలుడు సంబవించింది.డ్యూటీలో 12 మంది కార్మికులు పని చేస్తుండగా భోజన విరామం కావడంతో ముగ్గురు కార్మికులు పని చేస్తున్నారు.పేలుడు దాటికి బీహార్ రాష్ట్రం సమస్తిపూర్ జిల్లా చెక్కునూర్ గ్రామానికి చెందిన మనీష్‌కుమార్(21) శరీరం రెండు ముక్కలు అయ్యి అక్కడికక్కడే మృతి చెందాడు.రంగారెడ్డి జిల్లా ఇబ్రహింపట్నం మండలం దండుమైలారం గ్రామానికి చెందిన మాతురి హరిప్రసాద్(23) కుడి కాలు తెగిపోయి తీవ్రగా గాయపడ్డాడు.అబ్దుల్లాపూర్‌మెట్ మండలం పెద్దఅంబర్‌పేట్ గ్రామానికి చెందిన రావి రాంరెడ్డి(43) కి పేలుడు దాటికి సిలిండర్‌లు గాల్లో ఎగిరి మీద పడడంతో కాలు విరిగింది. మృతి చెందిన మనీష్‌కుమార్ మృతదేహాన్ని సికింద్రబాద్ లోని గాంధీ ఆసుపత్రి మార్చురీకి తరలించగా,హరిప్రసాద్‌ను కామినేని ఆసుపత్రికి, రాంరెడ్డిని గ్లోబల్ ఆసుపత్రికి చికిత్స కోసం తరలించారు.ఈ ప్రమాదం తెలుసుకున్న జిల్లా ఫైర్ అధికారి కె.మధుసూధన్ రావు ఘటన స్థలాన్ని పరిశీలించారు.ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ మన్మథకుమార్ తెలిపారు.

స్వల్పకాలిక పంటలే మేలు

ఎల్‌నినో పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని రైతులు అప్రమత్తంగా ఉండాలి

దాసరి హరిచందన

ప్రజాపక్షం/నల్లగొండ: ఎల్‌నినో పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని రైతులు యాసంగి సీజన్‌లో ఎట్టి పరిస్థితుల్లోనూ బోర్లు, బావుల కింద వరి సాగు చేయవద్దని రాష్ట్ర కార్మిక,ఉపాధి,శిక్షణ శాఖల కార్యదర్శి, ఉమ్మడి నల్లగొండ జిల్లా ఎల్‌నినో ప్రత్యేక అధికారి దాసరి హరిచందన సూచించారు. నీటి లభ్యతను అంచనా వేసుకొని తక్కువ నీరు అవసరమయ్యే స్వల్పకాలిక పంటలను సాగు చేయడం ద్వారా రైతులు ఆర్థిక నష్టాల నుంచి బయటపడాలని ఆమె కోరారు. ఎల్‌నినో ప్రభావం వ్యవసాయం, పంటల సాగు, తాగునీరు, విద్యుత్ సరఫరాపై చూపే ప్రభావాన్ని సమీక్షించేందుకు శుక్రవారం ఆమె నల్లగొండ జిల్లాకు వచ్చారు.జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలోని ఉదయాదిత్య భవన్‌లో ఎల్‌నినో ప్రభావంపై ఉమ్మడి నల్లగొండ జిల్లాలైన నల్లగొండ,సూర్యాపేట,యాదాద్రిభువనగిరి జిల్లాలలో ప్రస్తుత వ్యవసాయ పంటల పరిస్థితి,సాగునీరు, తాగునీరు, విద్యుత్,భూగర్భ జలాలపై మూడు జిల్లాల కలెక్టర్లు, సంబంధిత శాఖల అధికారులతో ఆమె సమీక్షా సమావేశం నిర్వహించారు అనంతరం కనగల్ మండలం శేరిలింగోటం గ్రామ పరిధిలో నీటి కొరతతో ఎండిపోయిన వరి, పత్తి పంటలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పంటలు ఎండిపోవడానికి గల కారణాలు, రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. గ్రామానికి చెందిన వరి,పత్తి రైతులతో ముఖాముఖి మాట్లాడి వారి అనుభవాలను తెలుసుకున్నారు. వరి వంటి ఎక్కువ నీరు అవసరమయ్యే పంటలను సాగు చేయడం వల్ల భూగర్భ జలాలపై ఒత్తిడి పెరగడమే కాకుండా,బోర్ల ద్వారా నీటిని తోడేందుకు విద్యుత్ వినియోగం కూడా అధికమవుతుందని వివరించారు. తీరా పంట చేతికి అందకపోతే రైతులు పెట్టిన పెట్టుబడులను కోల్పోయి ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు.ఇప్పటికే పంట నష్టాన్ని అనుభవిస్తున్న రైతులు తమ అనుభవాలను తోటి రైతులతో పంచుకోవాలని, ఇతర రైతులు కూడా అదే పరిస్థితిని ఎదుర్కోకుండా అవగాహన కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్,సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్,జిల్లా వ్యవసాయ అధికారి వినోద్‌కుమార్,ఉద్యాన శాఖ అధికారి శేఖర్, వ్యవసాయ విస్తరణ అధికారులు (ఏఈవోలు), ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఆడబిడ్డల ఆత్మగౌరవానికి ప్రతీక బతుకమ్మ

ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్ : సాంస్కృతిక వారసత్వానికి, తెలంగాణ ఆడబిడ్డల ఆత్మగౌరవానికి బతుకమ్మ పండుగ ప్రతీక అని సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు. బతుకమ్మ సంబరాల్లో భాగంగా శుక్రవారం ప్రభుత్వం ఆదేశాల మేరకు, పర్యాటక శాఖ ఆధ్వర్యంలో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా హాజరై జిల్లా ప్రజలందరికి శుభాకాంక్షలు తెలిపారు. అదనపు కలెక్టర్ బి. హరిసింగ్, డిఆర్‌ఓ ప్రేమ్‌రాజ్, జడ్‌పి సిఈఓ శిరీష, డిఆర్‌డిఓ సన్యాసయ్య, పరిశ్రమల శాఖ జిఎం భారతి, డిఐఈఓ సులోచన రాణి, డిఎస్‌డిఓ లత, డిఎంహెచ్‌ఓ వెంకటరమణ, ట్రైనీ డిప్యూటి కలెక్టర్లు రవితేజ, అనూష, డిసిహెచ్‌ఎస్ వెంకటేశ్వర్లు, డిడబ్ల్యుఓ నరసింహరావు పాల్గొన్నారు.

మహిళా పోలీసు సిబ్బందితో కలిసి బతుకమ్మ సంబరాల్లో జిల్లా ఎస్‌పి కె. నరసింహ

సూర్యాపేట జిల్లా పోలీస్ కార్యాలయంలో శుక్రవారం మహిళా పోలీసు సిబ్బంది, వారి కుటుంబ సభ్యులు, చిన్నారుల సమక్షంలో బతుకమ్మ ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. జిల్లా ఎస్‌పి కె. నరసింహ ఉత్సవాలను ప్రారంభించి, మహిళా పోలీసు సిబ్బందితో కలిసి బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మహిళా పోలీసు సిబ్బందికి, వారి కుటుంబ సభ్యులకు బతుకమ్మ, దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అడ్మినిస్ట్రేటివ్ అధికారి మంజు భార్గవి, డిఎస్‌పి నరసింహాచారి, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్లు ప్రవీణ్ కుమార్, జానయ్య, మహిళా సూపరింటెండెంట్‌లు సబితారాణి, శ్రీదేవి, మహిళా ఎస్‌ఐలు ఝాన్సీరాణి, తేజస్విని, మహిళా సిబ్బంది అరుణ, కవిత, జ్యోతి పాల్గొన్నారు.

పెండింగ్ కేసుల పరిష్కారానికి ప్రాధాన్యం

నేరాల నియంత్రణకు సిసిటివిల ఏర్పాటు చేయాలి :డిఎస్‌పి

ప్రజాపక్షం/తిరుమలగిరి (సాగర్): నేరాల నియంత్రణ,నేరస్తుల గుర్తింపులో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగించుకోవాలని డిఎస్‌పి జి.రవి ఆదేశించారు.తిరుమలగిరి (సాగర్) పోలీస్ స్టేషన్‌ను మిర్యాలగూడ డిఎస్‌పి శుక్రవారం సందర్శించి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్‌లోని రికార్డులను పరిశీలించి,కేసుల పురోగతిని సమీక్షించారు.పెండింగ్‌లో ఉన్న కేసులను త్వరితగతిన పరిష్కరించడంతోపాటు,ప్రతి కేసులో సమగ్ర దర్యాప్తు చేపట్టి బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని పోలీస్ సిబ్బందికి సూచించారు.గ్రామాల్లో నేరాల నివారణకు సీసీటీవీ కెమెరాల ఏర్పాటు ఆవశ్యకతను ప్రజలకు వివరించి,స్థానికుల సహకారంతో కెమెరాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని సూచించారు.నేరాలు జరిగినప్పుడు సాంకేతిక ఆధారాలను సేకరించి,నిందితులను త్వరితగతిన గుర్తించేలా దర్యాప్తు నిర్వహించాలని స్పష్టం చేశారు.ఫిర్యాదుదారుల పట్ల మర్యాదగా వ్యవహరించాలిఅనంతరం పోలీస్ స్టేషన్ సిబ్బందితో మాట్లాడిన వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి ఫిర్యాదుదారుడితో మర్యాదపూర్వకంగా, గౌరవంగా వ్యవహరించాలని, ప్రజల్లో పోలీసులపై నమ్మకాన్ని మరింత పెంపొందించేలా విధులు నిర్వహించాలని సిబ్బందికి దిశానిర్దేశం చేశారు. శాంతిభద్రతల పరిరక్షణలో రాజీ లేకుండా పనిచేస్తూ,ప్రజలకు మెరుగైన పోలీస్ సేవలు అందించాలని ఆయన సూచించారు.ఈ తనిఖీలో సాగర్ సర్కిల్ సీఐ శీను నాయక్,ఎస్‌ఐ వీరశేఖర్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

తొలిదశలోనే గుర్తిస్తే కేన్సర్ నయం

డిఎస్‌పి శ్రీనివాసరెడ్డి, గ్రంథాలయ చైర్మన్ రామారావు

ప్రజాపక్షం/కోదాడ: స్వర్ణ భారతి ట్రస్టు ఆధ్వర్యంలో శుక్రవారం కోదాడ పట్టణంలోని కిట్స్ మహిళ ఇంజనీరింగ్ కళాశాలలో బసవతారకం క్యాన్సర్ హస్పటల్, లయన్స్ క్లబ్ ఆసుపత్రి వారి సహకారంతో ఏర్పాటు చేసిన మెగా ఉచిత వైద్య శిబిరాన్ని డిఎస్‌పి శ్రీనివాసరెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు, కిట్స్ కళాశాల చైర్మన్, స్వర్ణభారతి ట్రస్టు అధ్యక్షులు నీలా సత్యనారాయణ లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి నుండి మూడు రోజుల పాటు ఈ శిబిరం ఉంటుందని నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ముఖ్యంగా క్యాన్సర్‌ను మొదటి దశలోనే గుర్తిస్తే చికిత్స సులభం అవుతుందని, ప్రతి ఒక్కరు స్క్రీనింగ్ టెస్టు చేయించుకోవాలని కోరారు. హైద్రాబాద్ వంటి సుదూర ప్రాంతాలకు వెళ్లనవసరం లేకుండా నైపుణ్యం కలిగిన వైద్యులచే పదివేల రూపాయల టెస్టులు కూడా ఫ్రీగా చేస్తున్నందున క్యాన్సర్ పట్ల భయం వీడాలన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు చారుగండ్ల ప్రవీణ రాజశేఖర్, వెంపటి వెంకటనారాయణ, పైడిమర్రి సత్యబాబు, యాదా సుధాకర్, వంగవీటి రంగారావు, స్వామి శ్రీనివాస్, స్వామి పుల్లయ్య, ఇమ్మడి చక్రీ, రవీందర్, బొగ్గారపు రామ్మూర్తి పాల్గొన్నారు.

ఉపాధ్యాయ సమస్యల పరిష్కారమే లక్ష్యం

పిఆర్‌సి సాధనకు సమరశంఖం :ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి

ప్రజాపక్షం/నల్లగొండ : ఉద్యోగ,ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా,పోరాటమే ఆయుధంగా ముందుకు సాగుతామనిఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి మాట్లాడుతూ ప్రకటించారు.నల్లగొండలోని జీఎం గార్డెన్‌లో శుక్రవారం జరిగిన పీఆర్టీయూటీఎస్ 6వ రాష్ట్ర కౌన్సిల్ రెండో రోజు సమావేశంలో ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి మాట్లాడుతూ దేశంలోనే 72,457 మంది ఆన్‌లైన్ సభ్యత్వంతో అతిపెద్ద సంఘంగా పీఆర్టీయూ నిలిచిందని పేర్కొన్నారు. ఇంతటి బలమైన సంఘానికి నూతన నాయకత్వంగా ఎన్నికైన భిక్షంగౌడ్,మధుసూదన్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. ఉద్యోగులు, ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు నూతన నాయకత్వం గురుతర బాధ్యతను భుజాన వేసుకోవాలని సూచించారు. రానున్న గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పీఆర్టీయూ అధికారిక అభ్యర్థిగా సుంకరి భిక్షంగౌడ్ పేరును ప్రకటించారు. రాష్ట్ర పెన్షనర్ల సంఘం అధ్యక్షుడు పేరి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ ఎంప్లాయీస్ హెల్త్ కార్డుల వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉందని, పీఆర్సీ సాధన కోసం ఉద్యమించాల్సిన అవసరం ఉందని అన్నారు. రాబోయే గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో భిక్షంగౌడ్‌కు పెన్షనర్ల సంఘం తరఫున సంపూర్ణ మద్దతు ప్రకటించారు.నూతన అధ్యక్షుడు,ఎమ్మెల్సీ అభ్యర్థి సుంకరి భిక్షంగౌడ్ మాట్లాడుతూ ఉద్యోగ,ఉపాధ్యాయ,నిరుద్యోగ,పట్టభద్రుల సమస్యల పరిష్కారం కోసం చట్ట సభల్లో తన గొంతు వినిపించేందుకు ఎమ్మెల్సీ అభ్యర్థిగా వస్తున్నానని తెలిపారు.గత ప్రభుత్వం సమస్యల పరిష్కారంలో తాత్సారం చేసి మూల్యం చెల్లించుకుందని, ప్రస్తుత ప్రభుత్వం కూడా మొండిగా వ్యవహరిస్తోందని అన్నారు.10 ఏళ్లలో ఒక్క ప్రమోషన్ కూడా ఇవ్వని పార్టీ అభ్యర్థికి, ఒక్క డిమాండ్ కూడా నెరవేర్చని ప్రస్తుత ప్రభుత్వ అభ్యర్థికి ఓటేయడం అంటే వారి వైఖరికి మద్దతు ఇచ్చినట్లేనని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ మోహన్ రెడ్డి,పీఆర్టీయూ అధికార ప్రతినిధి వంగ మహేందర్ రెడ్డి,జగన్మోహన్ గుప్తా, కోమటిరెడ్డి నరసింహారెడ్డి, ఆడిట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి,నల్లగొండ జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు కళం నారాయణరెడ్డి,జానా రెడ్డి,గీత, వాణి, విజయలక్ష్మి,కళావతి,శ్రీవిద్య,జానకి,సత్యవతితో పాటు 33 జిల్లాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు,రాష్ట్ర,జిల్లా,మండల బాధ్యులు, ప్రాథమిక సభ్యులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరు వాకర్స్ మృతి...

ఒకరికి తీవ్ర గాయాలు

పోలీస్ స్టేషన్ ఎదుట మృతుల, బాధిత కుటుంబ సభ్యుల ఆందోళన

ప్రజాపక్షం/సూర్యాపేట : డిసిఎం ఢీకొనడంతో ఇద్దరు వాకర్లు మృతి చెందగా మరొకరికి తీవ్ర గాయాలైన సంఘటన శుక్రవారం తెల్లవారుజామున సూర్యాపేట మండలంలోని బాలెంల గ్రామ స్టేజీ వద్ద చోటుచేసుకుంది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం జనగాం నుండి సూర్యాపేట వైపు వస్తున్న డిసిఎం బాలెంల స్టేజీ సమీపంలో మార్నింగ్ వాక్ చేస్తున్న గుర్రం సైదులు, ఆలకుంట్ల నాగరాజు, గొల్ల జానయ్యలను వెనుకనుండి బలంగా ఢీకొట్టింది. ఈ సంఘటనలో గుర్రం సైదులు (38) అక్కడికక్కడే మృతి చెందగా, ఆలకుంట్ల నాగరాజు (40) సూర్యాపేట ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. గొల్ల జానయ్య అనే వ్యక్తి తలకు బలమైన గాయం కావడంతో మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్‌లోని ఓ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతులు సైదులుకు భార్య ఇద్దరు కుమార్తెలు ఉండగా, నాగరాజుకు భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. మృతులు అందరూ కూలీనాలి చేసుకొని జీవనం సాగిస్తుండగా బలమైన గాయాలు తగిలి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న జానయ్య చిరు వ్యాపారం చేసుకుంటూ కుటుంబాన్ని పోషిస్తున్నారు. ప్రమాదానికి కారణమైన డిసిఎంను, డ్రైవర్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. రోడ్డు ప్రమాద సంఘటనా స్థలానికి జిల్లా ఎస్‌పి కె. నరసింహ, డిఎస్‌పి ప్రసన్న కుమార్, రూరల్ సిఐ రాజశేఖర్‌లు సందర్శించి ప్రమాదానికి గల కారణాలను స్థానికులను అడిగి తెలుసుకున్నారు. రోడ్డు ప్రమాదంలో ఇద్దరు ఒకేసారి మృతి చెందడంతో బాలెంల గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు ఎస్ఐ అనిల్ రెడ్డి కేసు నమోదు చేసుకొని ధర్యాప్తు చేస్తున్నారు.

పోలీస్ స్టేషన్ ఎదుట మృతుల, బాధిత కుటుంబ సభ్యుల ఆందోళన

మృతుల, బాధిత కుటుంబ సభ్యులు తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ సూర్యాపేట రూరల్ పోలీస్ స్టేషన్ ఎదుట ఆందోళనకు దిగారు. వీరి ఆందోళనకు బాలెంల గ్రామస్తులు, వారి బంధువులు మద్దతుగా పెద్దఎత్తున హాజరై నిరసన తెలిపారు. ప్రమాదానికి కారణమైన డిసిఎం డ్రైవర్, యజమానిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నిరుపేద కుటుంబాలకు చెందిన వారు కావడంతో వారికి ఆర్థిక సహాయం అందించాలని కోరారు. ప్రమాద సంఘటన విషయంలో పోలీసులు అనుసరించిన విధానం పట్ల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలీస్ స్టేషన్‌లోకి ఆందోళనకారులు దూసుకెళ్లే ప్రయత్నం చేయడంతో ఉద్రిక్తత పరిస్థితి నెలకొంది

పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు

వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి



ప్రజాపక్షం/హనుమకొండ : పార్టీలు, రాజకీయాలకు అతీతంగా అర్హత కలిగిన ప్రతి పేద కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యుడు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. ప్రజలకు సేవ చేయాలనే సంకల్పంతో పనిచేసే నాయకులను ప్రజలు ఆదరించాలని, రాజకీయ స్వార్థ ప్రయోజనాల కోసం ఆ లోచించకూడదని ఆయన పిలుపునిచ్చారు.శనివారం హ నుమకొండలోని అంబేద్కర్ భవన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ పరిధిలో అర్హ త పొందిన 210 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను, మరో 150 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి , షాదీ ముబారక్ పథకాల చెక్కులను ఎ మ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి గారు అందజేశారు. ఈ సందర్భంగా కల్యాణ లక్ష్మి , షాదీ ముబారక్ పథకాల కి ంద మొత్తం రూ.1,55,00,000 (రూ.1 కోటి 55 లక్షలు) విలువైన చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశా రు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పేద, మధ్యతరగతి కుటుంబాలకు అండగా నిలవాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని తెలిపారు. సొంత ఇల్లు ప్రతి పేద కుటుంబం కల అని, ఆ కలను సాకారం చేసేందుకు ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులకు ఇళ్లను మంజూరు చేస్తున్నట్లు పేర్కొన్నారు. అదేవిధంగా ఆడపిల్లల వివాహాలు ఆర్థిక భారంగా మారకూడదనే ఉద్దేశంతో కల్యాణ లక్ష్మి , షాదీ ముబారక్ పథకాల ద్వారా ప్రభుత్వం ఆర్థిక సహాయం అందిస్తోందని వివరించారు.ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో ఎలాంటి రాజకీయ వివక్షకు తావులేకుండా, అర్హతే ప్రామాణికంగా లబ్ధిదారులను ఎంపిక చేస్తున్నామని స్పష్టం చేశారు.రాజకీయాలు ఎన్నికల వరకే పరిమితం కావాలని, ప్రజాసేవే ప్రధాన లక్ష్యంగా ఉండాలని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో కుడా చైర్మన్ గుండు సుధారాణి,మాజీ కార్పొరేటర్లు,డివిజన్ అధ్యక్షులు,నాయకులు,అధికారులు, కార్యకర్తలు,లబ్ధిదారుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ

గత పదేళ్లుగా కొత్త రేషన్ కార్డుల కోసం ఎదురుచూస్తున్న అర్హులైన పేద కుటుంబాలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా నిలుస్తోందని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యుడునాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. అర్హులైన ప్రతి కుటుంబానికి రేషన్ కార్డు అందించడంతో పాటు, ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు వారికి చేరే లా ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు.వరంగల్ ప శ్చిమ నియోజకవర్గ పరిధిలోని వికాస్ నగర్, హౌసింగ్ బోర్డు కాలనీలలో లబ్ధిదారులకు ఎమ్మెల్యే నాయిని రా జేందర్ రెడ్డి కొత్త స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశా రు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రేషన్ కార్డు కేవలం నిత్యావసర సరుకులు పొ ందేందుకు మాత్రమే కాకుండా, అర్హులైన కుటుంబాలకు వివిధ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందడంలో కూ డా కీలకమని పేర్కొన్నారు. కొత్త రేషన్ కార్డుల ద్వారా అర్హులైన కుటుంబాలకు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందే అవకాశం కలుగుతుందని తెలిపారు.

డబుల్ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

ప్రజాపక్షం / వేలేరు : ఎర్రబెల్లి నుంచి కొత్తకొండ పెట్రోల్ పంపువరకు రూ,4.50 కోట్ల వ్యయంతో చేపట్టనున్న డబుల్ రోడ్డు నిర్మాణ పనులను గ్రామసర్పంచ్ కాలేరు శ్రావణ్‌కుమార్ శుక్రవారం ప్రారంభించారు .ఈసందర్భంగా సర్పంచ్ కాలేరు శ్రావణ్‌కుమార్ మటాడుతూ నిర్మాణ పనులు నాణ్యతా ప్రమాణాలతో,నిర్ణీత గడువులో పూర్తయ్యేలా చూడాలని సదరు కాంట్రాక్టర్‌కు కోరుతూ రోడ్డు నిర్మాణం పూర్తైతే ఆయా ప్రాంతాల ప్రజలకు రవాణా సౌకర్యాలు మెరుగు పడడంతో పాటు ప్రయాణం మరింత సులభతరం కానుందని అన్నారు.కార్యక్రమంలో గ్రామపసర్పంచ్ మాలోతు శోభ,కాంగ్రేస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు రేణుప్రవీణ్ కుమార్,వార్డు సభ్యులు జంగిటి మహేష్,ముద్దసాని వరుణ్ కుమార్,బేల మమతఅశోక్,కాంగ్రేస్ పార్టీ సీనియర్ నాయకులు దస్తరి కిశోర్ కుమార్,సింగారపు రాజ్‌కుమార్,గొర్రె ప్రసాద్,ఎల మురళి,మాలోతు రాములునాయక్,పోతుకంటి ప్రేమ్‌కుమార్,తదితరులు పాల్గొన్నారు.

ఇండ్ల స్థలాలు, ఇళ్లు ఇప్పించాలని డిసిసి అధ్యక్షురాలకు సిపిఐ వినతి

ప్రజాపక్షం / జనగామ: జనగామ పట్టణంలోని ఇళ్లు లేని పేదలకు ఇళ్లు, ఇళ్ల స్థలాలు ఇప్పించాలని కోరుతూ సిపిఐ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు లకావత్ ధన్వంతి, వైటిడి సభ్యుడు డాక్టర్ లక్ష్మి నారాయణ నాయక్‌కు వినతిపత్రం అందజేశారు. శుక్రవారం కాంగ్రెస్ కార్యాలయంలో వినతిపత్రం అందజేసి పేదలకు ఇళ్లు, ఇళ్ల స్థలాలు ఇప్పించాలని కోరగా వారు సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఆది సాయన్న, పట్టణ కార్యదర్శి చొప్పరి సోమయ్య మాట్లాడుతూ జనగామ పట్టణంలోని ఇళ్లు, ఇళ్ల స్థలాలు లేని పేదలు అనేక మంది ఉన్నారన్నారు. సిపిఐ ఆధ్వర్యంలో అనేకమార్లు ధరఖాస్తులు ఇవ్వడం జరిగిందన్నారు. మొదటి విడత, 2వ విడత ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చినా ఆర్థిక భారంతో పూర్తి చేయకుండా మిగిలిపోయినవి అనేకం ఉన్నాయన్నారు. మూడవ విడత జనగామ పట్టణంలోని పేదలందరికి ఇళ్ల స్థలాలు ఇస్తామని హామీ ఇచ్చి శామీర్‌పేట శివారులో 35 ఎకరాల భూమి స్వాధీనం చేసుకొని అందులో 15 ఎకరాల్లో డబుల్ బెడ్ రూం ఇళ్లు నిర్మాణం చేస్తామని హామీ ఇచ్చారన్నారు. జనగామ ఎల్లంల సరిహద్దులో బిల్లా నెంబర్ భూమి రైల్వేట్రాక్ పక్కన రిక్షా కార్మికులు, హమాలీ కార్మికులకు పట్టా సర్టిఫికెట్లు ఇచ్చారన్నారు. వారికి ఇప్పటికి భూమి చూపలేదని, గుడిసెలు వేసుకుంటే అధికారులు తొలగించారన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా నాయకులు పుప్పాల ఐలయ్య, మురారీకర్, సుదర్శన్, భూక్య సత్యవతి, సుదర్శన్ పాల్గొన్నారు.

ఓ పోలీస్ అన్నా..నీ ప్రాణానికి విలువ లేదా?

ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ : భూపాలపల్లి జిల్లా హెడ్ క్వార్టర్స్ లో ఎఆర్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న దిలీప్ వారం రోజుల క్రితం జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి యశోద హాస్పిటల్లో చికిత్స పొందుతుండగా వరంగల్ పశ్చిమ నియోజకవర్గ బిఆర్ఎస్ నాయకులు దుగ్గింపూడి.రంజిత్ రెడ్డి పరామర్శించి ఆర్థిక సహాయం అందచేసి కుటుంబసభ్యులకు ధైర్యం చెప్పిన అనంతరం మాట్లాడుతూ ప్రజల కోసం కుటుంబాన్ని వదిలి ఆహర్నిశలు కష్టపడే పోలీసుల ప్రాణాలకు విలువ లేకుండా పోయింది అని గతంలో ఉన్న ఆరోగ్య భద్రతను తీసివేసి ఇహెచ్ఎస్‌లో కలపడం వలన గతంలో 15 లక్షల వరకు అందిన సహాయం ఇప్పుడు 5 లక్షలకు తగ్గించడం వలన విషమ పరిస్థితుల్లో వై ద్య సేవలు అందక ప్రాణాలు పోయే పరిస్థితి ఏర్పడింది అని ఆవేదన వ్య క్తం చేశారు. ఈ సమస్య ఒక్క దిలీప్ కి సంబంధించింది కాదు అని తెలంగాణ పోలీసుల అందరి సమస్య అని ఈ సమస్య మీద పోరాడి పోలీసులకు వారి కుటుంబ సభ్యుల వైద్య ఖర్చులకు ఎటువంటి నిబంధనలు లేకుండా వైద్యం అందించాలని అన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి దిలీప్ కి మెరుగైన వైద్య చికిత్స అందించాలని డిమాండ్ చేసారు.

రూ.56లక్షలతో కెజిబివి మొదటి అంతస్తు పనులకు శంకుస్థాపన

ప్రజాపక్షం/దేవరుప్పుల: మండల కేంద్రంలోని కస్తూర్భా గాంధీ బాలికల విద్యాలయంలో రూ.56లక్షల వ్యయంతో మొదటి అంతస్తు మిగులు పనులకు పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి శంకుస్థాపన చేశారు. బాలికలకు మెరుగైన విద్యా సౌకర్యాలు కల్పించేందుకు నిర్మాణ పనులకు నాణ్యతతో పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అనిల్ కుమార్, నాయకులు సజ్జన్ నాయక్, గణేష్, సుధాకర్ రెడ్డి, చంద్రశేఖర్, బాస్కరాచారి, లీనారెడ్డి, భాస్కర్, సోమ్య, వెంకన్న, శ్రీను, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌హెచ్ఎం ఉద్యోగుల సమ్మెకు ఎఐటియుసి మద్దతు

ప్రజాపక్షం/ములుగు: జాతీయ ఆరోగ్య మిషన్(ఎన్‌హెచ్ఎం) ఉద్యోగుల సమ్మెకు ఏఐటియూసి సంపూర్ణ మద్దతు ప్రకటించింది. ములుగు జిల్లా కేంద్రంలోని మహాత్మాగాంధీ సెంటర్‌లో నాలుగవ రోజు కొనసాగుతున్న సమ్మెలో ఎఐటియుసి జిల్లా అధ్యక్షుడు ముత్యాల రాజు పాల్గొని ఉద్యోగులకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించాలని కోరారు. అవసరమైతే సమ్మెలో ప్రత్యక్షంగా పాల్గొంటామని స్పష్టం చేశారు. కరోనా సమయంలో ప్రాణాలను సైతం లెక్కచేయకుండా సేవలందించిన ఉద్యోగుల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం సరికాదన్నారు. చాలీచాలని వేతనాలతో ఉద్యోగుల శ్రమను దోపిడి చేయడం ఎంతకాలం కొనసాగిస్తారని ప్రశ్నించారు. సమ్మెలో వైద్యులు, సైకాలజిస్టులు, నర్సింగ్ అధికారులు, ఫార్మసీ అధికారులు, ఇతర ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

బహుజనులను విస్మరించిన పాలకులు

సిపిఐ నాయకులు మద్దెల ఎల్లేష్, నేదునూరి రాజమౌళి

ప్రజాపక్షం/కాజీపేట : దేశానికి స్వరాజ్యం రాకముందు బ్రిటిష్ ప్రభుత్వం 1931లో బీసీల జనాభా జన గణ లో భాగంగా నిర్వహించడం జరిగింది. స్వాతంత్రం వచ్చి 79 సంవత్సరాలు భారత రాజ్యాంగం ఏర్పడి 76 సంవత్సరాలు గడిచినప్పటికీ భారత పాలకులు బిసి జనాభాను జన గణనలో భాగంగా లెక్కించకపోవడం వలన ఆర్థిక సాంఘిక రాజకీయ రంగాలలో బిసిల యొక్క భాగాన్ని పాలకులైన ఎగువ కులాలు మెక్కడం జరిగిందని భారత కమ్యూనిస్టు పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి మద్దెల ఎల్లేష్,బిసి హక్కుల సాధన సమితి రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి నేదునూరి రాజమౌళి తెలిపారు. బడ్జెట్‌లోఒబిసిలకు 50 శాతం కేటాయించాలని విద్యా ఉద్యోగ ఉపాధి రంగాలలో 56 శాతం రిజర్వేషన్ కల్పించాలని ఇది బిసిల హక్కు మాత్రమేనని పాలకులు వేసే భిక్ష కాదన్నారు. విద్యా ఉద్యోగాలలో 27 శాతం మాత్రమే ఇస్తున్నారని, జనాభా ఆధారంగా 56 శాతం ఇవ్వాలని అన్నారు. శుక్రవారం రోజున కాజీపేట మండలం మడికొండ గ్రామంలో బిసి హక్కుల సాధన సమితి సమావేశం గోపన బోయిన నరసమ్మ అధ్యక్ష తన జరుగగా సమావేశానికి సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి మద్దెల ఎల్లేష్, బిసి హక్కుల సాధన సమితి రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి నేదునూరి రాజమౌళి హాజరై మాట్లాడుతూ చట్టసభలలో శాసనసభలో స్థానిక సంస్థలలో బిసి జనాభా ఆధారంగా రిజర్వేషన్లు అమలు చేయాలని ప్రైవేట్ రంగంలో కూడా ఒబిసి రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేయడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం బిసిలకు 42 శాతం స్థానిక సంస్థలు రిజర్వేషన్లు కోర్టు తీర్పుతో సంబంధం లేకుండా అమలు చేయాలని డిమాండ్ చేశారు. నవంబర్ 21,22 తేదీలలో హైదరాబాదులో జరుగు బిసి హక్కుల సాధన సమితి రాష్ట్ర మహాసభలను అధిక సంఖ్యలో పాల్గొనే విజయవంతం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గోపన బోయిన సాంబయ్య, నరేష్, సురేష్, రజిత, తొర్రి మల్లయ్య, తొర్రి,లచ్చమ్మ, రమేష్, తొర్రి కుమార్, రాధిక, అన్విత, రాజు తదితరులు పాల్గొన్నారు.

జనగణన- 2027 రెండవ దశ జనాభా గణన శిక్షణ

కలెక్టర్ డాక్టర్ సత్య శారద

ప్రజాపక్షం/వరంగల్: జనగణన2027 కార్యక్రమంలో భాగంగా రెండవ దశ అయిన జనాభా గణన నిర్వహణపై ఛార్జ్ క్లర్కులు, సాంకేతిక సహాయకులకు ఈ నెల 16, 17 తేదీలలో రెండు రోజుల శిక్షణ కార్యక్రమానికి వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ముఖ్య అతిథిగా హాజరై శిక్షణను ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ దేశ అభివృద్ధి ప్రణాళికలకు జనగణన కీలకమని, సమాచార సేకరణలో ఖచ్చితత్వం, పారదర్శకత పాటించాలనీ సూచించారు. సిబ్బంది బాధ్యతాయుతంగా, నిష్పక్షపాతంగా విధులు నిర్వహించాలని, క్షేత్రస్థాయిలో సందేహాల నివృత్తికి సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగించుకోవాలని కలెక్టర్ తెలిపారు. జనగణన ద్వారా సేకరించే సమాచారం ఆధారంగానే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అభివృద్ధి, సంక్షేమ పథకాలను రూపొందిస్తాయన్నారు. ప్రజల నుండి సేకరించే ప్రతి సమాచారం ఖచ్చితంగా, నిష్పక్షపాతంగా ఉండేలా చూడాలని సిబ్బందికి దిశానిర్దేశం చేశారు. ఈ శిక్షణలో జనాభా గణన ప్రక్రియ, సమాచార నమోదు విధానం, సాంకేతిక పరిజ్ఞానం వినియోగం, క్షేత్రస్థాయిలో ఎదురయ్యే సమస్యల పరిష్కారం వంటి అంశాలపై కూలంకషంగా అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమాన్ని ముఖ్య ప్రణాళిక అధికారి పి. చంద్రకళ, సూపరింటెండెంట్ సిహెచ్. సతీష్ గార్ల ఆధ్వర్యంలో నిర్వహించగా జిల్లావ్యాప్తంగా పలువురుఎనీమరేటర్లుఈకార్యక్రమంలో పాల్గొన్నారు.

వేగవంతంగా అభివృద్ధి పనులు

ప్రజాపక్షం/భూపాలపల్లి : మున్సిపాలిటీ పరిధిలో చేపడుతున్న అభివృద్ధి పనులను వేగవంతం చేయడంతో పాటు, పైప్‌లైన్‌లు, విద్యుత్ లైన్ల ఏర్పాటుకు సంబంధించిన అంచనాలు, అనుమతులను త్వరితగతిన పూర్తి చేయాలని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఐడిఓసిలో అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో మున్సిపాలిటీ పరిధిలోని రోడ్లు, పైప్‌లైన్, విద్యుత్ స్తంభాల ఏర్పాటు తదితర పనుల పురోగతిని సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ సెంటర్ నుండి కృష్ణ కాలనీ, ఒసి 2 వరకు రోడ్లు వెడల్పులో సింగరేణి సంస్థ పైప్‌లైన్‌లు, విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయాల్సిన ప్రాంతాలను ముందుగానే గుర్తించి సమగ్ర అంచనాలు రూపొందించాలని సూచించారు.జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడు తూ పనుల అమలులో నిర్లక్ష్యానికి తావులేకుండా అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మన్ బుర్ర కొమురయ్య, మున్సిపల్ కమిషనర్ ఉదయ్ కుమార్, సింగరేణి, పిఆర్, విద్యుత్తు తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

కరువు ప్రాంతాలను ప్రకటించి సహాయక చర్యలు చేపట్టాలి

ప్రజాపక్షం/ వరంగల్ : రాష్ట్రంలో కరువు సహాయక చర్యలు చేపట్టాలని కరెంటు కోతలు నివారించాలని జిల్లాలో ఉపాధి హామీ పథకాలను పనులను వెంటనే ప్రారంభించాలని అఖిల భారత రైతు కూలి సంఘం (ఎఐకెఎంఎస్) ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాచర్ల బాలరాజు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం ఖిలా వరంగల్ పడమరకోట సెంటర్‌లో ఈనెల 22వ తేదీన వరంగల్ కలెక్టరేట్ ముందు జరుగు ధర్నాను జయప్రదం చేయాలని కోరుతూ కరపత్రమును ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ భూగర్భ జలాలు అడుగంటుతున్నాయని ప్రధాన జలాశయాలలో నీటి సామర్థ్యం 50శాతం కూడా లేని పరిస్థితి ఏర్పడిందన్నారు. వర్షపాతం కూడా తక్కువ నమోదు అయిందని దీని మూలంగా ఖరీఫ్ సీజన్లో పండే వరి మొదలగు పంటలు ఎండిపోయాయన్నారు. ఖరీఫ్ సీజన్‌లో పంటలు వేసి నష్టపోయిన రైతులకు ఎకరానికి 25 వేలు సాగు చేయని రైతులకు ఎకరానికి 10 వేలు నష్టపరిహారం ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వ్యవసాయ కూలీలకు ప్రత్యేక ప్యాకేజీ ఇవ్వాలని సంవత్సరానికి 12 వేలు రాష్ట్ర ప్రభుత్వం ఇస్తామని ప్రకటించి ఇంత వరకు అమలు చేయలేదని వెంటనే వారికి బకాయిలతో సహా చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో సంఘ కోశాధికారి బండి వెంకటేశ్వర్లు, ఇనుముల కృష్ణ, మైదం సంజీవ, గద్దల ప్రభాకర్, చంద్రమౌళి, ఎండి అక్బర్, ఐలయ్య, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

బిసిలంతా రాజకీయాలకతీతంగా ఏకం కావాలి

రాష్ట్ర అధ్యక్షుడు తాటిపాముల వెంకట్రాములు

ప్రజాపక్షం / వరంగల్ : బిసిల హక్కుల సాధనకు రాజకీయాలకతీతంగా బిసి కులాలన్నీ ఏకం కావాలని బిసి హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు తాటిపాముల వెంకటరాములు అన్నారు. బిసి హక్కుల సాధన సమితి వరంగల్ జిల్లా రెండవ మహాసభల సందర్భంగా జెండా విష్కరణ చేసిన అనంతరం రావుల అనిల్ కుమార్ అధ్యక్షతన శివ నగర్ ఉర్సు జంక్షన్ రాజశ్రీ గార్డెన్ లో జరిగిన మహాసభల్లో వెంకట్రాములు మాట్లాడుతూ 1931లో బ్రిటిష్ ప్రభుత్వం చేసిన బిసి కులాల లెక్కలు తప్ప స్వాతంత్ర్యం వచ్చిన ఈ 80 ఏళ్లలో అధికారంలో ఉన్న అగ్రవర్ణాల రాజకీయ పార్టీల ప్రభుత్వాలు ఇంతవరకు బిసిల కులాలను లెక్కలు తీసి బిసిల వాటా బిసిలకు ఇవ్వడానికి ముందుకు రావడం లేదన్నారు. సమాజ్ వాది పార్టీ అధ్యక్షుడు ప్రొఫెసర్ సింహాద్రి , అధికార ప్రతినిధి శ్రీరాముల శ్రీనివాస్, జనసేన రాష్ట్ర నాయకులు కరాటే ప్రభాకర్, సిపిఐ, సిపిఎం, ఎంసిపిఐ (యు) నేతలు షేక్ బాష్మియా, మాజీ ఎమ్మెల్యే వన్నాల శ్రీరాములు, మాలోతు సాగర్ లు మాట్లాడుతూ రాబోయే రోజుల్లో బిసి హక్కుల సాధన సమితి చేసే అన్ని ఉద్యమాలకు సంపూర్ణంగా అండగా ఉంటామన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి చింతకింది కుమారస్వామి మాట్లాడుతూ ప్రైవేటు రంగంలో కూడా బిసిలకు రిజర్వేషన్లు ఇవ్వాలన్నారు. భవిష్యత్తు కార్యాచరణ రూపొందించుకోవడానికి బిసి హక్కుల సాధన సమితి వరంగల్ జిల్లా 2 వ మహాసభల తర్వాత బిసిల భవిష్యత్తు కోసం జరిగే కార్యాచరణలో భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా సమితి నాయకులు పరికిరాల రమేష్, కట్కోజు చంద్రశేఖర్, చెలుకల రాజు, పుల్లూరి కుమారస్వామి, మచ్చా కుమారస్వామి, గాజు యాకయ్య, గజవెళ్ళి ప్రసాద్, ఎల్లా గౌడ్, ఆరెళ్ళి ప్రభాకర్, బక్కం రాజు,పేర్వారం రవిందర్ నర్సయ్య, సురెందర్ గౌడ్ నర్సహాచారి, సువర్ణ, విజయ, శైలజ, మచ్చా రమేష్, మేరుగు రంజిత్ గౌడ్, పెద్దూరి నాగరాజు, జున్ను సాంబయ్య, జున్ను రాజు తదితరులు పాల్గొన్నారు.

పరిశుభ్రతకు పట్టం.. గూడూరు దవాఖానా

సూపరింటెండెంట్ డాక్టర్ వీరన్న

ప్రజాపక్షం/గూడూరు; ప్రభుత్వ ఆసుపత్రుల్లో రోగులకు నాణ్యమైన వైద్య సేవలు పరిశుభ్రమైన వాతావరణం కల్పించడమే తమ ప్రధానధ్యేయమని గూడూరు కమ్యూనిటీ హెల్త్ సెంటర్ (సిహెచ్సి) సూపరింటెండెంట్ డాక్టర్ వీరన్న అన్నారు.కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అందజేసే కాయకల్ప అవార్డుకు మహబూబాబాద్ జిల్లాలోని గూడూరు సిహెచ్సి70.9 శాతం మార్కులతో ఎంపికైంది. ఈసందర్భంగా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వీరన్న మాట్లాడుతూ జిల్లా కో ఆర్డినేటర్ చింత రమేష్ మార్గదర్శకాలు ఆదేశాలకు అనుగుణంగా గూడూరు ఆసుపత్రిని అన్ని రంగాల్లో తీర్చిదిద్దుతున్నామని పేర్కొన్నారు. వైద్యులు సిబ్బంది అంకిత భావం పారిశుద్ధ్య కార్మికుల నిరంతర శ్రమ వల్లే ఈ జాతీయ స్థాయి గుర్తింపు లభించిందని తెలిపారు.రోగులకు మెరుగైన సేవలందిస్తూ పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యతనిచ్చిన ప్రతి ఒక్కరికీ ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. కేంద్ర రాష్ట్ర బృందాలు రెండు విడతల్లో క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా తనిఖీ చేసి మార్కులను కేటాయిస్తాయి. ఈ పోటీల్లో గూడూరు సిహెచ్సి అత్యుత్తమ పనితీరు కనబరిచి 70.9 శాతం స్కోరుతో ఈ అవార్డును సొంతం చేసుకుంది. కాయకల్ప కింద లభించే ప్రోత్సాహక నిధుల్లో నిబంధనల ప్రకారం సింహభాగం ఆసుపత్రిలోని మౌలిక వసతుల కల్పన వైద్య పరికరాల సమకూర్పునకు మిగిలిన భాగాన్ని ఉత్తమ సేవలు అందించిన సిబ్బందికి పోత్సాహకంగా వినియోగించనున్నారు. భవిష్యత్తులో కూడా ఇదే స్ఫూర్తితో పనిచేసి ప్రజలకు మరింత నాణ్యమైన కార్పొరేట్ స్థాయి వైద్య సేవలు అందించేందుకు కృషి చేస్తామని సూపరింటెండెంట్ డాక్టర్ వీరన్న స్పష్టం చేవారు.

స్వయం ఉపాధిలో విజయపథం

కలెక్టర్ సందీప్‌కుమార్ చొరవతో సత్ఫలితాలు

ప్రజాపక్షం / జనగామ : స్వయం ఉపాధిలో మహిళలు విజయ ధంకా మోగిస్తున్నారు. ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగుతూ విజయాలు సాధిస్తున్నారు. ఉద్యోగం రాలేదని కుంగిపోకుండా ఓ మహిళా స్వయం ఉపాధితో నాలుగు నెలల్లోనే ఏకంగా 40లక్షల వ్యాపారం చేసింది. ఒక వైపు కుటుంబ బాధ్యతలు మోస్తూ మరో వైపు వ్యాపారంలో రానిస్తున్నారు. జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా చొరవతో సత్ఫలితాలు పొందుతున్నారు. జనగామ జిల్లా స్టేషన్‌ఘనపూర్ మండలం ఇప్పగూడెం గ్రామానికి చెందిన రాధిక ఒక వైపు కుటుంబ బాధ్యతలు మోస్తూ ఉద్యోగ ప్రయత్నాల్లో ఎదురైన నిరాశలను అధిగమించి మహిళా శక్తి రైతు సేవా కేంద్రం నిర్వాహణ ద్వారా ఆర్థిక స్వావలంబన దిశగా అడుగు వేసింది.గత ఐదేళ్లుగా మహిళా సంఘంలో సభ్యురాలిగా కొనసాగుతున్న రాధిక మహిళా సంఘాల ద్వారా తన కుటుంబాన్ని పోషించుకుంటూ అధికారుల ప్రోత్సాహం, మహిళా సంఘాల సహకారంతో మహిళా శక్తి రైతు సేవా కేంద్రం నిర్వహణ బాధ్యతలు చేపట్టింది. ఈ కేంద్రం ద్వారా కేవలం నాలుగు నెలల్లోనే 40లక్షల రూపాయలు వ్యాపారం చేసింది.

కొండకండ్ల మండలం రామవరంలో నాలుగు మాసాల్లోనే 20లక్షల టర్నోవర్

ఇప్పగూడెం గ్రామానికి చెందిన రాధిక ఒక్కరే కాదు జనగామ జిల్లా కొడకండ్ల మండలం, రామవరం గ్రామానికి చెందిన ప్రియాంక మహిళా శక్తి రైతు సేవా కేంద్రాన్ని నిర్వహిస్తున్న ప్రియాంక కూడా ఆర్థిక స్వాలంబన దిశగా అడుగుల వేస్తుంది. నాలుగు నెలల్లోనూ 20లక్షల రూపాయల టర్నోవర్ చేయగలిగింది. గ్రామంలోని రైతు సేవా కేంద్రం ద్వారా రైతులకు అవసరమైన ఎరువులు ఇవ్వడంతో పాటు తన పనిలోనూ అధికారుల మన్నలను పొందింది. ఒక్కరు, ఇద్దరు అని కాకుండా మహిళలు వ్యాపారంలో రాణిస్తున్నారు. అధిక అధిక మొత్తంలో వ్యాపారం చేసి లాభాలు పొందుతున్నారు.

జిల్లా కలెక్టర్ కృషితో రాణిస్తున్న మహిళా సంఘాలు

జనగామ జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా మహిళల్ని వ్యాపారం వైపు మళ్లించారు. రాష్ట్రంలోనే ఎక్కడా లేని విధంగా జనగామ జిల్లాలో 62 మహిళా శక్తి కేంద్రాలు ఏర్పాటు చేయించారు. ఈ కేంద్రాల ద్వారా రైతులకు అవసరమైన ఎరువులు, విత్తనాలు విక్రహించడం. అధికారుల నిత్య పర్యవేక్షణ, వ్యాపారంలో మెలుకువలు వారికి కావల్సిన సహకారం అందించడం ద్వారా మహిళలు మంచి ఫలితాలు పొందుతున్నారు. మహిళలు వ్యాపారంలో రాణిస్తున్నారంటే ఇది నిజంగా జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా కృషి అనే చెప్పాలి.

17వేల ఓట్లు గల్లంతు

సిపిఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అజయ్‌సారథిరెడ్డి

**ప్రజాపక్షం/మహబూబాబ

పిసిబిలో సంప్రదాయబద్ధంగా బతుకమ్మ వేడుకలు

ప్రజాపక్షం/హైదరాబాద్: తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ వేడుకలను సనత్‌నగర్‌లోని తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి ప్రధాన కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఎంప్లాయీస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో మహిళా ఉద్యోగులు సంప్రదాయ వస్త్రధారణలో పాల్గొని బతుకమ్మ ఆటపాటలతో సందడి చేశారు. తొలుత దుర్గాదేవికి కుంకుమ పూజ నిర్వహించి, తంగేడు, గునుగు, బంతి, చామంతి తదితర సహజసిద్ధమైన పూలతో బతుకమ్మలను పేర్చి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం బతుకమ్మ పాటలు పాడుతూ కోలాటాలు ఆడి ఉత్సాహంగా వేడుకలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా సీనియర్ అడ్మినిస్ట్రేటివ్ మేనేజర్ శకుంతల మాట్లాడుతూ పండుగలను పర్యావరణహితంగా జరుపుకోవాలని సూచించారు. ప్రకృతి పరిరక్షణే భావితరాల భవిష్యత్తుకు భరోసా అని పేర్కొన్నారు. అసోసియేషన్ కల్చరల్ సెక్రటరీ, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ అరుణ మాట్లాడుతూ బతుకమ్మ నిమజ్జనం సమయంలో ప్లాస్టిక్, ఇతర వ్యర్థాలు జలవనరుల్లో కలవకుండా ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండలిలోని వివిధ విభాగాల ఉద్యోగులు పాల్గొన్నారు.

మౌంట్ బ్రోమో జాతీయ పార్కులో కార్చిచ్చు

జకార్తా : ఇండోనేషియాలోని జావా ద్వీపంలో ఉన్న బ్రోమో టెంగర్ సెమెరు జాతీయ పార్కులో కార్చిచ్చు ఆర్పేందుకు వెళ్లిన అగ్నిమాపక సిబ్బంది, స్వచ్ఛంద కార్యకర్తలు ప్రమాదంలో చిక్కుకున్నారు. దట్టమైన పొగ, వేగంగా వ్యాపించిన మంటల నుంచి బయటపడలేక నలుగురు మరణించగా, మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. ఈ విషయాన్ని అధికారులు శుక్రవారం వెల్లడించారు. తూర్పు జావాలోని ప్రొబోలింగో ప్రాంతంలో ఉన్న మెంటిజెన్, పుసుంగ్ లింగ్గర్ ప్రాంతాల్లో ఇటీవల మంటలు చెలరేగాయి. గురువారం మంటలను అదుపు చేసేందుకు జాతీయ పార్కు సిబ్బంది, అగ్నిమాపక బృంద సభ్యులు, స్థానిక స్వచ్ఛంద కార్యకర్తలు సహా 12 మంది వెళ్లారు.

Printed & Published on behalf of M/s Navachethana Vignana Samithi by its president **Palla Venkat Reddy,** Printed at M/s Navachethana Vignana Samithi, 12-1-493/VA, Giriprasad Bhavan, Bandlaguda (Nagole), GSI Post Hyderabad-500068, Telangana State, Published at Baddam Yella Reddy Bhavan, Ganesh Nagar, KARIMNAGAR 505001 Telangana State. RNI TELTEL /2018/76746, **Editor : Makkena Subbarao,** E-mail : editorprajapaksham@gmail.com